వ్యవస్థాపకులు
**కీ॥శే॥ మునుగంటి శ్రీరామమూర్తి**
గౌరవ సంపాదకులు
**డా॥ శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి**
సంపాదకుడు
**మునుగంటి వెంకట్రావు**

63వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

సంగీత మాసపత్రిక

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

సంపుటి - 62, 63 | మే - జూన్ 2024 | సంచిక - 12, 1








**నివాళులు**





62, 63వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

సంగీత మాసపత్రిక

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

30-1-29, రంగయ్యనాయుడువీధి, కాకినాడ - 533001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాధరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ కె.వి. బ్రహ్మానందం**
విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

సంపుటి - 62, 63 | మే - జూన్ 2024 | సంచిక - 12, 1

**సంపాదకవర్గం :**

శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ
శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి. వర్ధని
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీమతి బురిడి అనూరాధ పరుశురాం
శ్రీ ఎమ్. వి. సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారధ్య సంఘం :**

శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్. అచ్యుత రామయ్య
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి నూలి వెంకట లక్ష్మిదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, M.A., (Music)
శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి, M.A.,M.A.,M.A. (Music)
శ్రీమతి పి. రమాదేవి, హనుమకొండ
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎ. భారతీదేవి, గుంటూరు
శ్రీమతి ఎమ్.వై. శేషురాణి, గుంటూరు
కుమారి మండపాక నాగలక్ష్మి

## ఈ సంచికలో....


| | | | పేజిలలో |
|---|---|---|---|
| 1. | నా స్వగతం | - శ్రీ మల్లాది సూరిబాబు | 3 |
| 2. | గురు కటాక్షం.... | - శ్రీ మోదుమూడి సుధాకర్ | 7 |
| 3. | సీతా పతే నా మనసున - ఖమాస్ | - శ్రీ ఆలమూరు విజయభాస్కర్ | 9 |
| 4. | అరవై వసంతాల 'ఆకొండి' | - సంపాదకుడు | 11 |
| 5. | ఆదర్శగురువు 'సంగీతానంద' శ్రీ నేతి శ్రీరామశర్మ | - శ్రీ యనమండ్ర వెంకట కృష్ణయ్య | 17 |
| 6. | నృత్యనాటక ప్రయోగ తత్త్వ దర్శనాచార్యులు శ్రీ మేలట్టూరు వెంకట రామ శాస్త్రి వర్యులు | - శ్రీ వి.వి. కృష్ణారావు | 24 |
| 7. | కాకినాడ శ్రీరామ సమాజ చరిత్ర | - శ్రీమతి వింజమూరి సంధ్య | 29 |
| 8. | BHARAT RATNA Rabindranath Tagore | - Cdr G. Sriramarao, | 30 |
| 9. | సంగీత సభల కార్యకలాపములు | - 'విహారి' | 37 |



## ముఖచిత్రం

1. 'మోహన' సంస్థ ఆధ్వర్యంలో దుబాయ్ లో 'వాగ్గేయకార వందన' కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభిస్తున్న 'సంగీత కళానిధి'కుమారి అవసరాల కన్యాకుమారి.
2. భారతీగానసభ వ్యవస్థాపక కార్యదర్శి స్వర్గీయ రేకపల్లి శ్రీనివాసమూర్తి గారికి 'గానకళ' నివాళులర్పిస్తున్నది.
3. శ్రీ పండరి క్షేత్రంలో శ్రీ రుక్మిణీ సమేత శ్రీ పాండు రంగ దివ్య సన్నిధానంలో శ్రీ సింహాచలశాస్త్రిభాగవతార్ హరికథా గానం ఏర్పాటు చేసి,సత్కరిస్తున్న కేంద్ర సంగీత నాటక అకాడమీ బాధ్యులు .
4. మోహన-దుబాయ్ ఆధ్వర్యంలో కుమారి అవసరాల కన్యాకుమారి ఆధ్వర్యంలో వాయులీన్ సమ్మేళనం.
5. సంగీత ప్రియులైన భారతీయులందరూ దుబాయ్ నగరంలో మే నెల 25న నిర్వహించిన అన్నమయ్య సంగీత విభావరి. నిర్వహణ 'మొహన సంస్థ'

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

ganakala.in వెబ్ పేజీలో గానకళ పూర్వ సంచికలు, కొత్త సంచికలు చూడవచ్చు.

# నా స్వగతం



- మల్లాది సూరిబాబు

రాష్ట్రంలో ఉన్న ప్రధాన రేడియో కేంద్రాలలో వివిధ భారతి ప్రారంభించిన కొత్తల్లో ఎనౌన్సర్ల ఎంపిక చేసారు. అలా ఆకాశవాణిలో నా ఉద్యోగ జీవితం ఆరంభమయింది. నా అదృష్టం విజయవాడ కేంద్రానికి రావడం, ఆయా రంగాల్లో నిష్ణాతులైన విద్వాంసులు, పండితులు, నటీనటులు మొదలైన వారితో కళకళలాడుతూ వుండేది ఆకాశవాణి విజయవాడ కేంద్రం. నాటకశాఖలో నండూరి సుబ్బారావు, సి. రామ్మోహనరావు, సినిమాల్లో చేరి సుత్తి వీరభద్రరావుగా ప్రసిద్ధులైన వీరభద్రరావు, శంకర్ మంచి సత్యం రోజూ కళ్ళకు కనబడుతూ ఉండేవారు. ప్రొడక్షన్ అసిస్టెంటుగా వీరభద్రరావు పనిచేసేవారు. వ్యాపార ప్రకటనల విభాగంలో ఆ రోజుల్లో 10, 15, 30 సెకన్ల ప్రకటనలు ఎక్కువ వస్తూ వుండేవి. సినిమాల గురించి, వస్తువుల గురించి ప్రకటనలుండేవి. వాటి రికార్డింగులు చేయడంలో తలమునకలై ఉండేవారం. చెబితే నమ్మరు గానీ రోజూ 25, 30 రికార్డింగు టేపులతో ప్రసార విభాగంలోకి ప్రవేశించేవారం. (స్టూడియో). నాటక శాఖకు సంబంధించి యం. నాగరత్నం, వి.బి. కనకదుర్గ, అలాగే సంగీతంలో శ్రీరంగం గోపాలరత్నం, వింజమూరి లక్ష్మి అప్పటికే పేరు పొందిన విద్వాంసులు. క్రొత్త వాడిని కావడం వల్ల వారితో మాట్లాడడానికి నాకు జంకుగా వుండేది. 4,5 సంవత్సరాలు ఈ ఉద్యోగ జీవితం చేసాక నా దృష్టి సంగీతం వైపు మరలి, శ్రద్ధ పెట్టడం ప్రారంభించాను. అది 1976-78 మధ్య ప్రాంతం లో నేను చేసిన మొట్ట మొదటి సంగీత రూపకం 'రాధ'. పశ్చిమ గోదావరి జిల్లా టంగుటూరు వాస్తవ్యులైన వాజపేయాజుల కృష్ణమూర్తిగారి రచన అది. రాధామాధవుల ప్రణయ జీవితాన్ని ఓ 40 నిముషాల రూపకంగా రాసి తెచ్చారు. మా ఇద్దరిదీ ఒకే వూరు కావడంతో 'ఒరేయ్' అని నన్ను పిలిచే చనువువారికుండేది. ఆ స్క్రిప్ట్ చూసిన వెంటనే మ్యూజిక్ డైరక్టర్గా వున్న ఓలేటి వెంకటేశ్వర్లు గారి వద్దకు వెళ్ళాను. (గాయక సామ్రాట్ మునుగంటి వెంకటరావు గారి శిష్యుడు). ఆ రచనా సౌరభాన్ని చూసి ప్రసారం చేయడానికి అనుమతించారు ఓలేటివారు. ఆ రూపకంలో పాడవలసినదిగా శ్రీరంగం గోపాలరత్నం గారిని అడిగేను. అలా మొదటిసారి ఆవిడతో మాట్లాడే పరిచయం అయింది. ఆవిడ సహృదయంతో అంగీకరించారు. వారితో పాటుగా మల్లిక్, ఎన్.సి.వి. జగన్నాథాచార్యులు గారలు ప్రధానంగా పాడారు. ఆ రూపకానికి చాలా మంచిపేరు వచ్చింది. రూపక పరిచయం, వ్యాఖ్యానం చేయడానికి రేడియో మిత్రులైన ఉషశ్రీగార్ని అడిగాను. ఎలాంటి ముందు స్క్రిప్టు లేకుండా చక్కని వ్యాఖ్యానం అందించారు.

ఆ రోజుల్లో మధ్యాహ్నం పూట ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమవుతూ ఉండేవి. కేవలం పాఠాలే కాదు, రూపకాలు కూడా వాటిలో చోటు చేసుకొనేవి. ప్రొడక్షన్ అసిస్టెంటుగా పనిచేసిన సంపత్ కుమార్ అనే ఆయన మంచి ప్రతిభావంతుడు, రచయిత కూడా. విద్యార్థుల కోసం శ్రీ శైలం ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌ల పైన ఇలా మంచి రూపకాలను తయారుచేసారు. వాటి అన్నింటికీ సంగీతం అందించే అవకాశం నాకు దక్కింది.

ప్రసారమైన తర్వాత ఆ రికార్డింగులన్నీ గాలిలో కలిసిపోయాయి. అలాగే, ఓలేటివారితో చేసిన ''సంగీతశిక్షణ'' కార్యక్రమాలు కూడా. ఇప్పుడనిపిస్తుంది. వాటినన్నింటినీ భద్రపర్చుకునే అవకాశం చిక్కివుంటే ఎంత బాగుండునో అని! ఎన్ని టేపులని దాచి పెట్టగలరు? ఎన్నిటేపులు కొత్తవి పంపగలరు? చేసిన వాటిమీదే మళ్ళా చేయవల్సి వచ్చేది. దాచుకోలేక పోయామన్నది తల్చుకుంటే నా మనసు పీకుతూ ఉంటుంది.

దేవులపల్లి కృష్ణమూర్తిగారి మేనల్లుడు వింజమూరి శివరామారావు మంచి కవి. ఆకాశవాణి ప్రసారంచేసిన ప్రసిద్ధిపొందిన లలితగీతాల రచయితల్లో వీరు ప్రఖ్యాతులు. ఆర్. భద్రరాజు, కందుకూరి వీరభద్రరావు, దాశరధి, ఆరుద్ర, మధురాంతకం రాజారాం మొదలైన వారిలో ఈ శివరామారావు కూడా ఒకరు. ఎన్నో దేశ భక్తి గీతాలు కూడా వారు రాసారు. వారి కుటుంబ విషయాల గురించి నాకు పెద్దగా తెలియదు గానీ, ఆర్థికమైన ఇబ్బందుల్లో ఉండేవారని వినికిడి. డబ్బు అవసరం వచ్చినపుడల్లా తరచుగా రేడియో స్టేషన్కి వచ్చి ''ఏదన్నా రూపకం రాయాల్సిన అవసరం వుందా? పాట వ్రాయవలసిన అవసరం వుందా?'' అని అడిగి అవకాశం చిక్కితే ఆ మర్నాటికల్లా అద్భుతమైన రచనతో రేడియో స్టేషన్ లో ప్రత్యక్షమయ్యేవారు.

ఆయన రచన చాలా విశేషంగా ఉండేది. మొక్కుబడిగా రాసేవారు కారు. లలిత సంగీత ప్రస్తావన వచ్చింది కాబట్టి ఒక విషయం చెప్తున్నాను... ఆ రోజుల్లో లలిత సంగీతం పాడే గాయకులు వందల సంఖ్యలో ఉండేవారు. బాగా పేరున్నవారు పది, పదిహేను మంది మాత్రమే. సంగీత, సాహిత్యాలకి ఆకాశవాణి ఒక వేదికగా ఉండేది. ఆయా ప్రాంతాలలో ఏర్పడ్డ ఆకాశవాణి కేంద్రాలవల్ల ఆ చుట్టు ప్రక్కల ఉన్న కళాకారులకు అవకాశం లభించింది. ఆ రకంగా ఆకాశవాణి చాలా సేవ చేసింది. మొదట్లో నేను రేడియోలో చేరిన రోజుల్లో లలిత సంగీతం మీద చాలా మోజు చూపేవాడిని. ప్రత్యేకించి ఇదీ అని కారణం చెప్పలేను. ఇతరత్రా బాణీలు వినడం వల్ల లలిత సంగీతం భావపూరితంగా బాగా పాడాలని బలమైన అభిప్రాయం నాలో ఏర్పడింది.

కొవ్వూరు పి. సుశీల – సుబ్బలక్ష్మి, తిరుపతి పొన్నారావు గారి శిష్యులు, తిరుపతి త్యాగరాజు, ఎమ్.ఎల్. నరసింహం (కాకినాడ శ్రీరామ సమాజం, ఉచిత సంగీత పాఠశాల, విద్యార్థి) నరసింహమూర్తి, అమ్మనమంచి బలరామశాస్త్రి, ప్రఖ్య ఆంజనేయశాస్త్రి గుడిపాటి హరికృష్ణ ఇలా కొందరుగుర్తున్నారు. తరచు ఆకాశవాణి వారి అనేక కార్యక్రమాలలో పాల్గొనేవారు.

మీకు ఇప్పటికీ గుర్తుండేవుంటుంది –''బ్రహ్మమురారి సురార్చితలింగం'', ''విశ్వేశ్వరాయ నరకాంతకకారణాయ'' అంశాలు. శివస్తుతిని యం.యస్. శ్రీరామ్ గారు కంపోజ్ చేశారు. ఆకాశవాణికి దగ్గరలో వుండేవారు. ఈమని శంకరశాస్త్రిగారి మేనల్లుడు వారు. చాల చనువు వారితో. వారంటూ వుండేవారు ''ఏమోయ్! మాకు ప్రత్యేకమైన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఇవ్వండోయ్!'' అంటున్నారు. లలిత సంగీతం ఓ పాటపాడేసిపోవడమేనా! మరో మంచి అవకాశం కల్పించాలోయ్! అని.

దాని ఫలితమే ఈ శివస్తుతి రికార్డింగ్. ఏకంగా పాతిక ముప్పైమందిని పిలిచేశాం! వారికి రిహార్సల్స్ జరిపాం. ఆకాశవాణి పాత స్టూడియోలో చెట్లమధ్య వేదికమీద రికార్డింగ్ ఏర్పాటు చేశాం.

ఈ కార్యక్రమంలో ఓప్రక్కన ఓలేటి వెంకటేశ్వర్లుగారు, శ్రీరంగం గోపాలరత్నం గారు, వి.బి. కనకదుర్గగారు, వింజమూరి లక్ష్మిగారు, మల్లిక్ గారు, ఎన్.సి.వి. జగన్నాధాచార్యులుగారు, మరెంతోమంది క్యాజువల్ ఆర్టిస్టులతో అర్థరాత్రికి ఎప్పుడో రికార్డింగ్ పూర్తయింది.

''పాలవెల్లి నాపిల్లనగ్రోవి'', మరికొన్ని లలితగీతాలు ఈ రోజు రికార్డింగ్లో చోటు చేసుకొన్నాయి. శివస్తుతి ఈ నాటికీ ఆకాశవాణిలో వినబడుతూవుంది.

ఆకాశవాణిలో కళాకారులకు గ్రేడింగులు ఉంటాయి. ఏ గ్రేడ్ అని, బిహై, బి గ్రేడ్ అని. ఏమిటి ఇందులో తేడా? ఆకాశవాణి వీటికి కొన్ని ప్రమాణాలను నిర్దేశించింది. ఒకోసారి పై గ్రేడుకు పెట్టుకొంటే ఉన్న గ్రేడు కూడా పోయిన సందర్భం వుంది.

ఇన్నేళ్ళ నుండీ పాడుతున్నాం కదా? ప్రమోషన్ లా పై గ్రేడు ఇచ్చేయకూడదా అనేవారు కూడా వున్నారు. సంగీతం పాడిందే పాటరా అన్న పద్ధతిలో పాడకూడదు కదా! అది అనుభవంతో పాటు పెరగాలి కదా! ఉన్న గ్రేడు పోయిందన్న బాధే ఎక్కువగా వుండేది. అదేంటండి ఉన్నది పోయిందని బాధపడేవారు. సంగీతం, జ్ఞానం ఎప్పుడూ పెరుగుతూ వుండాలి. అనుభవంతో పాటు స్థాయి పెంచుకోవాలనే తపన వుండేది కాదు చాలామందిలో.

కర్ణాటక సంగీతంలో విలంబకాల కీర్తనలు నేర్చుకొంటే జ్ఞానం పెరుగుతుంది. రాగాలాపన శక్తి పెరుగుతుంది. రాని కీర్తనలను వచ్చిన వారి దగ్గర నేర్చుకోవాలి కదా! ఈ ఉద్దేశ్యం వుండేదికాదు. ఈ ధోరణి సరికాదు. ఏ సంగీతం గ్రేడింగులో అయినా.

సంగీతంలో ఆడిషను సంపాదించే విషయంలో చాలా అనుమానాలు, సందేహాలు వున్నాయి చాలమందిలో.

బిగ్రేడుకు ఏ స్తోమతవుండాలి, బి హైకి ఏముండాలి. ఎవరు చెపుతారు ఈ విషయాలు. బుద్ధే ప్రమాణంగా మారింది. భావం, శృతి, లయ – ఇవి ప్రధాన సూత్రాలు. మాధుర్యం – మరో ముఖ్యమైన అంశమే!

లోకల్ ఆడిషన్ లో రికార్డ్ అయిన టేపులు ఢిల్లీ కేంద్రానికి వెళతాయి. అక్కడ అన్ని ప్రాంతాల సంగీతం వినడానికి అర్హతయిన వ్యక్తులు – విద్వాంసులు ఈ టేపులు వింటారు. రాగం –

స్వరం — సంగతులు — మనోధర్మం ఇలా అనేక అంశాలను వారు గమనిస్తారు. మీరు పాడిన పాటలో ఎక్కడయినా – ఏ ముక్క అయినా వారు వినవచ్చు. అది స్థాయి కలిగినదై వుండాలి. అలాంటి వారు ఉన్నతమైన గ్రేడు పొందుతారు. మీరు పంపిన ఆ పది పదిహేను నిముషాల టేపులో స్థాయికి భంగం కలగని రీతిలో మీ ప్రదర్శన వుండాలన్నమాట. అంటే ఎంత కృషి చేయాలో మీరే ఊహించుకోండి. ఏ రేడియో అధికారి ఎలా వుండాలంటే చెప్పేందుకు ముందుకు రారు. ఇది గమనించాలి.

లలిత సంగీతమే అనుకొందాం — లీల, సుశీల, వైదేహి, ఏ.పి. కోమల, జిక్కి, ఘంటసాల, ఏ.ఎమ్. రాజా రాఘవులు, సాలురి వారు ఇలా కొంతమంది ఒక బాట వేశేరు. ఆ స్థాయిని అందుకొన్నప్పుడే, ఉన్న స్థాయిని కోల్పోనప్పుడే మన గ్రేడులు మిగులుతాయి. లేదా ఎదుగుతాము.

ఓ శ్రీరాగవర్ణం, కాంభోజి వర్ణం లేదా అటతాళ వర్ణం విరిబోణి — పాడేశామంటే సరిపోతుందా. ఓ ఎమ్.ఎల్. వసంతకుమారి పాటనే తీసుకొందాం! మనమేస్థాయిలో వున్నాం అని అనుకోవద్దా! నీ గొంతు బాగుంది. ఆకాశవాణికి అప్లయిచేయి అంటే సరిపోతుందా!

ఇదీ ఆలోచించవలసిన ధోరణి. ఎదగాలి. ఇంకా ఎదగాలి. ఇది ముఖ్యమైన దృక్పథం కావాలి. లేకపోతే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందానా వుంటాం! అనుభవంతో చెబుతున్న మాటలు రుచించినా రుచించకపోయినా!

గ్రేడులలో తరతమభేదాలున్నట్లే, సంగీత త్రిమూర్తుల రచనలను ఎంచుకొని పాడుకోవడంలోను ఈ భేదాలున్నాయి. అన్నీ అందరూ పాడేస్తామంటే ఇమడదవు ఒకోసారి.

కొన్ని పెద్ద విద్వాంసులకే లొంగే కీర్తనలు ఉన్నాయి. నిజం! ఓ ఉదాహరణ చెబుతాను.

''రామచంద్రం భావయామి'' ఇది వసంత రాగంలో పాట. సీతమ్మ మాయమ్మ మరొక కీర్తన. ఒకటి దీక్షితుల వారిది. మరొటి త్యాగరాజుల వారిది. ఇవి ఓ మోస్తరు విద్వాంసులు కూడా పాడుకోతగ్గవి.

'ఎట్లా దొరికితివో' అని వసంతలోనే త్యాగరాజ కీర్తన. 'బృహదంబికాయై' అని దీక్షితుల వారి రచన.

తోడి రాగంలో ఆరగింపవే — త్యాగయ్యవారిది.

కొలువమరెగదా — మరో గొప్పరచన. ఇవి మామూలు స్థాయివారు పాడేవి గాదు. కొంత జ్ఞానస్థులయి వుండాలి.

మధ్యస్థంగా వుండేది 'వెడలెను కోదండపాణి'.

ముఖారిలో — ఎంతని నే వర్ణింతుశబరి, 'ఏమని నే' – సుబ్బరాయశాస్త్రి కృతి.

ముందు చెప్పిన రాగాలలోవి అయినా స్థాయి కలిగిన వారికి లొంగే కీర్తనలు.

ఇలా ఒకేరాగంలో వున్న కృతులలో ఎలా అంతరం వున్నదో అలాగే ఆకాశవాణి గ్రేడులలో కూడాను.

''స్వీయలోపంబునెఱుగుట పెద్ద విద్య'' అన్నారు పెద్దలు.

★ ★ ★

సుధా తరంగమ్

# గురు కటాక్షం....



- మోదుమూడి సుధాకర్
9885183988. విజయవాడ

అది 1941 వ సంవత్సరం... ఆ రోజుల్లో దక్షిణ భారతదేశం మొత్తంమీద రేడియో స్టేషన్ ఒక్క మద్రాసులో మాత్రమే ఉండేది. ఎంతో గొప్ప పేరు, ప్రతిష్టలు ఉన్న సంగీతవిద్వాంసులకే రేడియోలో పాడే అవకాశం లభించేది.

ఆనాడు తెలుగునాట లబ్ధప్రతిష్టులైన 'గాయక సార్వభౌమ' పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారు అలాంటి అవకాశం పొందటమే గాక తన ప్రియశిష్యుడైన 'బాల' మురళీకృష్ణ చేత రేడియోలో పాడించాలని నిర్ణయించుకొన్నారు. అందుకు కావలసిన ఏర్పాట్లు చేసి, తానే స్వయంగా బాలమురళిని వెంటబెట్టుకొని, మద్రాసుకు రైలులో ప్రయాణమయ్యారు. అప్పటికి మురళీ వయసు 10 సంవత్సరాలు. జన్మాంతర సంస్కారంతోనూ, సద్గురువుల శిక్షణతోనూ పెద్దలకు తీసిపోని సంగీత జ్ఞానమైతే అబ్బింది గానీ, పసితనపు అల్లరి ఇంకా పోలేదు 'బాల' మురళికి. రైలులో కిటికీ ప్రక్క సీటులో కూర్చుంటానని మారాంచేశాడు. బయట పరిగెత్తిపోయే చెట్లని, కొండల్ని, గుట్టల్ని చూడాలనేది అతని చిన్ని ఆశ. రైలు, జనంతో పూర్తిగా నిండిపోయింది. పంతులుగారు ఎలాగో కష్టపడి, కిటికీ ప్రక్క సీటు సంపాదించి, తన వొళ్ళో అతనిని కూర్చోబెట్టుకున్నారు. అయితే ఆ కిటికీకి ఉన్న తలుపు క్రిందికి పడిపోతూ ఉంది. గట్టిగా పైకి నెట్టినా, ప్రక్కన ఉండవలసిన సీలలు ఊడిపోయి ఉండటండంతో ఏ క్షణానైనా తిరిగి క్రిందికి పడిపోయే ప్రమాదాన్ని పంతులుగారు పసిగట్టారు. అదే జరిగితే పిల్లవాడి చేతికి గాయం అవచ్చు. తలుపు మూసివేస్తే బయటి ప్రకృతిని శిష్యుడు చూసే అవకాశం లేదు.

ఏమిచేయాలో పాలుపోలేదు పంతులుగారికి.. అటువంటి అనివార్య పరిస్థితిలో.. వీలుపడదని పిల్లవాడిని గద్దించి, నచ్చచెప్పవచ్చు. కానీ, శిష్యునిపై ఉన్న వాత్సల్యం ఆయనచేత అలా చేయించలేదు.

ఒక్క క్షణం ఆలోచించి, ఒక నిర్ణయానికి వచ్చారు. కిటికీ తలుపును పైకి గట్టిగా నెట్టి, తన చేతికర్రను ఆ తలుపు పడిపోకుండా బోటుగా నిలబెట్టారు... బాలమురళి ఆనందానికి అవధులు లేవు. ఎందుకంటే ఇప్పుడు తనకు కిటికీ దగ్గరగా కూర్చొని, బయటి అందాలను ఆస్వాదించే అవకాశం కల్గింది.

ఆరోజుల్లో ఇప్పటిలాగా సూపర్ ఫాస్ట్ రైళ్ళు ఉండేవి కావు. పాసింజరు రైలు...బెజవాడలో సాయంత్రం 6 గంటలకు బయలుదేరితే మద్రాసు చేరే లోపుగా అన్ని స్టేషన్లలోనూ అగుతూ వెళ్ళవలసిందే. ప్రయాణం 12 గంటలకు తక్కువ ఉండేది కాదు. పంతులుగారు శిష్యుడి ఆనందంకోసం.... తన వయోభారాన్ని సైతం లెక్కచేయకుండా, చేతికర్రను ఒకచేత్తో, వొళ్ళో పిల్లవాడిని ఒకచేత్తో పట్టుకుని, ఆరాత్రి అంతా నిద్రను త్యాగంచేసి, అలాగే అన్నిగంటలూ కూర్చొని, ప్రయాణం చేశారు.... నిజంగా అటువంటి


గురువు దొరకడం ఎంత అదృష్టం?

రైలు ఆగిన ప్రతి స్టేషన్నీ గుర్తుపెట్టుకుంటూ... కనిపించిన ప్రకృతిని ఆస్వాదిస్తూ బాలమురళి మురిసిపోయాడు. (ఆయన 84 ఏళ్లవయసులో కూడా, బెజవాడ నుండి మద్రాసు వరకూ అన్ని స్టేషన్ల పేర్లూ ఆయనకు కంఠతాయే..)

రైలు మద్రాసు చేరింది. రైలు దిగగానే పంతులుగారు బాలమురళి ముఖాన్ని పరికించి చూశారు. అతని కన్నులలో ఆనందం, తృప్తి కనబడ్డాయి...అన్ని గంటలూ తను పడిన శ్రమను ఆయన మరచిపోయారు.

ఆ రోజు (2-7-1941) రేడియోలో బాలమురళీ గానం ఒక చరిత్ర సృష్టించింది. 'ఎవరో పది సంవత్సరాల పిల్లవాడట...ఆంధ్రదేశం నుండివచ్చి ఎంత అద్భుతంగా పాడాడు?'... అనుకున్నారు తమిళనాట ఆబాలగోపాలం.

ప్పటివరకూ తెలుగునాట అందరికీ సుపరిచితమైన 'బాలమురళీ గళం' తమిళ శ్రోతలనూ పలకరించి, పులకరింపజేసింది...పంతులుగారి లక్ష్యం నెరవేరింది...



దుబాయ్ లోని భారత రాయబార కార్యాలయం మరియు వసంత ఉత్సవం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో గానం చేసిన కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డి. రాఘవాచారి, వయోలిన్ చి॥ యం. శివతేజ, మృదంగం బి. శ్రీ సుందర్ కుమార్, మోర్సింగ్ ఎన్. అమృత్ కుమార్




సద్గురు శివానందమూర్తి ఆరాధన సందర్భంగా వరంగల్ లో ది. 29.6.2024న వాగ్గేయకారుల అపురూప కృతులపై వర్క్ షాప్ నిర్వహించిన విదుషి విజయనగరం డి.వర్ధనిగారు.





గాయత్రి మహిళా సంగీత సన్మండలి, గుంటూరు ఆధ్వర్యవములో 16-6-24 న జరిగిన 616వ తాళ్ళపాక అన్నమయ్య జయంతి మహోత్సవంలో గానం చేసిన శ్రీమతి పసుమర్తి పావని.
2. స్థానిక కళాకారుల సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం.

# సీతాపతే నా మనసున – ఖమాస్



- ఆలమూరు విజయభాస్కర్

**ఉపోద్ఘాతము:**

కవిత్వపరిభాషలో ఏదైనా విషయాన్ని చెప్పడానికి రెండు పద్ధతులున్నాయి. అవి స్వభావోక్తి మరియు వక్రోక్తి. ఏదైనా విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగాచెప్పడం స్వభావోక్తి. అదే విషయాన్ని వక్రంగా చెప్పితే అది వక్రోక్తి.

సాహిత్యవిమర్శకాగ్రేసరుడైన కుంతకుడు 'వక్రోక్తి జీవితము' అను గ్రంథమును రచించి, ఈ వక్రోక్తియొక్క ప్రాముఖ్యతను ప్రతిపాదించారు.

ఈ వక్రోక్తి అన్నది కవితావిషయాన్ని ఎంతో అందంగా వివరిస్తుందని రసజ్ఞుల భావన. శ్రీనాథుడు తన కవిత్వంలో 'హరచూడా హరిణాంక వక్రత' అంటే శివుని శిరస్సుపైనుండే చంద్రవంక వంటి వక్రత మరియు సౌందర్యం ఉంటాయని చెప్పుకున్నాడు.

ఈ వక్రోక్తియున్న కవిత్వాన్ని లేదా కృతిని పరిశీలించినప్పుడు, స్వభావోక్తి దృక్కోణంలోనుండి చూచినపుడు ఒక అందమైన భావము, వక్రోక్తి దృక్కోణంలోనుండి చూచినపుడు మరింత అందమైన భావము స్ఫురిస్తాయి.

త్యాగరాజస్వామియొక్క 'సీతాపతే నా మనసున' అనే కృతి గురించి ఆలోచించినప్పుడు నాకు 'వక్రోక్తి' అనే పదము నాకు వెంటనే స్ఫురిస్తుంది. ఈ కృతిలో త్యాగరాజస్వామి 'రామా నీ మాటలే సిద్ధాతమనియున్నాను' అని రామునికి విన్నవించుకుంటారు.

అయితే త్యాగరాజస్వామి ఈ కృతిలో వ్యక్తీకరించినది రామునిపై నమ్మకమా లేక అపనమ్మకమా అన్న అనుమానం నాకు కలిగింది. ఈ అనుమానమే నా ఈ విశ్లేషణాత్మక వ్యాసరచనాహేతువు.

**ఇప్పుడు ఈ కృతి సాహిత్యాన్ని పరిశీలిద్దాము:**

ప. **సీతాపతే నా మనసున సిద్ధాంతమనియున్నానురా**

**॥ సీతాపతే॥**

ఈ ఒక్క సంబోధనే ఈ కృతికి కీలకమైన పదం. అసలు రామాయణాన్ని 'సీతాయాః చరితం మహత్' అంటారు. అటువంటి మహత్తరమైన మహిళాశిరోమణియైన సీతకు భర్తయైనవాడా! అని సంబోధిస్తున్నారు త్యాగరాజస్వామి

నామనసున సిద్ధాంతమనియున్నానురా

నీ మాటలనే సిద్ధాతమని నామనసున నమ్మియున్నానురా. అవి ఏ మాటలు? ఎప్పటి మాటలు? అనే విషయాన్ని అనుపల్లవిలో వివరిస్తారు త్యాగరాజస్వామి.

అ. వాతాత్మజాదుల చెంతనే వర్ణించిన నీ పలుకులెల్ల (సీతాపతే)

హనుమ మొదలగు వానరవీరులవద్ద నీవు ఏవైతే పలికావో ఆపలికిన పలుకులనే సిద్ధాంతమని నమ్మియున్నానని అంటున్నారు త్యాగరాజస్వామి. అవి విభీషణశరణాగతి సందర్భంలో:

**“సకృదేవ ప్రపన్నాయ తవ అస్మి ఇతి యాచతే| అభయమ్ సర్వభూతేభ్యో దదామి ఏతద్ వ్రతమ్ మమ॥”**

అని నీవు పలికిన పలుకులనే సిద్ధాంతమని

నమ్మియున్నాను రామా అంటున్నారు త్యాగరాజస్వామి.

అంటే ఒక్కసారి నేను నీవాడను రామా అని ఎవరైనా శరణువేడితే వారికి అభయమిస్తాను అని నీ వ్రతము అని నీవు చెప్పిన మాటలనే నేను నమ్మియున్నాను అని విన్నవించి, తన కోరికను క్రింది చరణములో ప్రకటిస్తారు త్యాగరాజస్వామి.

**చ. ప్రేమ జూపి నాపై పెద్ద మనసు జేసి నీ మహిమలెల్ల నిండార జూపి**

రామా నన్ను కరుణించి నీ మహిమలను నాయెడ పూర్తిగా చూపుము అని వేడుకుంటున్నారు త్యాగరాజస్వామి.

**ఈ మహిని భయమేటికన్నమాట రామ చంద్ర త్యాగరాజ వినుత (సీతాపతే)**

నిన్నునమ్మినవారికి ఈ భువిలో భయమెందుకన్న మాటనే సిద్ధాంతముగా యెంచి నిన్నే ప్రార్థిస్తున్నాను రామా నన్ను రక్షింపుము అని త్యాగరాజస్వామి వేడికోలు.

అయితే – ఇక్కడ ముందు ప్రస్తావించిన వక్రోక్తి ఏదీ? ........

అది తెలుసుకోవాలంటే మనము మళ్ళీ మొదటికి వెళ్ళాలి.

ఇక్కడ 'సీతాపతే' అన్నదే గొప్ప వక్రోక్తి. ఈ పదంద్వారా త్యాగరాజహృదయంలోకి తొంగి చూద్దాము. ఇక్కడ త్యాగరాజస్వామి 'సీతను విడిచిన రామా' అని రాముని వక్రంగా సంబోధిస్తున్నారు.

అంటే, విభీషణునివద్ద నీవు చెప్పిన మాటలను నమ్మి, వాటినే సిద్ధాంతముగా నమ్మియున్నాను సుమా. అందుకే నేనుకూడా నిన్ను శరణుకోరియున్నాను. కానీ నీవేమో పరులమాటలు విని నీ భార్యయైన సీతనే విడిచిపెట్టినవాడివి. ఇక నన్ను రక్షింతువో లేదో అన్న అపనమ్మకము మనకు గోచరిస్తుంది ఈ సీతాపతే అన్న సంబోధనలో.

అంతేకాదు మనస్తత్వశాస్త్రము ప్రకారము, 'నీ మాట నమ్ముతున్నాను సుమా' అని ఎవరైనా రెండుమూడుసార్లు అంటే వారు నీమాట నమ్మడంలేదని అర్థం.

నిజంగా నమ్మినవాడైతే 'తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకు' అని రామదాసువలె ప్రకటించియుండెడివారు త్యాగరాజస్వామి. అదే కీర్తనలో 'రామదాసుని కాచెడి శ్రీమన్నారాయణు నెర నమ్మియుండగ' అన్న పదములలో కూడా రామునిపై రామదాసుకిగల అచంచల విశ్వాసము గోచరిస్తుంది.

కాని ఈ 'సీతాపతే' సంబోధనలో మనకు త్యాగరాజహృదయంలోనున్న అపనమ్మకమే గోచరిస్తుంది. 'పాలింతువో పాలింపవో' అన్న కృతిలోకూడా త్యాగరాజస్వామి ఇటువంటి భావాన్నే ప్రకటిస్తారు...

ఈ అపనమ్మకముకూడా భక్తిలో ఒక భాగమే. 'కలదు కలండనెడివాడు కలడో లేడో' అని సందేహించిన గజేంద్రుని మనఃస్థితి కూడా ఇటువంటిదే....

ఆ తరువాత త్యాగరాజస్వామి ఈ కృతి చరణంలో 'ప్రేమ జూపి నాపై పెద్దమనసు జేసి' అని వేడుకుంటున్నారు. అంటే, ఎవరైననూ నాపై చాడీలు చెప్పిననూ, సీతనువిడిచినట్లు నన్నుకూడ విడువక కొంచెం పెద్దమనసుతో నన్ను రక్షింపుము అని అభ్యర్థిస్తున్నారు.

కాబట్టి ఈ 'సీతాపతే' అనే సంబోధనను శరశరసమరైకశూరుడైన రాముని హృదయమే లక్ష్యముగా త్యాగరాజస్వామి సంధించిన అద్భుతమైన శరముగా మనము దర్శించగలము.

★ ★ ★

# అరవై వసంతాల 'ఆకొండి'



1964, జూన్ 23 న పిఠాపురంలో జన్మించిన ఆకొండి శ్రీనివాస రాజారావుకు ఈ ఏడుతో అరవై వత్సరాలు నిండుతున్నాయి. గాత్ర సంగీతజ్ఞునిగా, సంగీత వ్యాసకర్తగా, గ్రంథకర్తగా, స్వరకర్తగా, వాగ్గేయకారునిగా, పాత్రధారిగా బహుముఖ ప్రజ్ఞాశీలియైన ఆకొండి జీవిత పుటలలోంచి విశేషాలను ఈ సందర్భంగా అవలోకిద్దాం.

**కుటుంబ నేపథ్యం :**

రాజారావు జననమొందినది ఒక జమీందారీ కుటుంబం. వీరి ముత్తాతగారు ఆకొండి వెంకటరత్నం దివాన్ గా లక్ష్మీ నరసాపురం సంస్థానంలో పనిచేసేవారు. వీరు వీణ విద్వాంసులు. పిఠాపుర రాజాస్థాన విద్వాంసులైన తుమరాడ సంగమేశ్వరశాస్త్రి గారితో వీరికి ఎంతో సాన్నిహిత్యం ఉండేది. శ్రీనివాసరాజారావు పితామహులు ఆకొండి రాజారావు. వీరు కూడా వీణవాయించేవారు. సంగమేశ్వర శాస్త్రిగారి శిష్యులు. శ్రీనివాస రాజారావు జనకులు వెంకటరత్నం. వీరికి ఎన్నెన్నో కళలలో నైపుణ్యం ఉండేది. వీరు కవి, రచయిత, నటులు, కార్టూనిస్ట్, చిత్రకారులే కాకుండా చక్కగా పాడేవారు, వీణ కూడా వాయించేవారు. వీరి రచనలు గతంలో ఎన్నెన్నో ప్రతికలలో ప్రచురితం అయ్యాయి. ఆకాశవాణి ద్వారా ప్రసారం అయ్యాయి కూడా. శ్రీనివాసరాజారావు జనని సత్యవతి. వీరు భరతనాట్యం గాత్రం, వీణ వాదనంలో నేర్పుకలవారు. ఈ విధంగా ఆకొండి వంశం కళాకారుల వంశం అని చెప్పాలి.

**సంగీత విద్యాభ్యాసం :**

తల్లి సత్యవతి వద్ద సంగీతంలో తొలి పాఠాలు నేర్చుకొని, తరువాత ఎమ్.ఎల్. నరసింహం, అల్లంరాజు సోమేశ్వరరావుల వద్ద సంగీతాభ్యాసం చేసారు. అటుపిమ్మట 'సంగీత కళానిధి' నేదునూరి కృష్ణమూర్తి వద్ద విద్యాభ్యాసం కొనసాగించి, వారి అడుగు జాడలలో పయనిస్తూ, గమకపుష్టియైన సుసంప్రదాయ సంగీతానికి చిరునామాగా మారారు.

**గాత్ర సంగీత కళాకారునిగా...**

1980 లో తన పదహారవ ఏట రెండున్నర గంటల పాటు, తొలి కచేరీని చేసిన రాజారావు అటు పిమ్మట తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా; తమిళనాడు,

కర్ణాటక, కేరళ, ఒడిస్సా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, చత్తీస్ ఘర్, మహారాష్ట్ర, గుజరాత్ వంటి పలు రాష్ట్రాలలో గాత్ర కచేరీలు చేసి శ్రోతల మన్ననలు అందుకొన్నారు. అపరిమితమైన భక్తితో, సంగీతంలో లీనమై గానం చేయడం ఆకొండిలోని విశేషం. అటు శుద్ధమైన సంప్రదాయం, ఇటు అమితమైన భక్తి వీరి గానంలో గోచరమౌతాయి. కచేరీలలో గానం చేస్తున్న తరుణంలో వీరి కనులవెంట ఆనందబాష్పాలు జాలువారడం ప్రక్కవాద్య కళాకారులకు, ప్రేక్షకులకు అనుభవమే.

ఒకసారి రాజారావు మచిలీపట్నంలో కచేరీలో 'వలజి' రాగాన్ని ఆలాపన చేయగా, వైలెన్ పై సహకరిస్తున్న పాలపర్తి నాగేశ్వరరావు గారు 'వలజి రాగాన్నంతా రాజారావుగారే పాడేశారు. నాకు వాయించడానికి ఏమీ మిగల్చలేదు' అంటూ మైక్ లో ప్రకటించారు. మరొకసారి కచేరీలో 'పూర్వికల్యాణి' రాగం పాడితే, వైలెన్ సహకారం అందిస్తున్న బి.వి. దుర్గాభవాని మీరు ఇలా పాడేస్తే మేము ఏమి వాయించాలండి' అన్నారు రాజారావుతో. ఒకసారి



**కుర్తాలం పీఠాధిపతి నుండి సన్మానం స్వీకరిస్తూ...**

రాజారావు కర్ణాటకలో 'చింతామణి అనే చోట కచేరీ చేసారు. ఆ కచేరీకి హాజరైన కె.వి. బ్రహ్మానందంగారు ఆనందంతో, కచేరీ అయ్యాక రాజారావును ఆలింగనం చేసుకొని అభినందించారు'. అదే కచేరీ గురించి సభ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి గారు ఎంతో ప్రశంసిస్తూ ప్రసంగించి, వచ్చే సంవత్సరం జరగబోయే ఉత్సవాలలో రాజారావుకు 'నాదచింతామణి' బిరుదుప్రదానం చేస్తామని శ్రోతల కరతాళధ్వనుల మధ్య ప్రకటించి, అదే విధంగా బిరుదును ఇచ్చారు కూడా. ఒకసారి కంచిలో రాజారావు కచేరీ చేసారు. ఆ కచేరీని నిర్వహిస్తున్న చారి గారు రాజారావుతో మీది ఘనమైన పాట. వచ్చే నవరాత్రి ఉత్సవాలలో మిమ్మల్ని కంచి కామకోటి పీఠ ఆస్థాన విద్వాన్ గా గౌరవిస్తాం అని చెప్పి ఆ గౌరవం ఆకొండికి అందేలా చేసారు. రాజారావు చెన్నైలో కచేరీ చేసారు. ఆ కచేరీని ఆస్వాదించిన భజన క్లాసిక్స్ ఇండియా (ఆడియో సి.డి.ల సంస్థ) అధినేత శ్రీనివాసయ్యర్, ఆకొండి చేత రామదాసు, సదాశివ బ్రహ్మేంద్ర స్వామి కీర్తనలను పాడించి సి.డి.లను విడుదల చేయించారు. ఆకొండి పాట వారికి అంతగా నచ్చిందన్నమాట. రాజమండ్రి ప్రభుత్వ సంగీత కళాశాలలో రాజారావు కచేరీ చేసారు. ఆనాడు సావేరి రాగాన్ని ఆలపించారు. అప్పటి ఇన్ ఛార్జి ప్రిన్సిపల్ కరి కూర్మనాధ్ గారు మీ సావేరి రాగం కావేరీ ప్రవాహంలా సాగింది అంటూ ప్రశంసించారు. మరొకమారు కాకినాడలో రాజారావు 'కాపి' రాగంలో పాడిన రాగం, తానం, పల్లవి అత్యద్భుతం అంటూ మెచ్చుకొన్నారు మునుగంటి శ్రీరామమూర్తి. తెనాలిలో రాజారావు పాడిన శంకరాభరణ రాగాలాపన గురించి శ్రీధర రామకృష్ణరావు అనే శ్రోత శంకరునిపై శంకరాభరణాలు తిరుగుతుంటే ఎలా ఉంటుందో మీరాగాలాపన అలా ఉంది

అంటూ కితాబిచ్చారు. నెల్లూరులో జరిగిన ఒక కచేరీలో ఆకొండి కమలాప్తకుల కలశాబ్ధి చంద్ర కీర్తన పాడారు. కచేరీ అనంతరం నిర్వాహకులలో ఒకరు రాజారావు కచేరీని గురించి చెబుతూ సంగీతప్తమిత్రా సంగీతాబ్ధి చంద్ర సంగీతామృతము చవిచూపినావయ్య అంటూ పాడడం విశేషం. సర్వశ్రీ అన్నవరపు స్వామి, ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు, ఎమ్.వి.రమణమూర్తి, ఇవటూరి విజయేశ్వరరావు లాంటి మహా మహుల ప్రశంసలకు రాజారావు గానం పాత్రమయ్యింది. బెంగుళూరుకు చెందిన గొప్పవిద్వాంసులు పట్టాభిరామ్ పండిట్ 'I am fan of your music' అన్నారు రాజారావుతో. రాజారావు వైదుష్యానికి ఇవికొన్ని మచ్చుతునకలు మాత్రమే.

**'ఆకాశవాణి'లో ఆకొండి :**

ఆకాశవాణి అఖిలభారత స్థాయిలో నిర్వహించిన కర్ణాటక సంగీతం గాత్రం పోటీలలో 1985 ఆకొండి ద్వితీయ బహుమతిని అందుకొన్నారు. 1986 నుంచి ఆకాశవాణిలో తమ బాణీని వినిపిస్తున్నారు. చాలా సంవత్సరాలు విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుంచీ తమ గానాన్ని వినిపించి, ప్రస్తుతం విశాఖకు మారారు. రేడియోలో సంగీత సభాకార్యక్రమాలు, రాగం, తానం, పల్లవి, భక్తిరంజని, వంటి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పాడిన కీర్తన మళ్ళీపాడకుండా ఎన్నో దశాబ్దాలు వీరు గానం చేయడం విశేషం. పంచనడపల్లవి, ద్విరాగ ద్విగతి పల్లవి, నూట ఎనిమిది తాళాలలో ఒకటైన 'హంసతల' అనే తాళంలో కూడా పల్లవిగానం చేసారు. రాజారావు పిల్లలకోసం సంగీత వాద్యాలపై ఒక రూపకాన్ని రచించగా అది గతంలో ఆకాశవాణిలో ప్రసారం అయ్యింది. అదేవిధంగా సంగీత విద్యార్థుల కోసం ఆకాశవాణిలో ఒక క్విజ్ కూడా గతంలో ఆకొండి నిర్వహించారు.


**దూరదర్శన్ లో కార్యక్రమాలు :**

దూరదర్శన్, భక్తి టి.వి., ఎస్.వి.బి.సి. వంటి టి.వి. ఛానల్స్ లో కూడా ఆకొండి కార్యక్రమాలను నిర్వహించారు. 'నాదనీరాజనం' కార్యక్రమంలో కూడా గాత్ర కచేరీలతో అలరించారు. ఒకసారి నాదనీరాజనంలో అన్నీ నారాయణ తీర్థుల తరంగాలనే గానం చేసారు. ఇది విన్నవారిని అందరినీ భక్తి తరంగాలలో ఓలలాడించింది. ఎందరో సంగీత విద్వాంసుల, విదుషీమణుల ప్రశంసల్ని పొందింది.

**సంగీత వ్యాసకర్తగా... గ్రంధకర్తగా...**

రాజారావు తండ్రి కవి, రచయిత కావడం వల్ల, అనువంశికంగా రచనా శక్తి సంక్రమించింది. 1981 ఆ ప్రాంతం నుంచి 'గానకళ' సంగీత మాసపత్రికలో ఎన్నో వ్యాసాలు వ్రాసారు, వ్రాస్తున్నారు. చాలా దశాబ్దాలు 'గానకళ'కు సహాయ సంపాదకునిగా





Receiving AIR National Award

ఉండి సంగీత విద్వాంసులతో ఇంటర్ వ్యూలు, సంగీత సభలపై సమీక్షలు మొదలైనవి ఎన్నెన్నో వ్రాస్తూ సంపాదకులు మునుగంటి శ్రీరామమూర్తికి చేదోడుగా ఉన్నారు. కొన్ని ఇతర పత్రికలలోనూ, సావనీర్ లలోను కూడా సంగీత వ్యాసాలు వ్రాసారు.

ఇక ఆకొండి కలంనుంచి జాలువారిన సంగీత గ్రంథాల గురించి పరిశీలిద్దాం. 1995 లో ఆకొండి తొలి సంగీత గ్రంథం 'సంగీత విద్యా ప్రకాశిక' విడుదల అయ్యింది. సంగీతం గురించిన అన్ని విషయాలనూ, సంగీతం తెలియని సామాన్యులకు సైతం మంచి అవగాహన కల్పించేందుకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ సమీక్షకులు చాగంటి కపాలేశ్వరరావు సమీక్షచేస్తూ... అందరూ చదివి పదిల పరచుకోవలసిన పుస్తకం అని ప్రశంసించడం విశేషం. ఈ పుస్తకం ఎందరెందో ప్రముఖుల ప్రశంసల్ని అందుకోవడమే కాక సినీ దర్శకులు 'వంశీ' ప్రశంసల్ని కూడా పొందింది.



**విశాఖ మ్యూజిక్ అకాడమి నుండి నేదునూరి పురస్కారం స్వీకరిస్తూ...**

సంగీత విద్యార్థులు సంగీతం నేర్చుకొనేందుకు వీలుగా రూపొందించిన పుస్తకం 'సంగీతస్వరాలు'. ఇందులో సరళీస్వరాల నుంచి కీర్తనల వరకు ఉన్నాయి. ఇది ఎన్నో వేల కాపీలు విక్రయం జరిగి ప్రచురణ కర్తలైన 'రోహిణి' వారికి అమితమైన లాభాలను తెచ్చిపెట్టింది. ఈ పుస్తకంలో లేని వర్ణాలతో, కీర్తనలతో రూపొందించిన మరొక పుస్తకం 'సంగీతపాఠాలు'. దీనిని కూడా రోహిణి పబ్లికేషన్స్ వారే ప్రచురించారు. సంగీత స్వరాలకు ద్వితీయ భాగంగా దీనిని చెప్పవచ్చు. భద్రాచల రామదాసు చరిత్ర కీర్తనలు అనే పుస్తకాన్ని ఆకొండి వ్రాయగా దానిని కూడా 'రోహిణి' వారే ప్రచురించారు. ఈ పుస్తకంలో రామదాసు కీర్తనలపైన పరిశీలనలు, వాటిలో విశేషాలు వివరించటమే కాకుండా, రామదాసు, త్యాగయ్య మొదలైన ఇతర వాగ్గేయకారులకు ఏ విధంగా ఆదర్శం అయ్యారో, తులనాత్మకంగా సమన్వయం చేసి వ్రాసారు. అపర రామదాసు తూము నరసింహదాసు అనే పేరిట తూమునరసింహదాసు చరిత్ర వారి కీర్తనల పరిశీలను ఎంతో విపులంగా వ్రాయడం జరిగింది. దాసుగారిపై ఎమ్.ఫిల్. చేసిన శ్రీ ఎర్రగొల్ల శ్రీనివాసకు ఈ పుస్తకం ఉపయుక్తం అయ్యింది. అలాగే 'జనహృదయాలలో వాగ్గేయకారులు నారేయణ యతీంద్రులు' అనే పేరుతో కర్ణాటకలోని కైవారకు చెందిన వాగ్గేయకారులు నారేయణ యతీంద్రుల జీవిత విశేషాలను, వారి కీర్తనలపై పరిశీలనను వ్రాసి పుస్తకంగా వెలువరించారు. ఇది యతీంద్రులపై పరిశోధన చేస్తున్న తిరుపతికి చెందిన లలితా శివజ్యోతికి ఎంతో ఉపయోగపడింది. ఉమ్మడి తూర్పుగోదావరికి చెందిన వాగ్గేయకారుల జీవిత చరిత్రలు, వారి

కీర్తనలపై పరిశీలనలు జతచేసి వ్రాసిన గ్రంథం **"తూర్పుగోదావరి జిల్లా వాగ్గేయకారవైభవం".** ఇది 2022 లో ప్రచురితమయ్యింది. ఈ గ్రంథంలో కొంతమంది ప్రసిద్ధులు ఉండగా చాలా మంది అజ్ఞాతవాగ్గేయకారులు. సంగీత విద్వాంసులు పేరు కూడా వినని చాలా మంది వాగ్గేయ కారుల విశేషాలను ఈ గ్రంథంలో వెలికితెచ్చిన గొప్ప పరిశోధనాత్మక గ్రంథం.

'హరివిల్లు' పేరుతో బాలగేయాలు, 'వర్షసంగీతం' అనే పేరిట హైకూలు సంకలనాలు ప్రచురించారు. ఇంకా 'అవతార్ మెహర్ బాబా ఆధ్యాత్మిక కథామృతం' పేరిట ఆధ్యాత్మిక గ్రంథాన్ని కూడా ప్రచురించారు.

**స్వరకర్తగా ...**

తూము నరసింహదాసు, కొచ్చెర్లకోట రామరాజు మద్దిరాల వెంకటరాయకవి, ఉప్పలపు సుబ్బరాజు వంటి వాగ్గేయకారుల కీర్తనలను ఎన్నింటినో రాజారావు స్వరపరచారు. ఇవి ఆడియో సి.డి. లుగా కూడా విడుదలయ్యాయి. కొన్ని తరంగాలను, అన్నమయ్య కీర్తనలు కూడా స్వరబద్ధం చేసారు.

**వాగ్గేయకారునిగా...**

ఆకొండి వాగ్గేయకారునిగా రూపుదాల్చడం భగవదనుగ్రహంతో, అప్రయత్నంగా జరిగింది. 2010 లో రాజారావు శ్రీకాకుళం వైపుకు ప్రయాణిస్తుండగా 'ఆదిత్యాయనమోస్తుతే' అనే కీర్తన 'రేవగుప్తి' రాగంలో బయల్వెడలింది. ఆ రోజున రథసప్తమి అవడం విశేషం. రాజారావుకు ఆ రోజున రథసప్తమి అనే విషయం గుర్తులేదు. సూర్యునిపై కీర్తన వ్రాయాలని సంకల్పించలేదు కూడా. అప్పటినుంచీ అలా కీర్తనలు వచ్చాయి. ఇప్పటికి వందకు పైగానే వీరి కీర్తనలు ఉన్నాయి. త్రిమూర్తి అనే అపురూప రాగంలోను, మేఘరంజని రాగంలోను వర్ణాలు, శుద్ధధన్యాసి రాగంలో తిల్లానా కూడా రచించారు. తెలుగు, సంస్కృత భాషలలో కూడా వీరి కీర్తనలు ఉన్నాయి. వినాయకుడు, రాముడు, శివుడు, వేంకటేశ్వరస్వామి, ధన్వంతరి, కాలభైరవుడు, దక్షిణామూర్తి, హయగ్రీవుడు, పార్వతి, లక్ష్మీదేవి వంటి దేవీ దేవతలపై కృతులు రచించారు. తొలుత సూర్యునిపై కీర్తన రచించారని తెలుసుకొన్నాం కదా? ఆ తరువాత మిగిలిన గ్రహాలపైన కూడా కీర్తనలు రచించారు. తోడి, కల్యాణి, గౌరీమనోహరి, పంతువరాళి, శంకరాభరణం, ఆభోగి, బేగడ, ఖరహరప్రియ, ఆనందభైరవి, నీలాంబరి, రామప్రియ, గౌళ, రేవతి, మలయమారుతం, ఆరభి వంటి ప్రసిద్ధ రాగాలలోనే కాకుండా, అరుదుగా వినిపించే సుమనేశరంజని, వీణా వాదిని, కర్ణాటక శుద్ధ సావేరి, విటపి వంటి రాగాలలోనూ కీర్తనలు రచించారు. ఏ వాగ్గేయ కారులు కీర్తనలు రచించని శుద్ధనవనీతం, వాగీశ్వరి వంటి రాగాలలోనూ వీరు కీర్తనలను వెలువరించడం విశేషం. తాళాల విషయానికి వస్తే ఆది, రూపకం, చాపు వంటి తాళాలేకాక చతురస్రజాతి



బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి నుండి అవార్డు అందుకుంటు...

అటతాళం, మిశ్రజాతి ఝంపెతాళం, ఖండజాతి మధ్య తాళాలు కూడా ఉపయోగించడం జరిగింది. కీర్తనలలో మధ్యమకాల సాహిత్యాలు, చిట్టస్వరాలు కూడా ఉన్నాయి. రామదాసు, త్యాగరాజు, దీక్షితార్, శ్యామశాస్త్రి మున్నగు ప్రసిద్ధ వాగ్గేయకారుల శైలులన్నీ రాజారావు కీర్తనలలో కనిపించడం విశేషం.

కీర్తనలే కాకుండా అవతార్ మెహర్ బాబా పైన, జన్మభూమిపైన, చదువు విలువ తెలిపే పాటలు మున్నగునవి కూడా రచించి స్వరపరచారు ఆకొండి.

**పాత్రధారిగా...**

సాహిత్యంలో 'భువనవిజయ' ప్రక్రియగురించి అందరికీ తెలిసినదే. అదే రీతిలో సంగీతంలో వాగ్గేయకారులతో ఒక ప్రక్రియ రూపొందింది. సరస్వతి, నారదుడు వాగ్గేయకారులతో; అదేవిధంగా శ్రీరాముడు, నారదుడు, వాగ్గేయకారులతో; ఇంద్రుడు, నారదుడు వాగ్గేయకారులతో ఈ ప్రక్రియ వివిధ పేర్లతో, పలు ప్రాంతాలలో వినూత్నంగా జరుగుతోంది. రాజారావు ఈ సంగీత భువన విజయంలో నారద పాత్రను పోషించి ఎంతో ఖ్యాతి గాంచారు. శ్రీరాముని పాత్రను కూడా ధరించడం జరిగింది. అదే విధంగా సంగీత త్రిమూర్తులు మువ్వురు కలసి సంభాషిస్తే. పాడుకొంటే ఏ విధంగా ఉంటుందో తెలిపే ఒక వినూత్న కార్యక్రమం కూడా గతంలో పిఠాపురంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాజారావు త్యాగయ్య పాత్ర పోషించారు.



నారదుడిగా రాజారావు

**ప్రదర్శనోపన్యాసకునిగా...**

సంగీతానికి సంబంధించి అంశాలపైన, వాగ్గేయకారుల జీవిత విశేషాలపైన రాజారావు పలుచోట్ల ఉపన్యాసాలు కూడా ఇచ్చారు. ఎన్నోచోట్ల పరిశోధనా పత్రాలు సమర్పించారు.

**సభానిర్వహకునిగా...**

కాకినాడలోని ఎంతో ప్రాచీనమైన శ్రీరామ సమాజంకు, సంగీత విద్వత్ సభకు సహాయకార్యదర్శిగా సంగీత సేవ చేసారు రాజారావు. ప్రస్తుతం శ్రీరామ సమాజం అధ్యక్షునిగా ఉన్నారు.

షష్టిపూర్తి జరుపుకొంటున్న ఆకొండికి గానకళ అభినందనలు అందిస్తూ, మరెన్నో సంవత్సరాలు సంగీత సేవ చేసే అదృష్టాన్ని వారికి కలిగించాలని అనాద స్వరూపుడైన పరమేశ్వరుని వేడుకొంటోంది 'గానకళ'.

**– సంపాదకుడు**

# పండిత, పామరుల చెవులూరించిన వయోలిన్ విద్వాంసుడు, ఆదర్శగురువు 'సంగీతానంద' శ్రీ నేతి శ్రీరామశర్మ



యనమండ్ర వెంకట కృష్ణయ్య,
హైదరాబాద్.

శ్రీ నేతి శ్రీరామశర్మ కళలకు కాణాచియైన తెనాలికి దగ్గరలో వల్లభాపురం గ్రామమునందలి నూతక్కిలో 1928 నవంబర్ 14వ తేదీన సంగీత కుటుంబములో 'హరికథా కేసరి' 'హరికథా ప్రవీణ' శ్రీ నేతి లక్ష్మీనారాయణ భాగవతులు, శ్రీమతి సీతారామమ్మ దంపతుల పుణ్యఫలంగా జన్మించారు. తండ్రి నేతి లక్ష్మీనారాయణ భాగవతార్ స్మార్తం, వేదపఠనంతో పాటుగా 'గాయక సార్వభౌమ' శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి వద్ద సంగీతమును అభ్యసించిన మహనీయమూర్తి. అమ్మమ్మగారి ఇంట జన్మించిన శ్రీరామశర్మ బాల్యం వీరి స్వగ్రామమైన నూతక్కిలోనే గడిచింది. అయితే పిల్లల చదువు నిమిత్తం వీరి కుటుంబము విజయవాడ పట్టణమునకు తరలివచ్చి అక్కడ స్థిరపడింది.

అలనాటి ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, నేతి శ్రీరామశర్మ సహాధ్యాయులు. అప్పటికే సంగీత కచేరీలలో తన సంగీత పాటవాన్ని శ్రీ బాలమురళీకృష్ణ ప్రదర్శిస్తూ ప్రపంచాన్ని ఆకర్షిస్తూ ఉండేవారు. కానీ, శ్రీరామశర్మకు స్నేహం వ్యసనంగా పరిణమించి చదువుకు దూరంగా చేసింది. పాఠశాల ఎగగొట్టి మిత్రులతో తిరగడం, కాలక్షేపం చేయడం వంటివి అలవాటైపోయింది. తండ్రి మందలించినా ఫలితం లేకపోయింది. దాంతో ఆరవ తరగతిలోనే శ్రీరామశర్మ చదువు ఆగిపోయింది. 'ఎలా బ్రతుకుతావురా' అని తండ్రికోపంగా అడిగితే ప్రశ్నకు తడుముకోకుండా 'సంగీతం పాఠాలు' చెప్పుకొని బ్రతుకుతా అని ఠకీమని సమాధానము చెప్పారు శ్రీరామశర్మ. సరే కదా అని పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి వద్ద సంగీతాభ్యాసానికి తండ్రి కుదిర్చారు. కానీ అక్కడా అదే తంతు – ఒకరోజు పాఠానికి వెడితే రెండు రోజులు ఎగ్గొట్టడం. ఎంతోమందికి

సంగీత విద్యాదానం చేసిన పారుపల్లి వారు తమ శిష్యులందరికీ గాత్రంతో పాటు వాయులీనము కూడా నేర్పేవారు. ఒకవేళ గొంతు మూగదైపోతే, శిష్యులకు వయోలిన్ జీవనోపాధి నిస్తుంది అని పారుపల్లి వారి ముందుచూపు. శ్రీరామశర్మకు కూడా వయోలిన్ పాఠాలు మొదలుపెట్టారు. అంతే అప్పటిదాకా పాఠాలు పట్టించుకోకుండా తిరిగిన శ్రీరామశర్మ సంగీత ప్రక్రియకు దాసోహమయ్యి వయోలిన్ గాంధర్వానికి మంత్రముగ్ధులై అభ్యసించడం ఆరంభించారు. గురుకుల సంప్రదాయములో పారుపల్లి వారి ఇంట నిత్యం ఎందరో శిష్యులు బసచేసి సంగీతం నేర్చుకుంటూ ఉండేవారు. అన్న పానీయములు పట్టించుకోకుండా రోజంతా శిష్యులకు విద్యాదానం చేసేవారు ఆయన. వారి శిక్షణలో శ్రీరామశర్మ కూడా ఒక సంగీత జ్ఞానిగా అభివృద్ధి చెందారు. తదనంతరం వీరు కొంతకాలము శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి వద్ద కూడా సంగీతం అభ్యసించారు.

1947లో వివాహమై శ్రీమతి కామేశ్వరి వీరి జీవితంలోకి వచ్చాక 'స్వరాల శర్మ' ఇంట వరాల పంట పండింది. అప్పటివరకు కొద్దిమందికి సంగీత పాఠాలు చెపుతూ సంగీత కచేరీలలో పాల్గొంటూ వస్తున్న శ్రీరామశర్మకు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ చొరవతో 1958లో హైదరాబాదు ఆకాశవాణిలో స్టాఫ్ ఆర్టిస్టుగాఉద్యోగం వచ్చింది. అప్పటి రేడియో స్టేషన్ డైరెక్టరుతో పిచ్చాపాటి మాటల్లో వయోలిన్ పోస్ట్ ఖాళీగా ఉందని తెలుసుకున్న శ్రీ బాలమురళీకృష్ణ ఆ పోస్ట్ కు శ్రీరామశర్మ పేరును సూచించటం, వారము తిరగకుండానే పోస్టింగ్ ఉత్తర్వులు శర్మగారికి అందుకొని, ఉద్యోగంలో చేరి కుటుంబాన్ని హైదరాబాదుకు తరలించటం జరిగింది. నాటి నుండి సంగీత ప్రపంచంలో శ్రీరామశర్మ జైత్రయాత్ర ప్రారంభమైనది. సర్వశ్రీ టి. ఆర్. మహాలింగం, ఎస్. రామనాథన్, డి. కె. పట్టమ్మాళ్, డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, నేదునూరి కృష్ణమూర్తి, శ్రీరంగం గోపాలరత్నం, నూకల చిన సత్యనారాయణ, టి. టి. సీత, మాలతీ పద్మనాభరావు, యు. శ్రీనివాస్ (మాండలిన్) వంటి ఎంతోమంది ప్రముఖ సంగీత విద్వాంసులకు కచేరీలలో ఆకాశవాణి నిలయ విద్వాంసుడిగా తమ వయోలిన్ సహకారాన్ని అందించి ఆకాశవాణిలో వన్నెకెక్కారు. ఆకాశవాణిలో వయోలిన్ నిలయ విద్వాంసులు అయినప్పటికీ,ఆయన 'గాత్రం' కూడా అంతే ఘనమైనది, విశిష్టమైనదన్న సంగతి చాలామందికి తెలియదు.

వీరు ఆకాశవాణి జాతీయ సమ్మేళనములలో తమ ప్రతిభను ప్రదర్శించుటతో పాటు దేశములోని అన్ని ప్రతిష్ఠాత్మకమైన సంగీత సభల కచేరీలలో ప్రదర్శనలిచ్చారు.

తనతోపాటు సహాధ్యాయి అయిన మునునూరి వెంకట రమణమూర్తితో కలసి అనేక సభలలో గాత్రయుగళ కచేరీలు చేసి పేరుప్రఖ్యాతులు

గడించారు.

సంగీతంలో కొద్దో గొప్పో జ్ఞానం ఉండి, పాఠాలు నేర్పించి ధనము గడిస్తున్నటువంటి రోజులలో ఆ సంగీతం పట్ల గౌరవంతోను, తమ గురువుగారి బోధనా పద్ధతిని స్మరించుకుంటూ సంగీత విద్యను కేవలము నామమాత్రపు రుసుముకే బోధించేవారు శ్రీరామశర్మ. గాత్ర సౌలభ్యం ఉండి కుటుంబ పరిస్థితులు బాగాలేని విద్యార్థులకు ఉచితంగా పాఠాలు నేర్పటమే కాకుండా బీద విద్యార్థులకు, అర్హులకు గుప్తదానాలు చేసిన మహనీయులు, దయార్ద్ర మనస్కులు కూడా వీరు. స్వర జ్ఞానాన్ని, గమకాలను, రాగాలను అతి సులభంగా గ్రహించే వీలుగా సరళమైన పద్ధతిలో బోధించడం శర్మగారి ప్రత్యేకత. వాక్చాతుర్యంతో, చమత్కారంతో అందరినీ ఆకట్టుకునే వ్యక్తియని, మంచికి మారుపేరుగా నిలిచిన మహామనిషి అని డాక్టర్ బాలమురళీకృష్ణ గారు కొనియాడేవారు.

సర్వశ్రీ లాల్గుడి జి. జయరామన్, ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్, డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎన్. రమణి, శ్రీరంగం గోపాలరత్నం వంటి వారి సంగీతాన్ని వీరు ఎక్కువగా అభిమానించేవారు. గతకాలపు సుస్వరానికీ, సంగీత కళావైభవానికీ ఆనవాళ్ళుగా నిలిచిన అతికొద్దిమంది విద్వాంసులలో వీరు ఒకరు అనడంలో సందేహము లేదు. వీరు ఎన్నో వాయులీన సోలో కచేరీలతో పాటు, సుప్రసిద్ధ వాయులీన విద్వాంసులు మారెళ్ల కేశవరావు గారి వయోలిన్ సోలో ప్రోగ్రామ్స్ కి చక్కని సహకారం అందించడంతోపాటు, క్లిష్టమైన రాగం తానం పల్లవి పాడే సుసర్ల శివరాం గారికే కాకుండా, ఫ్లూట్ విద్వాంసులు టి. ఆర్. మహాలింగం గారికి కూడాకూడా వయోలిన్ పై సమర్ధవంతంగా సహకారం అందించారు.

**శ్రీరామశర్మ సంగీత ప్రయాణంలో కొన్ని ముఖ్య ఘట్టములు :**

సుమారు 1970 సంవత్సరము ప్రాంతములో హైదరాబాద్ రవీంద్రభారతి లో రేడియో సంగీత సమ్మేళనం కార్యక్రమములు జరుగుతున్న రోజులు అవి. ప్రముఖ వేణు విద్వాంసులు శ్రీ టి. ఆర్. మహాలింగం గారు వేణు వాద్యములో మేరు పర్వతం లాంటివారు. వారిని సన్నిహితులు 'మాలి' అని పిలుస్తూ ఉండేవారు. మహాలింగం గారి కచేరీ కూడా ఏర్పాటయింది. మృదంగ వాద్యంలో దిగ్గజంలాంటి పాలఘాట్ మణి అయ్యర్ గారు మృదంగ సహకారం. కచేరీ ప్రారంభ సమయానికి అకస్మాత్తుగా వయోలిన్ విద్వాంసురాలు అస్వస్థతకు గురై రాని సమయంలో కార్యక్రమ నిర్వహణ బాధ్యతలో ఉన్న శ్రీ ఎన్. ఎస్. శ్రీనివాసన్ కంగారులో ఉన్న సమయములో శ్రీ శ్రీరామశర్మ ముందుకువచ్చి వయోలిన్ సహకారాన్ని అందచేసి ఆ రోజు కార్యక్రమాన్ని గట్టెకించారు. శర్మగారు అందించిన వయోలిన్ సహకారాన్ని 'మాలి' గారు ఎంతగానో మెచ్చుకున్నారట.

ఇంకొక పర్యాయం హైదరాబాదులోనే శ్రీ ఎస్.

బాలచందర్ వీణ కచేరీ ఏర్పాటు అయ్యింది. వీణా వాద్యంలో వారికి వారే సాటి. ఆనాటి కచేరీకి తాళం వెయ్యటానికి శ్రీరామశర్మ గారిని నియోగించారు. ఆ రోజుల్లో వాద్య సంగీత కచేరీలకు సాధారణముగా ఒకరు ప్రత్యేకముగా తాళం వేసేవారు. కచేరీ అయ్యాక బాలచందర్ గారు శర్మగారి లయ జ్ఞానం చాలా అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారట. శ్రీ బి.ఆర్. సి. అయ్యంగార్ సంగీత గాత్ర విద్వాంసులు మరియు 'హిందూ' పత్రికలో సంగీత విశ్లేషకులు, విమర్శకులు కూడా. వారి కచేరీలకు కూడా శ్రీరామశర్మ గారు ముఖ్యముగా దక్షిణ దేశంలో అనేక ప్రాంతములలో వాయులీన సహకారాన్ని అందించారు. 'అత్యంత ఆప్తులు, స్నేహశీలి, సున్నితమైన హాస్యంతో గంటల కొద్దీ నవ్వించగల శక్తి శ్రీరామశర్మ గారికి ఉంది' అని శ్రీ అయ్యర్ అంటూ ఉండేవారట.

శ్రీ ఎన్. ఎస్. శ్రీనివాసన్ వేణు విద్వాంసులు, 'మాలి గారి' శిష్యులు, ఆకాశవాణి హైదరాబాద్ నిలయంలో సంగీత దర్శకులు, పర్యవేక్షకులు. వీరికి సంగీత విద్వాంసులంటే ఎనలేని ప్రేమ. శ్రీ శ్రీనివాసన్ ఒకసారి మద్రాసులో తమ వేణు వాద్య కచేరికి శ్రీరామశర్మ గారిని వయోలిన్ సహకారానికి తీసుకువెళ్లారు. అప్పుడు మద్రాసులో ఉన్న శ్రీనివాసన్ గారి మిత్రులు వీణ చిట్టిబాబు "ఇంత మంది వయోలిన్ విద్వాంసులు మద్రాసులో ఉన్నారు కదా! హైదరాబాదు నుండి తీసుకు రావడమేమిటి" అన్నారుట. అప్పుడు శ్రీనివాసన్ "శ్రీరామశర్మ గారి వయోలిన్ వాద్య మత్తులో పడిపోయాను. ఇంకెవరు వాయించినా నాకు సౌకర్యంగా ఉండదు. ఆయనే వాయించాలి" అని జవాబు చెప్పారుట.

శ్రీ లాల్గుడి జి. జయరామన్ శ్రీరామశర్మ ఆకాశవాణిలో వాయించిన ఒక అష్టపది విని ప్రత్యేకముగా శర్మగారిని అభినందించారు.

ఎక్కువగా చదువుకోక పోయినా, శ్రీరామశర్మ సంగీతం మాష్టారుగా పొందిన గుర్తింపు, గౌరవం అసాధారణమైనది. ప్రముఖ విశ్వవిద్యాలయాల, సంగీత కళాశాలలకు వీరు పరిశీలకుడిగా నియమింపబడ్డారు. వయోలిన్ కన్నా, గాత్రం కన్నా వీరు ఎక్కువగా ప్రేమించేది బోధనా వృత్తిని. తమ గురువులు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారిలా బోధన పట్ల అంకితభావంతో నిమగ్నమైన గొప్ప గురువు శ్రీరామ శర్మ. వీరి వద్ద శిక్షణ పొంది ఆకాశవాణి పోటీలలో అవార్డులు, బహుమతులు అందుకున్న యువతీయువకులు, శిష్యగణం ఎందరో ఉన్నారు. ప్రఖ్యాత విదుషీమణి శ్రీమతి బి. ఇందిరా కామేశ్వరరావు, శ్రీమతులు వేదవతి ప్రభాకర్, నృత్య చూడామణి శోభానాయుడు, పద్మశ్రీ డాక్టర్ శోభారాజు, డాక్టర్ వై. రమాప్రభ, కె. శేషుబాయి, చిద్రూపలక్ష్మి, చంద్రభాను, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, మహాలక్ష్మి, స్వప్న, శ్వేతా ప్రసాద్, అంజనా సుధాకర్, డాక్టర్ కుప్పా శారద, ప్రత్యూష హరి, కామేశ్వరి, నిర్మల, కస్తూరి, శృతి, లావణ్య (USA), అలివేలు; శ్రీయుతులు చంద్రశేఖర్, పలకా శ్రీనివాస్

(USA), పి. రమేష్, ఆదిత్య, రవి గణేష్, సినీ నేపథ్య గాయకులు నేమాని పార్థసారథి, నిహాల్, వినయ్ రాహుల్ తదితరులు శ్రీరామశర్మ శిష్యగణమే.

అపారమైన శిష్య సంపద కలిగిన శ్రీరామశర్మ గారికి 2000 సంవత్సరములో హైదరాబాదు భాగ్యనగరంలో పుష్పగిరి పీఠాధిపతులైన శ్రీ శ్రీ శ్రీ నృసింహ భారతీస్వామి వారి దివ్య ఆశీస్సులతో, సంగీత శ్రేష్ఠులైన సర్వశ్రీ అన్నవరపు రామస్వామి, నూకల చిన సత్యనారాయణ, ఎల్లా వెంకటేశ్వరరావు వంటి ప్రముఖుల సమక్షంలో డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి ఆధ్వర్యంలో శిష్య ప్రశిష్యులు చేసిన విశిష్టమైన సువర్ణఘంటా కంకణ ప్రదాన – కనకాభిషేక మహోత్సవము మరియు 'సంగీతానంద' బిరుదు ప్రదానము చరిత్రపుటల్లో ఒక మైలురాయిగా నిలిచిపోయింది.



బహుశా భాగ్యనగరంలో ఇంతకుముందు ఏ గురువులకు శిష్యులు ఇటువంటి ఘనసత్కారం జరుపలేదనటం అతిశయోక్తిగాదు.

శ్రీరామశర్మ సహాధ్యాయి మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారు శ్రీరామశర్మ గురించి ప్రస్తావిస్తూ "విశిష్టమైన వ్యక్తిత్వం గలవాడని, 60 సంవత్సరములుగా మేము కలసిమెలసి మసలుకొనుచున్నామని; శ్రీరామశర్మకి పెద్దల యందు గౌరవము, మంచిని గ్రహించుట, నిష్కళంకమైన స్నేహభావం, సహనము, తృప్తి, విలక్షణమైన మనుగడ కలిగి అందరికీ సంతోషం కల్గించుచూ ఆనందమైన జీవనము గడుపుట వంటి సలక్షణములు ఇతనిని వరించినవని; జంతగాత్రములలో ఆరితేరినవాడని, మంచి గురువుగా అనేకమందికి విద్యాభిక్షను అందిస్తున్నవాడని; ఆకాశవాణిలో మచ్చలేని నిలయ విద్వాంసునిగా పేరు గడించినవాడని, శర్మతో గడుపు సమయం తనకెంతో హాయిని, ప్రశాంతతను, మనోల్లాసమును కలిగించేదని; అహంకారము లేదని, ఇతరులను నొప్పించేవాడు కాదని, చిరునగవు మోముతో, చమత్కారముతో మితభాషణము చేసేవాడని; మంచికి మారుపేరుగా నిలిచిన మహామనీషి అని' కొనియాడారు.

సంగీత కళానిధి' శ్రీ నేదునూరి కృష్ణమూర్తి ఒకానొక సందర్భములో శ్రీరామశర్మ గారి గురించి ప్రస్తావిస్తూ "పంచుకొన్నకొద్దీ పెరిగే ఆస్తులు విద్య, ఆనందం. నిత్యనూతనోత్సాహముతో తానుంటూ తన పరిసరాన్ని కూడా ఉత్సాహ, చైతన్యాలతో గుబాళింప చేయగలిగిన సరసహృదయుడని; ఉద్యోగ విరమణానంతరం కూడా నిర్విరామంగా సంగీత వ్యాసంగంతో పదిమందికి సంగీత జ్ఞానాన్ని పంచిపెడుతూ ఒక ఉత్తమ గురుపీఠంగా గౌరవాదులు పొందుతున్న ధన్యుడు శ్రీరామశర్మ"

అని అభివర్ణించారు.

'మహామహోపాధ్యాయ' శ్రీ నూకల చిన సత్యనారాయణ "శ్రీరామశర్మ గొప్ప సంగీత విద్వాంసుడని, సంప్రదాయబద్ధమైన శైలి, మంచి గాత్రం, మధురమైన పలుకుతోపాటు మంచి గాత్ర విద్వాంసుడని; వీరి పాట నేతి మిఠాయి వలే ఉండునని; వయోలిన్ సహకారం అనేక దశాబ్దాలు కొన్ని వందల మందికి ఎన్నో సభలలో, ప్రదేశములలో అందించి రసికుల మన్ననలు పొందిన శ్రీరామశర్మ ఆదర్శప్రాయమైన సద్గురువని; వందలాది శిష్యులకు బోధన చేసి, మంచి విద్వాంసులుగా రూపొందిన మహామనీషియని; తన గృహం ఒక సంగీత క్షేత్రముగా చేసుకొని సంగీత వ్యవసాయాన్ని చేసి దివ్యమైన సంగీత పంటను పండించి సంగీత భోజనాన్ని సంగీత రసికులకు అందించిన సహృదయుడని;ఆప్యాయంగా, మధురంగా మాట్లాడుతాడని; నేతివారి గృహం "ఇందిరా శారదానిలయమని" కొనియాడారు.

శ్రీరామశర్మ శిష్యగణంలోని నేమాని పార్ధసారధి గురువుల గురించి ప్రస్తావిస్తూ "కర్ణాటక సంగీతానికి జీవితాన్ని పూర్తిగా అంకితం చేసిన మహానుభావులని; పారుపల్లి వారి శిష్యునిగా శ్రీ బాలమురళి, శ్రీ అన్నవరపు రామస్వామి వంటి సంగీత ఘనాపాఠీల సమకాలీకునిగా వారు సంగీతానికి చేసిన సేవలు అజరామరమని, అనన్య సామాన్యమనీ; తన దగ్గర ఉన్న సంగీత కళానిధిని భావితరములవారికి అందించాలన్న సదుద్దేశ్యముతో వందలాది మంది శిష్యులకు కొన్ని దశాబ్దములపాటు వారు చేసిన విద్యాదానం మరువలేనిదని; అలా వారి దగ్గర శిష్యరికం చేసిన వారిలో తాను కూడా ఉండటం తన పూర్వజన్మ సుకృతమని; 'సద్గురువు' అనే పదానికి అచ్చమైన నిదర్శనం శ్రీ శర్మగారని; పెద్ద విద్వాంసులకు వాయిద్య సహకారం అందిస్తూ ఎంత ఆనందించేవారో .. గీతాలు పాడుతున్న ఒక చిన్నపిల్లవానికి వాయించడం కూడా అంతే విధముగా ఆస్వాదించేవారని, అది నేతివారి సంస్కారమని" సగర్వంగా తెలియచేసారు. అంతే కాకుండా 1992 సంవత్సరంలో ఆకాశవాణిలో లలిత సంగీతంలో తనకు జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి రావటానికి, మరెన్నో రకాలుగా గుర్తింపు పొందటానికి ఆ మహానుభావుడే కారణమనియు; శిష్యులు యువవాణి సంగీత కార్యక్రములలో పాల్గొనటానికి, ఇతర సంగీత పోటీలకు వెళ్ళటానికి గురువుగారే స్వయముగా దరఖాస్తులు నింపి, వారి మోటారు సైకిల్ మీద తీసుకెళ్లే మహోన్నత వ్యక్తిత్వం గురువుల సొంతమని; ఇవాళ తాను సినీ సంగీత పరిశ్రమలో ఒక నేపథ్య గాయకుడిగా అందరి మన్ననలు పొందడానికి గురుదేవుల ఆశీస్సులు కారణమని తలచుకున్నారు.

శర్మగారి సీనియర్ శిష్యురాలు, ఆంధ్ర మహిళా సభ ఫైన్ ఆర్ట్స్,చైర్ పర్సన్ (హైదరాబాద్) డాక్టర్ వై. రమాప్రభ తమ గురువులను తలచుకుంటూ "పారుపల్లి వారి ఆశయాలను నూటికి నూరుపాళ్ళు అమలుపరచి సంగీతాన్ని ఆనందింపచేస్తూ బోధన చేసిన సద్గురువులని; పిళ్ళారి గీతం పాడినా,

రామదాసు కీర్తన పాడినా నవ్వుతూ శిష్యులకు వారే వయోలిన్ సహకారాన్ని అందించిన మహనీయులని, ఈ విషయాన్నీ జ్ఞాపకం చేసుకుంటే ఎవరికైనా కళ్ళు చెమర్చక మానవని" గుర్తుచేసుకొన్నారు. గురువుగారిలో అద్భుతమైన గుణము ఒకటుందని, ఎవరైనా పెద్దలు గురువుల ఇంటికి వచ్చినప్పుడు ఆ సమయంలో పాఠం నేర్చుకుంటున్న శిష్యగణాన్ని పరిచయము చేస్తుంటే శిష్యులము మహాద్భాగ్యంగా భావించే వారమని; సభా నిర్వాకులు గురువుల ఇంటికి వచ్చినప్పుడు శిష్యులను పరిచయం చేసి వీళ్ళు చక్కగా పాడతారు ముందు ఒక గంట అవకాశం ఇచ్చి చూడమనేవారని, ఇటువంటి విశాలహృదయం గల గురువులు దొరుకుట చాలా అరుదు మరియు మా అదృష్టమని కూడా అంటారు. మా గురువులు వేసిన ఆ బీజాలే మొలకెత్తి,వృక్షాలై విస్తరించినాయని,గురువుల ఆసీస్సులు మాకు ఎల్లయెడల ఉండాలని ఆశిస్తున్నామని అన్నారు.

దేశమునలుమూలలోనిపలుసంగీతసభలవారు శ్రీరామశర్మ గారిని ఆహ్వానించారు మరియు ఘన సన్మానాలు, సత్కారాలు చేసి ఆదరించారు. వారిని సన్మానించిన కొన్ని ప్రతిష్ఠాత్మకమైన సభలు, సంస్థలు -- 1970 లో కలకత్తా ఆంధ్ర సంఘం, కలకత్తా; కళారాజ్యం (రిజి.), హైదరాబాదు; శ్రీ తూము నరసింహదాసు ట్రస్ట్, హైదరాబాదు; శ్రీ త్యాగరాయ గానసభ, హైదరాబాదు; విజ్ఞాన సమితి, హైదరాబాదు; కిన్నెర ఆర్ట్స్, హైదరాబాద్; కూచిపూడి ఆర్ట్స్ అకాడెమి ; వైష్ణవి అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్; 2007 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే 'ప్రతిభా రాజీవ్ పురస్కారం'; 2010 సంవత్సరం లో 'శ్రీ కృష్ణమాచార్య కళాపీఠం' , విజయవాడ; 2010 లో విశాఖ మ్యూజిక్ అకాడెమి వారిచే 'ద్వారం వెంకటస్వామి నాయుడు' గారి స్మారక పురస్కారం మొదలైనవి.

తమ గురువులు శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు పేరిట 1997లో సంస్థను స్థాపించి జీవిత చరమాంకం వరకు ప్రతీ సంవత్సరం కచేరీలు నిర్వహించి ఎంతోమంది శిష్యులకు అందులో పాల్గొనే అవకాశం కల్పించారు. హైదరాబాదు మహానగరంలో ఏ సంగీత కళాకారుడైన శ్రీరామశర్మ మాస్టారు గారి శిష్యులో, ప్రశిష్యులో అయిఉంటారనటంలో అతిశయోక్తిలేదు.

సుమారు మూడు దశాబ్దములకు పైగా హైదరాబాదు ఆకాశవాణిలో నిలయ విద్వాంసునిగా సేవలందించి, 1988లో సీనియర్ నిలయ విద్వాంసునిగా పదవీవిరమణ చేసి, స్థానికంగా స్థిరనివాసం ఏర్పరుచుకుని ఆరుగురు సంతానానికి వివాహములు చేసి జీవితంలో స్థిరపడి, సంగీతమే తన ఊపిరిగా, జీవన పరమార్ధంగా, సర్వస్వముగా భావించి జీవన ప్రయాణం చేసిఎంతోమంది శిష్యగణాన్ని తయారుచేసి వారిని ఉత్తములుగా వృద్ధిలోకి తీసుకువచ్చి తరించిన ధన్యజీవి 'సంగీతానంద' శ్రీ నేతి శ్రీరామశర్మ గారు వైశాఖ శుద్ధ ఏకాదశి పర్వదినాన (తేదీ: మే 2, 2012) శ్రీరామసాయుజ్యానికి చేరి సంగీతాభిమానులందరి మనస్సులలో 'చిరస్మరణీయుడు' గా నిలిచారు.

## నృత్యనాటక (యక్షగాన ప్రక్రియ) ప్రయోగ తత్త్వ దర్శనాచార్యులు

# శ్రీ మేలట్టూరు వెంకట రామ శాస్త్రి వర్యులు

## (1743 నుండి 1809 వరకు)

– వక్కలంక వెంకట కృష్ణారావు

**"దేవానాం ఇదమామనంతి మునయః కాంతం క్రతుం చాక్షుషమ్।**
**రుద్రేణేదముమాకృత వ్యతికరే స్వాంగే విభక్తం ద్విధా।**
**త్రైగుణ్యోద్భవమత్ర లోకచరితం నానారసం దృశ్యతే।**
**నాట్యం భిన్నరుచేః జనస్య బహుధాప్యేకం సమారాధనమ్"॥**

(కాలిదాస విరచిత "మాలవికాగ్నిమిత్రమ్ " I : 4)

"మునులు నాట్యాన్ని దేవతలని ప్రసన్నం చేసే మనోహరమైన చాక్షుషక్రతువు (నయనానందకర యజ్ఞం లేక SPECTACULAR SACRIFICE)గా ప్రశంసిస్తారు. అర్ధనారీశ్వరుడైన శంకర మహదేవుడు తనలోనే రెండురూపాలైన రుద్రుడు–ఉమల ద్వారా, తాండవమూ–లాస్యమూగా నాట్యక్రతువుని ప్రదర్శిస్తున్నాడు. సత్త్వరజస్తమో గుణాలనుంచి పుడుతున్న సర్వరసభరితమైన లోకం యొక్క వ్యాపార–వ్యవహార రూపమైన చరితం ఈ నాట్యకళ ద్వారా వ్యక్తం చేయబడి దృశ్యమానం అవుతోంది. విభిన్న అభిరుచులు కలిగిన రసజ్ఞమానవులలో నాట్యక్రతు ప్రదర్శన ఏకైకమూలం నుంచి ఆవిర్భవించి అనేకవిధాలైన రసమయ భావాలని ఆవిష్కరింపచేస్తోంది".

ఇటువంటి నయనానందకరమైన నాట్యక్రతువుని నాట్యపరబ్రహ్మస్వరూపుడైన నటరాజస్వామిగా ఉపాసించిన నాట్యోపాసనాపరమాచార్యులైన మహానుభావులు శ్రీ మేలట్టూరు వెంకటరామశాస్త్రిగారు. వారు నాకు లభించిన ఆధారాలని అనుసరించి 1743వ సంవత్సరంలో తమిళదేశంలోని, తంజావూరుకి సమీపంలోవున్న మేలట్టూరు గ్రామంలో జన్మించేరు. వారి తండ్రిగారి పేరు గోపాలకృష్ణశాస్త్రి గారు. వారిది "శ్రీవత్స" గోత్రం. వారికుటుంబాల వారందరూ కొన్ని తరాల క్రితమే ఆంధ్రదేశంలోని వెలనాటి బ్రాహ్మణ కుటుంబశాఖ నుండి నాయకరాజులు, మరాఠారాజుల పరిపాలన కాలంలో తంజావూరు రాజ్యసంస్థాన పండిత–కళాకారులుగా వలస వెళ్ళిపోయేరు. ఆ కాలంలో సంగీత–సాహిత్య–నాట్య శాస్త్రాలలో మహా పండితులుగా మన్ననలందుకుంటున్న మేలట్టూరు వీరభద్రయ్యగారి ప్రముఖ శిష్యులైన మేలట్టూరు లక్ష్మణయ్యగారు వెంకటరామశాస్త్రిగారికి గురువుగారు. (శాస్త్రివర్యులు వారి నృత్యనాటక పరిచయ ప్రస్తావనలలో ఈ విధంగా విశదంచేసేరు:— "శ్రీవత్సగోత్ర తిలకులౌ లక్ష్మణార్యుల కృపవల్ల గోపాలకృష్ణార్య కుమారుడైనట్టి వేంకటరాముడు విశదంబుగనీ .... ).

వెంకటరామశాస్త్రిగారు ముందుగా తండ్రిగారివద్ద వేదవిద్యని పూర్తిగా నేర్చుకున్నారు. ఆ తరవాత తండ్రిగారివద్దే శాస్త్రవిద్యని, ఇతిహాస పురాణాలని, ఉపనిషత్తులని కూలంకషంగా నేర్చుకున్నారు. ఆ తరవాత మేలట్టూరు లక్ష్మణార్యులవద్ద కావ్యాలు, నాటకాలు, అలంకారశాస్త్రం, సంగీతం, నాట్యం క్షుణ్ణంగా అభ్యసించేరు. సంస్కృతం, తెలుగు భాషలలో అపారపాండిత్యం స్వంతం చేసుకున్నారు.

వెంకటరామశాస్త్రిగారు శ్రీనృసింహస్వామివారికి పరమభక్తులేకాక, శ్రీనరహరి మహామంత్రోపాసనా

దీక్షితులు కూడాను! "శ్రీనృసింహ వరప్రసాదప్రాప్తి" లేనివారికి "శ్రీమద్భాగవత మహాపురాణమ్"లోని "ప్రహ్లాదచరిత్రం"వంటి భాగవతఘట్టాలు సంగీత నాటకాలుగా భక్తిశక్తి దీప్తితో రచించగలగడం అసాధ్యం అని సంప్రదాయజ్ఞుల ఇంగితం కదా!

శాస్త్రిగారు సంగీతరూపకాలుగా వున్న యక్షగాన ప్రక్రియగల 12 నృత్యనాటకాలు రచించేరు. వాటిలో 11 నృత్య నాటకాలు వారి రచనలుగానే సప్రమాణంగా విమర్శకులచేత నిర్ణయించబడ్డాయి. వారి పదకొండు రచనలని ఈ దిగువ పొందుపరచడం జరిగింది:

(1) మార్కండేయ నాటకము.

(2) హరిశ్చంద్ర నాటకము.

(3) రుక్మాంగద.

(4) ధ్రువ చరిత్రము.

(5) ఉషా పరిణయము.

(6) సీతా పరిణయము.

(7) రుక్మిణీ కల్యాణము.

(8) కంసవధ నాటకము.

(9) హరిహర లీలా విలాస నాటకము.

(10) ప్రహ్లాద చరితం.

(11) సతీసావిత్రి నాటకము.

పై నృత్యనాటకాలన్నీ మేలట్టూరుగ్రామంలో వేంచేసివున్నప్రధానదైవతం అయిన "వరదరాజస్వామి" పెరుమాళ్ళు వారికి అంకితం చేయబడ్డాయి. భరతముని "నాట్యశాస్త్రం"లో ప్రస్తావనచేసిన ఆదర్శాలకి, నిర్వచనాలకి అనుగుణంగా శాస్త్రిగారి నృత్యనాటక రచనలు నిర్మించబడ్డాయి. అయితే శాస్త్రిగారికాలంనాటికి ఆయన సమకాలీనసమాజంలో, తంజావూరును ఏలిన నాయకరాజులు, మరాఠా పరిపాలకులు యొక్క పాలనావ్యవస్థ వలన ఆనాటి ప్రజాజీవితం ప్రభావితం అయిన లక్షణాలని వారు తమ నాటకాలలో పొందుపరచేరు. ఆ విధంగా చేస్తూనే, భాగవత భక్తిసంప్రదాయ పరమాదర్శం యొక్క ఆవశ్యకతని తమ నృత్యనాటకాల ద్వారా ప్రజలకి చేక్కని సందేశరూపంలో ఆయన అద్భుతంగా అందించేరు.

వారి తెలుగు నృత్యనాటకాలలో సంస్కృత వృత్తచ్ఛందస్సులతో బాటు, తెలుగు ఛందస్సులోని జాతులు, ఉపజాతులు, వచనాలు, చూర్ణికలు, దండకాలు వంటి ప్రక్రియలని యథోచితంగా వాడేరు. శార్దూలం, మత్తేభం, ఉత్పలమాల, చంపకమాల వంటి వృత్తాలని సమయోచితంగా ఉపయోగించేరు. కందపద్యాలు, సీసపద్యాలు, తేటగీతులు, ఆటవెలదులు, ద్విపదలు మొదలైన అచ్చతెలుగు ఛందస్సులని విరివిగా ఉపయోగించేరు.

ఇంక సంగీత విభాగంలో పరిశీలిస్తే, అత్యంత ప్రజాదరణని పొందిన రక్తిరాగాలని ప్రధానంగా ఉపయోగించేరు. అవసరమైనచోట అపూర్వరాగాలని కూడా వారు అదే ఆదరణభావంతో ఉపయోగించేరు. ఘరజు, ఆహిరి, ఘంటా, మాంజి, గౌళిపంతు వంటి రాగాలాని సందర్భానుసారంగా వాడేరు. అలాగే నాదనామక్రియ, అఠానా, పంతువరాళి, పున్నాగవరాళి, ముఖారి, భైరవి, పూర్వికల్యాణి, వరాళి, కాపీ, ఆనందభైరవి, యదుకులకాంభోజి, ఖమాసు, నీలాంబరి, ఝంఝూటీ మొదలైన ఆ రోజులలో జనాదరణకలిగిన రాగాలని సందర్భశుద్ధితో వారు ఉపయోగించేరు. ఎక్కువగా చాపు, ఆది తాళాలని ఉపయోగించినా, అవసరాన్నిబట్టి కొన్ని సందర్భాలలో రూపకతాళం, ఝంపతాళం కూడా శాస్త్రిగారు వాడేరు.

ఇంక నృత్యనాటకాలలోని సంగీత ప్రక్రియాపరమైన రచనల విషయానికివస్తే, నృత్యనాటకాలలో వివిధ దరువులని వినియోగించేరు. ఆయా సందర్భాలని అనుసరించి ప్రవేశదరువులు, సంవాద దరువులు, ఉత్తర–ప్రత్యుత్తరదరువులు, స్వగత దరువులు, వర్ణన దరువులు, ప్రలాప దరువులు, ఏలా పదాంశాలు మొదలైన భరతముని నాట్యశాస్త్రంలో ప్రస్తావించబడిన అనేకానేక నాటకరంగ సంప్రదాయసంబంధమైన ప్రక్రియలని సన్నివేశానుకూలంగా శాస్త్రివర్యులు వినియోగించేరు. ఒక ప్రవేశదరువులో ప్రాదేశికమైన "చిందు" అనే జానపదప్రక్రియ యొక్క ప్రయోగంకూడా వుండడం గమనార్హం.

మూల విషయాన్నిబట్టే కాక, ఆదర్శప్రాయమైన అపూర్వనిర్మాణ ఔత్కృష్ట్యం వలనకూడా "ప్రహ్లాద చరితం" సర్వశోభావిలక్షణయుతమై విరాజిల్లుతోంది.

"ప్రహ్లాద చరిత నాటకం" కోసం వారు నిర్మించిన పూర్వరంగం సుప్రసిద్ధమైనది. పూర్వరంగంలో గణేశ్వరుడు, సూత్రధారుడు, కోణంగి ప్రవేశిస్తారు. గణేశ్వరుడు శివకుటుంబానికి చెందినవాడు కనుక మహేశ్వరుడి ప్రతినిధి. సూత్రధారుడు చతుర్ముఖ బ్రహ్మగారి ప్రతినిధి. కోణంగి విష్ణ్వంశ కలిగినవాడు కనుక, అతడు శ్రీమహావిష్ణువు ప్రతినిధి. ఈ కోణంగి పాత్ర మేలట్టూరు సంప్రదాయం ప్రకారం ఒక పురాణగాథతో ముడిపడివుంది. ఒకసారి గణపతి శ్రీహరి యొక్క సుదర్శన చక్రాయుధాన్ని మింగేసేడుట! ఆయన కడుపులోనుంచి తన సుదర్శనాన్ని బయటకి రప్పించడానికి విష్ణుమూర్తి కోణంగిగా అవతరించి గణపతి ముందు మహాపరిహాస జనకమైన హాస్యరసచేష్టలుచేసి గణపతిని అసాధారణంగా నవ్వించేసరికి, గణపతి పొట్టలోనుంచి సుదర్శనం ఒక్కసారిగా బయటపడిందిట! ఆ విష్ణ్వంశసంభూతుడైన "కోణంగి" ప్రత్యేక హాస్యరసభరిత చేష్టాయుతమైన వాచకాభినయంద్వారాను, మౌఖిక–ఆంగిక అభినయం ద్వారాను మేలట్టూరు నృత్యనాటకాలలో తన పాత్రని పోషిస్తాడు. ఈ విధంగా సృష్టి–స్థితి లయకారకులైన బ్రహ్మ–విష్ణు–మహేశ్వర ప్రతినిధులు ఈ నాటకాలలో ప్రసక్తమయ్యి, నాటకరంగం, మానవ(జీవ) జనన – జీవన – మరణాలనే అనుల్లంఘనీయ నిత్య సత్యాలకి ఇహలోక ప్రతీకాత్మకమైన వేదికగా సరసులైన ప్రేక్షకులకి స్ఫురింపజేస్తారు.

ఆ తరువాత ఒక క్రమంలో "ప్రవేశదరుప్రక్రియ" ద్వారా నృత్యనాటకంలోని వివిధపాత్రలని ప్రేక్షకులకి పరిచయం చేయడం జరుగుతుంది. "దేవగాంధారి" రాగదరువుతో, తమోగుణభరితరజోగుణస్ఫోరకంగా, రాక్షసరాజైన త్రిలోకాధిపతి హిరణ్యకశిపుడు, మహా అట్టహాసంగా నాటకరంగప్రవేశం చేస్తాడు. "అఠానా" రాగదరువుతో మహాపతివ్రత, త్రిలోకాధిపతి హిరణ్యకశిపు మహారాజు పట్టమహిషి అయిన, రజోగుణప్రేరిత సత్త్వగుణ ప్రధానంగా లీలావతీదేవి (వ్యాసప్రోక్త సంస్కృతభాగవతంలో ఆమె అసలుపేరు "కయాధువు". తెలుగు భాగవతంలో ఆమె పేరు 'లీలావతి'), రంగప్రవేశం చేస్తుంది. ఆ పిమ్మట, సత్త్వగుణప్రధానమైన భక్తిరసమయంగా లలితసుకుమారప్రయోగబంధురమైన "భైరవి" రాగదరవుతో సర్వవ్యాపిత శ్రీహరితత్త్వాన్ని దర్శిస్తూ, స్తుతిస్తూ బాలప్రహ్లాదస్వామివారు నాటకరంగ ప్రవేశంచేసి భక్తిరసభావుక మహాశయులైన ప్రేక్షకులకి మనోరంజనం చేస్తారు. ప్రహ్లాదులవారి ఆ ప్రవేశదరువు ఇలాగ ప్రారంభం ఔతుంది.

**"హరి హరి యని పలుకుచు తా ధరలో నిఖిలము హరిమయమని మిగుల తెలుపుచు ముదమున సారసాక్ష! హరి నామమె తారకమని మదిలో స్మరియింపుచు, తా....."**

ఈ తెలుగు సుబోధకమైన సుందరభాష. పోతన మహాకవి భక్తజనులకి నేర్పిన మృదుమధుర భాగవత భాష. వారి తరువాత వచ్చిన వాగ్గేయ కారులందరికీ కృతి/కీర్తనాదుల నిర్మాణానికి సహజాను కూలమైన భాష.

ఆ పిదప "ఆనందభైరవి" రాగం లోని ప్రవేశ దరువుతో రాక్షసగురువు శుక్రాచార్యులవారి రంగప్రవేశాన్ని అనుసరించి అసలైన నృత్యనాటకం "ప్రహ్లాదచరితం" ప్రారంభం ఔతుంది.

ఆ తరువాత "ఫరజు" రాగంలో, "ఎంతకోపమే", "తరళాక్షిరో వినవే" అనే భార్యాభర్తలైన లీలావతీదేవి–హిరణ్యకశిపు మహారాజు మధ్య గానంచెయ్యబడే యుగళగీత దరువు, లీలావతీదేవి హిరణ్యకశిపుని శ్రీహరివైరభావంనుంచి మనసుమళ్ళించే ప్రయత్న రూపంలో వుంటుంది. ఈ దరువు కొన్ని ప్రదర్శనలలో "నాదనామక్రియ" రాగంలో పాడబడడంకూడా కద్దు! దాని పిదప లీలావతీదేవి "ఘంటా" రాగంలో పాడే దరువు, "హరిమీద వైరమా" మొదలైనవన్నీ ప్రేక్షకుల హృదయాలని కదిలించి, కరిగించేవే! ప్రహ్లాదస్వామి వారి ఆచార్యులైన చండామార్కులు "గౌళిపంతు" రాగదరువు, ఆ తరువాత రాక్షస బాలుడైన తన సహాధ్యాయికి ప్రహ్లాదస్వామి హరిభక్తిని బోధించే "మాంజి" రాగంలోని దరువు అపురూపమైన సాహిత్య–సంగీతరాగ రసభావంతో తొణికిసలాడుతూ ఉంటాయి.

ఆ తరువాత, లీలావతీదేవి తనభర్తతో చేసే సంవాదదరువైన "చిన్నబాలుడు" అనే పాట "గుమ్మకాంభోజి"లో పాడబడేదట. అది నా దురదృష్టంవలన నేను వినలేకపోయేను. భర్తగారికి తమ పుత్రుడైన బాలప్రహ్లాదుడిపైన కలిగిన భరించలేని క్రోధాగ్నిని కని, మాతృమూర్తి లీలావతీదేవి కరుణరసభరితమైన "ఆహిరి" రాగంలోని "ఏమని నే తాళుదునే" అనే విషాదభావదరువు పాడతారు. దానితరవాత బాలప్రహ్లాదస్వామి – తల్లి లీలావతీదేవిమధ్య ప్రదర్శించబడే సంవాదదరువుకూడా ఆహిరిరాగంలోనే కూర్చబడింది. ఆ దరువులో ప్రహ్లాదస్వామి తమ తల్లిని "ఎందుకు పలుమారు నీకీ క్లేశములు, ఇకను విడువమ్మా!" అని సముదాయిస్తారు.

తరువాతి ఘట్టంలో హిరణ్యకశిపుడు – బాలప్రహ్లాదస్వామి వారలమధ్య జరిగిన "ఏర ఓరి బాలకా!" అనే వాదోపవాద దరువు "పంతువరాళి ఖమాసు" రాగాలలో కొనసాగుతుంది. ఆ సందర్భానికి జవాబుగా బాలప్రహ్లాదస్వామి "దేవ! దేవ" అనే ప్రార్థనదరువుని "పూర్వీకల్యాణి" రాగంలో భక్తిపారవశ్యంతో పాడడం జరుగుతుంది. బాలప్రహ్లాదస్వామి అపారభక్తికి నరసింహస్వామివారు రాజసభాస్తంభంనుంచి తమని తాము వ్యక్తంచేసుకుని హిరణ్యకశిపుసముద్ధరణం చేసి, ప్రహ్లాదస్వామివారి భక్తిపూరిత ప్రార్థనలకి పరిపూర్ణంగా ప్రసన్నులై ప్రహ్లాదుని అనుగ్రహిస్తారు.

నేను "ప్రహ్లాద చరితం" నృత్యనాటకం రెండు–మూడు మారులు మాత్రమే చూడగలిగేను. అదికూడా చెన్నైలోనే. ఒకసారి చెన్నై త్యాగరాయనగర్ లోని డా. యు. రామారావుగారి కర్ణాటక ఆడిటోరియంలో చివరిసారి చూసినగుర్తు. మామూలుగానే నాకు జ్ఞాపకశక్తి తక్కువ. నాకు జ్ఞప్తివున్నంతమేరకి, పుస్తకాలలో పూర్వం చదివినది జ్ఞాపకంవున్నంతవరకు

ఇక్కడ ప్రస్తావనచేసేను. మతిమరపువల్ల, ఇతరకారణాల వల్ల తేడా పాడాలుండవచ్చు. మన్నించమనవి.

మేలట్టూరు వేంకటరామశాస్త్రివర్యులు రచించిన దరువులు సాహిత్యపరంగా రసనిధానాలు. సంగీతపరంగా ఇంచుమించు కృతినిర్మాణశైలిలోనే వుంటాయని చెప్పవచ్చు.

త్యాగరాజస్వామి (1767—1847) వారు వేంకటరామశాస్త్రివర్యులకంటె 24 సంవత్సరాలుచిన్న. ఆయన తమ బాల్యంలోను, యౌవనంలోను మేలట్టూరు నృత్యనాటకాలని బాగా చూసివుంటారు. ఆ నృత్యనాటకాలలో ముఖ్యంగా "ప్రహ్లాద చరిత నాటకం" త్యాగరాజుగారి హృదయాన్ని పూర్తిగా దోచుకుని ఉంటుంది. ఆ నృత్యనాటికయొక్క గాఢప్రభావంవలన "ప్రహ్లాద భక్తి విజయము" అనే సంగీత ప్రబంధాన్ని వారు రచించేరు. ఐతే ఆయన కొన్ని మార్పులని, చేర్పులని చేసుకున్నారు. తన నాటకంలోని భక్తిసందేశంయొక్క సాంద్రతని పలచనచేయకుండా "కోణంగి" పాత్రని తొలగించివేసేరు. గణపతిని యథాతథంగా ఉంచేరు. సూత్రధారుడిబదులు దౌవారికుడిపాత్రని ప్రవేశపెట్టేరు.

ఈ "ప్రహ్లాద భక్తి విజయము" అనే సంగీతప్రబంధంలోని అనేక కృతులు సంగీతసభలలో విరివిగా గానంచేయబడుతూ, సంపూర్ణ ప్రజాదరణని చూరగొన్నాయి. అందువలన ఈ సంగీతప్రబంధం మన మామూలు చలనచిత్ర పరిభాషలో చెప్పుకోవాలంటే, "సూపర్ డూపర్ ఆల్ టైం మ్యూజికల్ హిట్" అంటే అందరికీ బాగా అర్థం ఔతుంది. నేను అంటున్న ఈ మాటలలోని విషయం విశదంకావడానికి "ప్రహ్లాద భక్తి విజయము" లోని కొన్ని కృతులని ఇక్కడ ప్రస్తావించుకుందాం:—

(1) శ్రీగణపతిని సేవింప(రా)రే — సౌరాష్ట్రరాగం

(2) వాసుదేవయని వెడలినయీ దౌవారికుని గనరే — కల్యాణిరాగం

(3) వందనము రఘునందనా — శహానరాగం

(4) నారదముని వెడలిన సుగుణాతిశయము వినరే — పంతువరాళిరాగం

(5) ఎన్నగ మనసుకురాని పన్నగశాయి సొగసు — నీలాంబరిరాగం

(6) ఏటిజన్మమిదిహా, ఓ రామ! — వరాళిరాగం

(7) ఏనాటి నోముఫలమో, ఏ దానబలమో — భైరవిరాగం

(8) రామాభిరామ! రఘురామ! ఓ రామ! — సావేరిరాగం

(9) నన్ను విడిచి కదలకురా! రామయ్య! వదలకురా — రీతిగౌళరాగం

(10) రార, మా యింటిదాక, రఘువీర! సుకుమార! — అసావేరిరాగం

(11) చేల్లరే రామచంద్రునిపైని పూల — ఆహిరిరాగం


(12) (పల్లవి) నీనామ రూపములకు నిత్యజయమంగళం (అనుపల్లవి) పవమాన సుతుడు పట్టు పాదారవిందమునకు — సౌరాష్ట్రరాగం

1809వ సంవత్సరంలో శ్రీ మేలట్టూరు వెంకటరామశాస్త్రి భాగవతవర్యులు తమ పార్థివ దేహాన్ని విడిచిపెట్టి తమ ఉపాస్యదైవమైన నృసింహస్వామివారి సాయుజ్యాన్ని పొందేరు. ఆ భాగవతోత్తముల దివ్యపాదారవిందములకు మన సాష్టాంగదండప్రణామం సమర్పించుకుందాం!

**స్వస్తి.**

# కాకినాడ శ్రీరామసమాజ చరిత్ర విశేషములు

ఆంధ్రపత్రిక
1915వ సం॥ ఆగస్టు నెల 11వ తేది బుధవారము
ఆంధ్రదేశ వార్తలు
శ్రీరామ సమాజము. — ఈసమాజము సుమారు 20, 25 సంవత్సరముల క్రింద కాకినాడలో స్థాపింపబడినది. సమాజాధికారులు బ్రహ్మశ్రీ మునుగంటి వెంకటశ్రీరాములు పంతులుగారి సుగుణములు వర్ణనాతీతములు. పంతులవారికి సాలు ౧కి రు ౫౦౦ లేక రు ౬౦౦ వచ్చెడి భూస్థితివగైరాలు గలవు. వారికి సంగీతశాస్త్రమందు, విశేషించి ఫిడేలు వాయించుటయందు ప్రావీణ్యము కూడ గలదు. ఈ మహానుభావులుదయము 6 గంటలు మొదలు రాత్రి 10 గంటలవరకు మతాంతరులుకు తప్ప, తక్కిన యందఱకును సంగీతమును నేర్పుచు, శనివారములయందు దైవభజనలను, ఏకాదశి మొదలగు పుణ్యతిథులయందు హరికథా కాలక్షేపములను, తప్పక యథావిధిగా జరిగించుచు తమ కాలమును గడపుచున్నారు. మరియు ఈ సమాజమునందు శ్రీరామనవమి మహోత్సవము తోమ్మిదిరోజులును భగవతీసంబంధమైన యంశములను చర్చించు సభలు జరుగును. గణపతి నవరాత్రములు మొదలైన యుత్సవములు ప్రతిసంవత్సరము జరపబడుచుండును. అనేకులు వీరి యొద్ద సంగీతము నేర్చుకొని దానిని జీవనోపాధిగా జేసికొనుచున్నారు. ఇతరస్థలముల నుండివచ్చి యీ సమాజమున సంగీతము నేర్చుకొనెడి బీదవిద్యార్థులకు వీరు తరచుగ తమయింటనే భోజనసదుపాయము చేయుచుందురు. ఆహా! యేమి యీపరోపకారబుద్ధి.



**ఆంధ్ర పత్రిక**

**1915వ సం॥ ఆగస్టు నెల 11వ తేది బుధవారము**

**ఆంధ్రదేశ వార్తలు**

శ్రీరామ సమాజము – ఈసమాజము సుమారు 20, 25 సంవత్సరముల క్రింద కాకినాడలో స్థాపింపబడినది. సమాజాధికారులు బ్రహ్మశ్రీ మునుగంటి వెంకటశ్రీరాములు పంతులుగారి సుగుణములు వర్ణనాతీతములు. పంతులవారికి సాలు ౧కి రు ౫౦౦ లేక రు ౬౦౦ వచ్చెడి భూస్థితివగైరాలు గలవు. వారికి సంగీతశాస్త్రమందు, విశేషించి ఫిడేలు వాయించుటయందు ప్రావీణ్యము కూడ గలదు. ఈ మహానుభావులుదయము 6 గంటలు మొదలు రాత్రి 10 గంటలవరకు మతాంతరులుకు తప్ప, తక్కిన యందఱకును సంగీతమును నేర్పుచు, శనివారములయందు దైవభజనలను, ఏకాదశి మొదలగు పుణ్యతిథులయందు హరికథా కాలక్షేపములను, తప్పక యధావిధిగా జరిగించుచు తమ కాలమును గడపుచున్నారు. మరియు ఈ సమాజముందు శ్రీరామనవమి మహోత్సవము తోమ్మిదిరోజులును భగవతీసంబంధమైన యంశములను చర్చించు సభలు జరుగును. గణపతి నవరాత్రములు మొదలైన యుత్సవములు ప్రతిసంవత్సరము జరపబడుచుండును. అనేకులు వీరి యొద్ద సంగీతము నేర్చుకొని దానిని జీవనోపాధిగా జేసికొనుచున్నారు. ఇతరస్థలముల నుండివచ్చి యీ సమాజమున సంగీతము నేర్చుకొనెడి బీదవిద్యార్థులకు వీరు తరచుగ తమయింటనే భోజన సదుపాయము చేయుచుందురు. ఆహా! యేమి యీపరోపకారబుద్ధి.

**పరిశోధన : శ్రీమతి వింజమూరి సంధ్య, చెన్నై**

శ్రీమతి సంధ్యగారికి కృతజ్ఞతలు – సంపాదకుడు

## Bharat Ratna Musicians – 7

### A Philatelic Tribute to Nobel Laurate

# Rabindranath Tagore

### A Poet, Composer and Musical Genius

**Cdr G. Sriramarao,** I.N(Retd)



ఈ శీర్షికలో రాబోయే సంచికలలో గానకళ పాఠకులకు ప్రముఖ సంగీత విద్వాంసులపై భారతదేశంలో వెలువడిన తపాలా బిళ్ళలు మరియు కవర్లు, ఇతర ముఖ్యమైన అంశాలను సచిత్రమాలికగా మనకు అందజేయబోతున్న Cdr G. శ్రీరామారావు (విశ్రాంత ఉద్యోగి) జాతీయ స్థాయిలో పేరొందిన స్టాంపులు, నాణేలు తదితర అమూల్యవస్తువుల సేకరణాభిలాషి.

ప్రత్యేకంగా భారతీయ సంగీతానికి సంబంధించిన కళాకారులపై వెలువడిన పై విషయాలను సేకరించి, పలు పట్టణాల్లో ప్రదర్శనలను ఏర్పాటు చేసిన ఔత్సాహికులు. భారత నావికాదళంలో కమిషన్డ్ అధికారిగా 1967 నుండి 1993 వరకూ కమెండర్ హోదాలో పనిచేసినవారు. సంగీతాభిరుచి కలిగి 1990-96 ప్రాంతాలలో కులపతి ఐ.వి.యల్. శాస్త్రి గారి మార్గదర్శకత్వంలో గురువులు శ్రీ వి.వి. వి. శంకరం వద్ద సంగీత విద్యనభ్యసించి, డిప్లమో పొందారు.


ఈ సేకరణ క్రమంలో 4000 స్టాంపులు, 200 నాణేలు, 180 కాగితపు కరెన్సీ, సంగీతానికి సంబంధించినవి సంపాదించుటయే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 13 దేశాలలో సంగీతవిద్వాంసుల పేర నిర్వహించబడుచున్న 76 పోస్టాఫీసుల విలువైన సమాచారం కూడా వీరివద్ద ఉంది. విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖపట్నం వారి సంగీత కార్యక్రమాల్లో వీరి సేకరణ ప్రదర్శనను తిలకించిన పద్మవిభూషణ్ శ్రీమంగళంపల్లి బాలమురళీకృష్ణ నుండి ప్రసంశలు అందుకున్నారు. ప్రఖ్యాత మద్రాసు మ్యూజిక్ అకాడమీలో కూడా 2014వ సంవత్సరంలో వీరి సేకరణాంశాలు 4 రోజుల పాటు ప్రదర్శనకు ఉంచబడ్డాయి. లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వీరి సేవకు గుర్తింపు లభించింది.


గానకళ ద్వారా ఆ విశేషాలను అందిస్తున్న శ్రీ రామారావు గారికి ధన్యవాదాలు.

---

Rabindranath Tagore (1861-1941) also known as Gurudev, Kabiguru and Biswakabi was a polymath, Poet, Musician and artist from the Indian Sub-Continent. He was responsible for reshaping Bengali Literature and Music as well as Indian Art with modernism in the late 19th and early 20th Centuries. Author of the profoundly sensitive, fresh and beautiful verse of Gitanjali he became the first non-European to win the Nobel Prize in Literature in 1913. His songs poetic were viewed as spiritual and mercurial. At the age of 16 he released his first substantial poems. By 1877 he graduated to his first short stories and dramas under his real name. He denounced British Raj and advocated independence from Britain. As an exponent Of the Bengal Renaissance, he advanced a vast canon that comprised paintings, sketches and doodles and hundreds of texts and about 2230 songs. His legacy also endures in the institution he founded, Visva-Bharati University. His Novels, stories, dance dramas and Music agore modernized, Bengali art by spurning rigid classical forms and resisting linguistic strictures. His novels, stories, songs, dance-dramas, and


essays spoke to topics political and personal Gitanjali Song Offerings),Gora (Fair-Faced) and Ghare-Baire (The Home and the World) are his best-known works, and his verse, short stories, and novels were acclaimed—or panned—for their lyricism, colloquialism, naturalism, and unnatural contemplation









TAGORE Noble Prize Medallion for Literature





A stamp issued on 7 May 1961 with Tagore and His Name

**Songs (Rabindra Sangeet)**

Tagore was a prolific composer with around 2,230 songs to his credit. His songs are known as Rabindra Sangit ("Tagore Song"), which merges fluidly into his literature, most of which—poems or parts of novels, stories, or plays alike—were lyricized. Influenced by the Thumri style influenced by the Hindustani Music they ran the entire gamut of human emotion, ranging from his early dirge-like Brahmo devotional hymns to quasi-erotic compositions. They emulated the tonal colour of classical ragas to varying extents. Some songs mimicked a given raga's melody and rhythm faithfully; others newly blended elements of different ragas. Yet about nine-tenths of his work was not bhanga gaan, the body of tunes revamped with "fresh value" from select Western, Hindustani, Bengali folk and other regional flavours "external" to Tagore's own ancestral culture.





First Day cover issued on 7 May, 1961,with Tagore's autograph in English and stamp of 15 Ps





12 Annas Stamp Issued on Oct 1, 1952

India so far has issued 8 postage stamps on Tagore including 2 Miniature Sheets




A stamp of Rs.15 issued with the painting of Tagore titled Dak Ghar.. Although most famed for his poetry Tagore was a creative genius who played a crucial role in the cultural renaissance of India and Bengal in the 19th and early 20th century. He was a great painter too.




First Day Cover issued on Dak Ghar on 13 Oct 1954, where Jawaharlal Nehru commented ' Among the many the many things, good and bad, that the modern world has produced, surely the postal system, which covers the world is one of its most beneficent activities'.




20 p Stamp issued on Visva Bharati Golden Jubilee




Special Cover issued on Gandhi Jayanti day 2-10-2002




A stamp of Rs.1 issued with the beautiful painting of Rabindranth Tagore in 1978




A Miniature sheet with two stamps depicting Rabindranath Tagore, of the value of Rs.5 each. The stamp depicts Tagore's writing one of his most famous poem, where the mind is without fear……(given below), back ground shows Upasana Ghar at Santiniketan. Tagore performing in his ' Valmiki pratibha' and a painting by him.





The superlative poem, titled “Where the Mind is without Fear”, talks about the boundless power of human knowledge, valour of standing by the truth, and the essence of true freedom.





First day Day cover with Miniature sheet




First Day Cover issued on 7 May 2011 with two stamps





Maxi Card issued in New Delhi




First day cancelled Maxi card 7-5-2011





Gurudev Rabindanath Tagore First Day Cover for issue of Rs.2 stamp




Information Brochure




A special cover issued with beautiful cancellation of Tagore on 1-2-2011




A special cover issued in Patna




A special cover issued in Calcutta on 31 December 2010 at World Thinkers and Poet's Meet

**Stamps issued by some of the foreign countries on Tagore**


Many Foreign countries such as Bangladesh, Bulgaria, Sweden, Vietnam, Brazil, USSR, Romania, Argentina, Venezuela have issued stamps in his honour










First Day Cover Issued by Argentina 15 May 1961





A first day cover and stamps issued by Bangladesh as a joint celebration

## Mahatma Gandhi and Gurudev Rabindranath Tagore

Rabindranath Tagore and Mohandas Karamchand Gandhi, two great Indians of the late Nineteenth and early Twentieth Century had between them a kinship and appreciation of deepest character. They both were for Indianism, humanism, and emancipation of dispossed. Jawaharlal Nehru in his jail diary in 1941 wrote “Gandhi and Tagore, two types of entirely different from each other and yet both of typical of India, both in the long line of India’s great men. Among the tout ensemble , that I felt that among world’s geat men today Gandhi and Tagore were supreme as human beings . What Good Fortune for me get into close contact with them.” Because of great relation between them, it attracted many organisations to issue special covers on them. Some of them are depicted below.



Special cover issued in 2002 at Patna with Tagore and Gandhi titled ‘’who made him Mahatma and who said him Mahatma”




Sprcial cover issued during DAKER SAAZ Stamp Exhibition, on the occasion of the Century of First Meeting of Tagore and Gandhiji


Tagore first called Gandhi a Mahatma or a great soul. He said at ”Gandhiji’s call India blossomed forth to new greatness, Just as once before, in earlier times , when Buddha proclaimmed the truth , of fellow feeling and compassion among all living creatures” Gandhiji called him the Great sentnel or “ Gurudev”.

To the outside world Tagore never hesitated to project the Mahatma Gandhi as the spiritual soul of India. In a letter to China’s Marshall Chian Kai Sek is 1938, he wrote the expectation shown in its full luminous streak of fulfilment in the person of Gandhi in a historical horizon obscured by centuries of ….? Chiang Sek replied to the letter(concern on China Japan conflict) as “Respected Gurudev Tagore”.


In spite of their differences Tagore salutes Gandhiji’s spirit and the sea change he had brought into the lives of Indians but was unable to follow him in his steps. However, Rabindranath was not hesitant of paying his tributes to Gandhiji. He said, “He (Gandhiji) stopped at the threshold of huts of thousands of dispossessed.




In 1940, a year before Tagore’s death, Gandhiji along with Kasturbaa Gandhi went to see the ailing poet, where Tagore asked him to take charge of Vishwaa Bharati after his absence. In 1951 after Independence, Vishwa Bharti was taken over by the Government of India as a central university




Bapu, Baa and Tagorre in Shantiniketan in spring festival




Tagore with Einstein in 1930




Rabindranath Tagore attended a number of Congress sessions in Calcutta where he composed songs and song ‘JANA Gana Mana the National Anthem was the opening song of the second day of Congress session in 1911.




A special cover issued during Bilapex 2012, with waiting room in station where Tagore had to wait for 6 hrs




A special post card issued by Sri Lanka to honour Tagore

## Coins on Rabindranath Tagore

To Commemorate Rabindranath Tagore Rs.150/- and 5 Rs. coins were issued in 2011




Rs.150/- Coin




Rs 5/- coin

Before ending the article a beautiful poem by Parama Pujya Guruji

‘Leave This’

Leave this chanting and singing and telling of beads!

Whom dost thou worship in this lonely dark corner of a temple with doors all shut? Open thine eyes and see thy God is not before thee! He is there where the tiller is tilling the hard ground and where the path maker is breaking stones. He is with them in sun and in shower, and his garment is covered with dust. Put off thy holy mantle and even like him come down on the dusty soil!

The poem ‘Leave This’ addresses the hypocrisy within our hearts in the name of religion. In our pursuit of God, we truly seem to be running away from Him.

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## ఆకట్టుకున్న శ్రీరామ గానామృతం, విశాఖపట్నం

ప్రముఖ సంగీత విద్వాంసులు ఆకొండి వెంకట రావు శిష్య బృందం ఆలపించిన శ్రీ రామ గానామృతం గాత్ర కచేరి సంగీత ప్రియులను ఆకట్టుకుంది. బృందం ఆలపించిన శ్రావ్యమైనా భక్తి గీతాలు శ్రోతలను మైమరపించాయి. త్యాగరాజ ఆరాధనా ట్రస్ట్, కళాభారతి విశాఖపట్నం వారి నిర్వహణలో ప్రముఖ వాగ్గేయకారుడు, శ్రీ రామ భక్తుడు, 24 వేల కీర్తనలు, 91కోట్ల శ్రీ రామ జపం చేయడమే కాకుండా భజన సంప్రదాయానికి ఆద్యులైన శ్రీ త్యాగరాజ స్వామి 177 వ జయంతి సందర్భంగా స్థానిక కళాభారతి మందిరంలో ఆదివారం రాత్రి జరిగిన గాత్ర కచేరి కార్యక్రమాన్ని విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ, త్యాగరాజ ఆరాధనా ట్రస్ట్ అధ్యక్షులు మంతెన సత్యనారాయణ రాజు, ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వామి విమోక్షానంద మహారాజ్ (అధ్యక్షులు, ఎలిగేరి రామకృష్ణ మిషన్, తమిళనాడు) పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం త్యాగరాజ స్వామి చిత్రపటానికి పుష్పమాలిక సమర్పించారు. తర్వాత ఆకొండి వెంకట రావు రూపకల్పన చేసిన భజనమంజరి అనే పుస్తకం ఆవిష్కరణ అనంతరం ఐ వి యల్ శాస్త్రి సంగీత సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ రామ గానామృతం కచేరిలో కళాకారులను, వాద్య సహకారం అందించిన కళాకారులను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్వామి విశ్వసానంద మహారాజ్– (బేలూరు రామకృష్ణ మఠం, కలకత్తా,) స్వామి విశాఖపట్నం శ్రీ రామ కృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి గీతాసారానంద మహారాజ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. త్యాగరాజ ఆరాధనా ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్.రాంబాబు కళాకారులను ముఖ్య అతిథికి పరిచయం చేసారు. అధ్యక్షులు సి.ఎస్.ఎన్. రాజు సభ్యులు ఎస్. విజయకుమార్, భక్తి రసాస్వాదులైన ప్రేక్షకులు విశేషంగా పాల్గొన్నారు. ఈ గాత్ర కచేరి సభకు పిళ్ళా వెంకట రమణమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించి మెప్పించారు.



పాల్గొన్న శిష్యులు : సి.హెచ్. రామలక్ష్మి, పి. సుజాత, బి.వి. లక్ష్మి, కె. రామకోటి, కె. చిదంబరస్వామి, డా. యం.శ్రీనివాస్, పి. కృష్ణారావు, ఐ. ఇంద్రసేన్, యస్. గవిందరాజు, వి.సిహెచ్. శేఖరరావు, పి.వి. నారాయణ, వి. ముఖేష్, జి. ఉద్దీప్, వై. రాజరాజేశ్వరి, వి.యన్. జగదీశ్వరి, వి. కౌసల్యాకమలిని, పి.ఎ. ఐశ్వర్యదీప్తి, యన్. ఉమామహేశ్వరి, యం. వసంత, యం.

అలేఖ్య, యం. అభిరామ్, ఏ. ప్రసూనకుమారి, పి. జయ, వి. కాంతాలక్ష్మి, పి. లక్ష్మి, కె. భవాని, కె. వరలక్ష్మి, జి. మధుబాబు, ఆర్. ప్రబాస్వర్మ, కె. జగదీశ్వరి, టి. శివప్రియ, కె. జాహ్నవి, కె. పూర్ణచంద్రరావు, కె. పూర్ణిమ, యం. భువనేశ్వరి, యం. గాయిత్రి, వి.కె. సరోజ, యస్.కె. మహాలక్ష్మి, యం. జాన్సీ, మైత్రి, గరిమ, నవ్య, శ్యామశ్రీ, ధనుశ్రీ, మేఘన, శ్రావణి, కౌసల్యదేవి, సుధారాణి, శ్యామల, దుర్గాభవాని, శ్రీవల్లి, పద్మజ, యం.శ్రీలత, తిలోకసాయి, హేమన్యశ్రీ, రమని, శ్రీనివాసురావు, మహేష్, సంతోష్ కుమార్; రవికుమార్, భవగ్న, శ్రీకృతి, గాయిత్రి (చిన్నమ్మాయి), శాంతి, శ్రీ లక్ష్మి, పద్మావతి, అరుణ, గౌరి, బంగారమ్మ, మాధురి, తులసి, వైష్ణవి, వర్షిణి, తులసి, తరణి, సూర్యప్రభ, లీలవల్లి, జగన్మోహనరావు, వెంకటరావు, రామలక్ష్మి, నాగేశ్వరరావు, శకుంతల, అనిత, లక్ష్మి, లలితమ్మ, వల్లి, కుసుమ

## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం-గుంటూరు.




శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం–గుంటూరు వారి ఆధ్వర్యంలో ది.4.5.24 న సీనియర్ విద్వాంసులు శ్రీ తాడేపల్లి లోకనాధ శర్మ గారి గాత్ర సంగీత సభ సాంప్రదాయ శోభితమై భాసిల్లింది. సంగీత సాహిత్యాల సమతూకంగా నడచి అలరించింది. "గురువినా" చంద్రకౌన్స్ అనే హిందూస్తాని రాగరచన తో ప్రారంభించారు. తరువాత "తులసీ దళములచే"; మాయామాళవగౌళ రాగ త్యాగరాజ స్వామి వారి కీర్తన రాగ స్వర సంచారాలతో విస్తృతంగా గానం చేసి మృదంగానికి అవకాశం యిచ్చారు. శ్రీ జయభాస్కర్ అద్భుతమైన తన్యావర్తనంతో తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కుమారి గాయత్రీ వరేణ్య శర్మగారి పాటని అర్ధంచేసుకొని వినయపూర్వకమైన సహకారాన్నందించారు. అనంతరం గరుడగమనరారా అను రచన అమీర్ కళ్యాణి లో సాహిత్య స్పృహతో రసవంతంగా సాగింది. పిదప నానాటిబ్రతుకు అన్నమాచార్య కీర్తన శుభపంతువరాళిలో భావగర్భితంగా గానం చేసారు. నాదాన్ని శబ్దంతో అనుసంధానం చేసి కీర్తన లోని భావానికి పరిపూర్ణమైన న్యాయం చెయ్యాలి అన్నది సంగీతం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నది శర్మగారి అభిప్రాయంగా కచేరీ సాగింది. మంగళం తో కచేరి ముగిసింది. సెక్రటరీ శ్రీ కృష్ణకిషోర్ కార్యక్రమనిర్వహణ బాధ్యత స్వీకరించగా ఇతర సంఘ సభ్యుల సహకారంతో నాటి కార్యక్రమం జయప్రదంగాముగిసింది.

**– గిరిజా శంకర్.**

# విజ్ఞాన సమితి - హైదరాబాద్

## సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి 257వ జయంతి సంగీత ఉత్సవాలు

విజ్ఞానసమితి (హైదరాబాద్) సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి 257వ జయంతి సంగీత ఉత్సవాలు 2024 మే నెలలో 3,4,5 తేదీలలో ఆనందనగర్ కమ్యూనిటి హాలులో నిర్వహించింది.

3వ తేదీ సాయంకాలం పంచరత్న కీర్తనల గోష్ఠి గానం జరిగింది. ఇందులో శ్రీమతి కె. శేషులత, సృజన, శ్రీమతి దుర్గాశేషు, భానుమతి, పావని, శర్మిష్ట, సర్వజ్ఞ, శ్రీ పీ.వి. సుబ్బారావు, మోహనకుమార్, బాలాజీ పాల్గొన్నారు. శ్రీ కొలంక అనిల్ కుమార్ వయోలిన్, శ్రీ బి. జనార్దన్ మృదంగంపై సహకరించారు. తరువాత శ్రీ ఆలమూరు విజయభాస్కర్, **"త్యాగరాజహృదయధ్వని"** శీర్షికన త్యాగరాజకీర్తనల విశ్లేషణ చేసారు. శ్రీమతి వి. రాధాకుమారి త్యాగరాజ కీర్తనలు గానం చేయగా వాటిపై శ్రీ విజయభాస్కర్ వ్యాఖ్యానాలు వినిపించారు.




ఈ రోజు కార్యక్రమాలు ప్రముఖ సంగీత విద్వాంసులు కీ.శే. సుసర్ల శివరాంగారి జ్ఞాపకార్థం వారి కుమార్తె, అల్లుడుగారి సౌజన్యంతో జరిగాయి. శ్రీసూరి వెంకటేశ్వర్లు వారి గురువుగారైన సుసర్ల శివరాం గారిని గురించి మాట్లాడారు.

రెండవ రోజు మే 4వ తేదీన కుమారి స్ఫూర్తీరావు (బెంగుళూరు) గాత్ర కచేరి జరిగింది. కుమారి గాయత్రి శివాని, వయోలిన్ శ్రీ సి.హెచ్. రామకృష్ణ మృదంగంపైన సహకరించారు. కుమారి స్ఫూర్తిరావు (వయసు 18 సంవత్సరాలు) అనేక దేశాలలో, దేశంలోని అనేక ముఖ్య నగరాలలో ఎన్నో కచేరీలు చేసారు. మద్రాసు మ్యూజిక్ అకాడమి నుంచి పురస్కారాలు అందుకొన్నారు. 9వ ఏటనే సూపర్ సింగర్ జూనియర్ 4లో గెలుపొందారు. అనేక ప్రఖ్యాత సంగీత సభలనుంచి బహుమతులు, పురస్కారాలు అందుకొన్నారు.




శ్రుతిపక్వంగా, లయబద్ధంగా, భావ స్ఫూరితంగా, మనోరంజకంగా కచేరీ మూడు గంటలు చేసారు. రాగాలాపన, నెరవు స్వర కల్పనలలో అత్యంత ప్రతిభ కనపరచారు. గురులేక ఎటువంటి, మోక్షము గలద, ఓరంగశాయి, ఎంత సౌఖ్యమని

నే చెప్పజాల, జ్ఞానమొసగరాదా, మారవైరి రమణ, నినువినా నామదెందు అన్ని త్యాగరాజకృతులే గానం చేసారు. ఆ గానానికి అంత సమర్థంగా శివాని వయోలిన్ పైన, రామకృష్ణ, మృదంగంపై తమ ప్రతిభను చూపారు. హాలు నిండుగా చివరి వరకు శ్రోతలు విని తన్మయత్వం చెందారు. కుమారి స్ఫూర్తీరావు హైదరాబాద్ లో మొదటి కచేరి చేసారు. శ్రీ సూరివెంకటేశ్వర్లు, శ్రీ చక్రవర్తిగారు, SICA అధ్యక్షులు విద్వాంసులను సత్కరించారు.

మూడవరోజు **"శ్రీత్యాగరాజస్వామినాదోపాసన"** శీర్షికన త్యాగరాజు కృతుల గానం, వ్యాఖ్యానం–నృత్యసహితంగా జరిగింది. సూరి వెంకటేశ్వర్లు గారి నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది.




ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ మల్లాది శ్రీరామప్రసాద్ ''స్వరరాగసుధారస'' ''కొలువమరె కదా'' కృతులను – శ్రీ డి.వి. మోహన కృష్ణగారు ''నాదలోలుడై'', ''సీతావరసంగీత జ్ఞానము'' కృతులను – శ్రీ జొన్నలగడ్డ శ్రీరామ్ ''నాదోపాసనచే'' కృతిని – మరియు శ్రీ సి.హెచ్. కైవల్య కుమార్ ''మోక్షముగలదా'' కృతిని నేపథ్యగానంగా వినిపించారు. ప్రత్యక్షంగా శ్రీమతి రమాప్రభ, శ్రీసూరి వెంకటేశ్వర్లు, శ్రీ కె. సత్యసాయి, కుమారి ఆకెళ్ళ గిరిజ వేదిక మీద గానం చేసారు. నేపథ్య గానం చేసినవారు సహకార వాద్యాలు లేకుండా, శృతిలో స్వామివారి సాహిత్యాన్ని అన్ని చరణాలను అనేక సంగతులతో మనోహరంగా గానం చేసారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ''నాదోపాసన'' ''ఓంకారనాదం'' ''ప్రణవనాదం'' ఆధారంగా స్వామివారు రచించిన 18 కృతులు గానం చెయ్యటమైంది. ఈ కృతులన్నిటికి శ్రీసూరి వెంకటేశ్వర్లు, శ్రీ చోడవరపు పట్టాభి సీతారామ శర్మ, శ్రీ వై. వెంకటేశ్వరరావు, శ్రీ కె. సత్యసాయి, శ్రీ వి.వి. సుజ్ఞాన్, వ్యాఖ్యానాలు వినిపించారు.

శ్రీమతి యస్. స్నేహలత కూచిపూడి సాంప్రదాయంలో చక్కని నృత్యాభినయం చేసారు. చివరి వరకు శ్రోతలు హాలు నిండుగా వుండి విన, చూసి ఆనందించారు.

ఈ కార్యక్రమం వీక్షించటానికి వచ్చిన ప్రముఖులలో శ్రీ డి.వి. మోహనకృష్ణ గారు, శ్రీ విష్ణుభట్ల ముకుందశర్మగారు ఉన్నారు. శ్రీమోహన కృష్ణగారు మాట్లాడుతూ ఈ శీర్షికతో ఇంతవరకు ఎవరు ఇటువంటి కార్యక్రమం నిర్వహించలేదు. చాలా బాగుంది అన్నారు. శ్రీముకుందశర్మగారు ''ఈ కార్యక్రమం చాలా మంచి ఆలోచనలతో మంచి కృతులు ఎంచుకొని కొన్నింటికి నృత్యాభినయం చేయటం చాలా సముచితంగా ఉంది అన్నారు.

**సూరి వెంకటేశ్వర్లు,** హైదరాబాద్

# నాదోపాసన కార్యక్రమంలో గానంచేసిన కళాకారులు-అంశాలు.



జొన్నలగడ్డ శ్రీరామ్–నాదోపాసన; మల్లాది శ్రీరామప్రసాద్–స్వర రాగసుధ; కొలువమరె గదా; సూరి వెంకటేశ్వర్లు – నాదతనుమనిశం (సంస్కృతరచన); సొగసుగా మృదంగ తాళము; రాగరత్నమాలికచే; కె.సత్యసాయి – గానమూర్తే(సం); శ్రీమతి వై. రమాప్రభ – నాదసుధారసం; రాగ సుధారస; సంగీతజ్ఞానము; సంగీత శాస్త్ర జ్ఞానము; వరరాగలయజ్ఞులు; కుమారి ఆకెళ్ళ గిరిజ– శోభిల్లు సప్తస్వర; సామజవరగమన(సం); సి.హెచ్.కైవల్యకుమార్–మోక్షము గలదా; డి.వి. మోహనకృష్ణ–నాదలోలుడై; సీతావర సంగీతజ్ఞానము ధాతవ్రాయవలెరా! గానం చేయగా, మొదటగా అందరు కళాకారులు శ్రీ గణపతిని సేవింపరారే! అని ప్రారంభించి అనంతరం వైయక్తికంగా గానం చేశారు. చివరిలో పవమాన సుతుడు పట్టు పాదారవిందములకు అని మంగళం పాడి కార్యక్రమం రసవంతం చేశారు. ఇందులో ఏడురాగాలకృతులు త్యాగరాజ స్వామి ప్రాచుర్యంలోకి తెచ్చినవి. మూడుకృతులు సంస్కృతభాషలో రచించినవి చోటుచేసుకొన్నాయి.

**సూరి వెంకటేశ్వర్లు,** హైదరాబాద్

# రోటరీ మ్యూజిక్ అకాడెమీలో శంకర భగవత్పాదుల జయంతి వేడుకలు



విజయనగరం కొత్త అగ్రహారంలో గల రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు సంగీతార్చనతో, భక్తిశ్రద్ధలతో మే నెల 11వ తేదీ శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. అకాడమీ ప్రిన్సిపాల్, విద్యార్థులు, అధ్యాపకులు శంకరాచార్యుల చిత్రపటానికి పుష్పములతో అలంకరించి వారి కీర్తనలు, తోటకాష్టకం, జయజయ శంకర హరహర శంకర నామం బృందంగా ఆలపించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి శంకరాచార్యుల జీవిత విశేషాలను వివరిస్తూ ఆయన ప్రతిపాదనలు విద్యార్థులు అలవర్చుకోవాలని, అద్వైత సిద్ధాంతాన్ని ఆయన ఎలా ప్రతిపాదించారో తెలియజేశారు. కార్యక్రమంలో అకాడమీ అధ్యాపకులు బాలాజీ స్వామి, భానుహర్ష, శిరీష, విద్యార్థులు, తల్లిదండ్రులు, సభ్యులు ప్రముఖులు పాల్గొన్నారు.........

**– గానకళ ప్రతినిధి**

# సహృదయ మిత్రమండలి - పిఠాపురం



5.5.24 వ తేదీన పిఠాపురం, శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో సహృదయ మిత్రమండలి వారు ఏర్పాటు చేసిన వేసవి తరగతులలో భాగంగా నాదస్వర కళాకారులు శ్రీ పసుపులేటి వెంకటకృష్ణ గారి సోదాహరణ ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకున్నది. వారు నాదస్వరం అనేది మన సంప్రదాయంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని. ఏ మంగళకరమైన కార్యక్రమం మన ఇళ్లల్లో గాని ఆలయాలలో గాని జరిగిన నాదస్వర వాయిద్యం సంపూర్ణ శోభనిస్తుందని తెలియ జేసారు. నాదస్వరానికి 11 రంధ్రాలు ఉంటాయని, ఇవి తమిళనాడులో తయారవుతాయని, ఇది గాలి ఊది వాయించే వాయిద్యమని, మైకు లేకపోయినా అద్భుతమైన ధ్వని తో అలరించగల గొప్ప వాయిద్యమని, కార్యక్రమాలలో సందర్భాన్ని బట్టి ఏ ఏ కీర్తనలు వాయించాలి అనే విషయాలను తెలియజేసి అనేక కీర్తనలు వాయించి వివరించారు. విద్యార్థులు తమ సంతోషాన్ని కరతాళ ధ్వనులతో తెలియజేసారు. మిత్రమండలి తరపున పావనిగారు కళాకారుని మెమెంటోతో సత్కరించారు. నాదస్వరం పై విద్యార్థులకు అవగాహనకల్పించిన ఈకార్యక్రమంలో పిఠాపురం సంగమేశ్వర సంగీత సమాఖ్య కార్యదర్శి శ్రీ జి.ఎస్.కె.డి.వెంకటరావు ప్రసంగించారు.




# లక్కరాజు శేషకుమారి సాంస్కృతిక కళావేదిక, కాకినాడ




19-05-2024న లక్కరాజు శేషకుమారి సాంస్కృతిక కళావేదిక, కాకినాడ ఆధ్వర్యంలో శ్రీ పేపకాయల రామకృష్ణ (కార్యదర్శి, సరస్వతీ, గానసభ – అడ్వకేట్) వారి గాత్రసంగీత సభ కాకినాడ సూర్యకళా మందిరంలో జరిగిన దృశ్యం. సర్వశ్రీ ఎమ్.నరసింహమూర్తి, కె. సూరిబాబు, యస్. హనుమంతరావు సహకారాలు.

# భక్తిశ్రద్ధలతో శ్యామశాస్త్రి, త్యాగరాజస్వామి జయంతులు







ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం 676వ కార్యక్రమం సంస్థ కార్యాలయం కొత్తపేటలో గురువారం సాయంత్రం నిర్వహించిన శ్యామశాస్త్రి 261, త్యాగరాజస్వామి 257వ జయంతులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. అందరినీ అలరించాయి. ప్రఖ్యాత వైద్యురాలు రోటరీ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.కృష్ణశాంతి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం శ్యామశాస్త్రి, త్యాగరాజ కృతులు గోష్టిగానం జరిగింది. ప్రఖ్యాత గాత్ర విద్వాంసులు హారిక శివరాం, పద్మావతీ శారద, కృష్ణ శాంతి, మొకర మహేశ్వర రావు తదితరులు భైరవి స్వరజతి, రామకోదండరామ, హేమాద్రి సుతే, దేవి బ్రోవ సమయమిదే, శివశివ శివ యనరాదా మొదలైన కృతులు గానం చేయగా వయోలిన్ పై భానుహర్ష, వరుణ్ సాయి, మృదంగంపై డాక్టర్ మండపాక రవి సహకరించారు. తరువాత స్థానిక కళాకారులచే లఘు కచేరీలు జరిగాయి.

ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు, సంస్థ కార్యదర్శి రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవికి ఆకాశవాణి లో టాప్ గ్రేడ్ వచ్చిన సందర్భంగా వారి దంపతులను విజయనగర పురప్రముఖులు ఘనంగా సన్మానించారు. ప్రఖ్యాత చార్టెడ్ అకౌంటెంట్ ఇ.ఆర్.సోమయాజులు, సంస్థ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, ధన్వాడ సుధాకర్, టి.మహేశ్వర రావు, కట్టమూరి చంద్రశేఖర అవధాని, బ్రాహ్మణ సంఘాల పెద్దలు శ్రీకాంత్, శ్రీనివాస్, యామిజాల సన్యాసిరావు, విద్వాంసులు వంశీకృష్ణ, కాళ్ళ నిర్మల భాగవతారిణి, ఇంకా సంస్థ సభ్యులు, సంగీతాభిమానులు సత్కరించారు. ఉదయం రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని శ్యామశాస్త్రి, త్యాగరాజ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి కృతుల గానం చేశారు.



# సద్గురు సంగీత బోధిని - సంగీత విద్యార్థులకు మరోచక్కని పొత్తం






సంగీత రంగాన వాయులీన విద్వాంసునిగా లబ్ధ ప్రతిష్టులైన శ్రీ ఉపద్రష్ట శ్రీహరిప్రసాద్ (ప్రస్తుతం శ్రీ సత్యసాయి యూనివర్శిటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్, సత్యసాయిగ్రామ, ముద్దనహళ్ళి సంగీత కళాశాల లో అధ్యాపకులు) వెలువరించిన పుస్తకం(2024) సంగీత విద్యార్థులకు అందుబాటులోకి వచ్చింది.

సర్టిఫికెట్, డిప్లమో విద్యార్థులకు కావలసిన అంశాలన్నీ ఇందు చేర్చ బడి తెలుగు, ఇంగ్లీషు భాషలలో ఇది ఒకే పొత్తంగా లభ్యమవుతున్నది. ఆయా పాఠ్యప్రణాళికలలో చేర్చబడిన అంశాల క్రమంలో ఇందు వాగ్గేయకారుల వివరాలు, సరళీస్వరాల నుండి కృతుల దాక వివరంగా అందిస్తూ, 72మేళకర్త రాగాల వివరాలను అనుక్రమణిక లో అందించే ప్రయత్నం చేశారు.

ఆంగ్లభాష తప్ప ఇతరమెరుగని వారికి కూడా ఇది పూర్తిగ ఉపయుక్తమయ్యే విధంగా తీర్చి దిద్దారు.

విద్వాంసులైన స్వర్గీయ వి.వి.ఎల్.నరసింహారావు, స్వర్గీయ కోటిపల్లి సూర్యప్రకాశరావు గారల వద్ద శాస్త్రీయపద్ధతిలో శిక్షణ పొందిన శ్రీహరిప్రసాద్ గారికి విద్యార్థులకు కావలసినదేమిటో, ఎలా అందీయవచ్చో తెలిసి వుండడం వల్ల ఆ రీతిలో ఈ పుస్తకం రూపుదిద్దుకొన్నది.

సంగీత విదుషి శ్రీమతి డా.ద్వారం వి.జె. లక్ష్మి, కంపోజర్ శ్రీ విద్యాసాగర్ గారల ముందు మాటలో పుస్తకం పరమ ప్రయోజనం వివరింప బడింది.

2024 సంవత్సర ఈ ఎడిషన్ కావలసిన వారు సంప్రదించవలసిన సెల్ నెంబర్:

**యు.శ్రీహరిప్రసాద్– 9392529715.**

# సంగీత క్షీరసాగరం, సప్తపర్ణి, హైదరాబాద్




సంగీత క్షీరసాగరం, సప్తపర్ణి, హైదరాబాద్. సంయుక్త నిర్వహణలో స్వర్గీయ ఉప్పలపాటి అంకయ్య, విదుషి శ్రీమతి బి.లలిత ల సంస్మరణగా ది.30.5.24న జరిగిన విదుషి కుమారి వి.ఎస్. పి.జి.శివాని గాత్రసంగీతసభ. సర్వశ్రీ మల్లాజోశ్యుల శివతేజ–వయొలిన్; పెరవలి జయభాస్కర్–మృదంగ; బచ్చు జనార్ధన్–ఘటం; ఎమ్.వీరస్వామి–మోర్సింగ్ సహకారాలు. యూట్యూబ్ లో వినగలరు.

# కాకినాడ లో త్యాగరాజ జయన్తి

మే నెల13వ తేది సోమవారం సాయంత్రం నుండి రాత్రి వరకు అయిదుగంటలసేపు కాకినాడ లోని సంగీతకళాకారులు త్యాగరాజ స్వామికి నీరాజనాలు సమర్పించారు.సంగీత గురువులు, శిష్యులు ఇందు పాల్గొన్నారు.

స్థానిక సూర్య కళామందిరంలో సరస్వతీ గానసభ, స్థానిక కళాకారుల సంగీత సంస్థ శ్రీ త్యాగరాజ సేవాసమితి ఈ కార్యక్రమాన్ని దశాబ్దాలుగా నిర్వహిస్తున్నాయి. మొదట సరస్వతీ దేవికి, త్యాగరాజ స్వామికి పూజ నిర్వహించిన అనంతరం నాదస్వర విద్వాంసులు సర్వశ్రీ పసుపులేటి వెంకటరమణ, చిట్టిబాబు, వెంటూరి రామారావు–బృందం; షేక్ సుభాన్ సాహెబ్–రఫీ, వెంటూరి పరశురామ్ బృందం;దుర్గారాయుడు , పి.నాగరాజు, సాంబయ్య బృందం ... మంగళగానం వినిపించిన అనంతరం, విద్వాంసుల, శిష్యుల వైయక్తిక నివాళి కొనలు సాగింది.

ఇందు విదుషి ఎమ్. విజయకుమారి శిష్యులు ఇంటి సుజాత, ఎమ్.శ్రీలక్ష్మి; చిలుకూరి సుబ్బలక్ష్మిగారి శిష్యులు అపర్ణ, వాసవశెట్టి ప్రణవి; ప్రభల రాజేశ్వరిగారి శిష్యులు బి.రోహిత్ – జి.భవ్య; పెద్దాడ సూర్యకుమారి గారిశిష్యులు మనోజ్ఞ, వైష్ణవి, వినీల, నీరజ, లక్ష్మి, హరిణి, నందిని, లిఖిత; పుష్పారామమోహనరావుగారు, వారి శిష్యురాలు– శ్రీప్రియ; చావలి సూర్యకుమారిగారు, వారిశిష్యులు – టి.పద్మావతి, పి.శిరీషాదేవి, ఆర్.మహేశ్వరి, ఎస్.మోహనసాయశ్రీ, సి.హెచ్.సాయిమనస్విని, కె.ఇందిరాపరమళ, కె.పర్ణిక, బి.శాన్వి, బి.సుకన్య, కె.తేజస్వి, కె.రుత్విక్, జి.విజయలక్ష్మి, డి.జయలక్ష్మి, డి.మీనాక్షి, పి.ఆముక్త, కె.ప్రణవశ్రీ, డి.తన్మయి, జి.జ్యోతి, ఏ.మహాలక్ష్మి, ఏ.దేవీప్రియ, జె.లతారామకృష్ణ, కృతిక, సాత్విక; సరస్వతుల శారద; విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి శిష్యులు– కీర్తన, నీలిమ, జోషిక, దాక్షాయణి, ఆనంది, ఆనంది, అరవింద, జగద్రాద్రి; శ్రీరామసమాజం విద్యార్థి నల్లమిల్లి శ్రీను–క్లారినెట్; షేక్ రహమాన్; బి.వి.ఎస్.శర్మగారు వేణువు మరియు వారి శిష్యులు శివగంగా వీరనాగ్, మన్విత, శ్రీదేవి, మీనాక్షి, సాయిరామ్, సరస్వతీగానసభ శ్రీమతి లక్కరాజు శేషకుమారి స్మారక సంగీత పాఠశాల విద్యార్థులు– శ్రీమతులు ఏ. శ్రీశాంతి, ఏ. పద్మజ, ఎమ్. పరిమళ, పి. విజయలక్ష్మి, కుమారి ధన్య సత్య ఇషిత–గురువు శ్రీమతిరాధ నేతృత్వంలో; సరస్వతీ గానసభ కార్యదర్శి శ్రీపేపకాయల రామకృష్ణ; శ్రీ బందరు వీరబాబు–క్లారినెట్; శ్రీ ఎమ్.ప్రవీణ్ కుమార్; శ్రీమతి అంకాల వసుంధర–వీణ పాల్గొన్నారు. ప్రక్కవాద్యములు–వైలన్ పై–సర్వశ్రీ ఉపద్రష్ట శ్రీహరిప్రసాద్, కె.టి.సుబ్బరాయన్, మహేంద్రవాడ నరసింహమూర్తి, మృదంగంపై కోటిపల్లి సూరిబాబు, కంజిరా, మృదంగంలపై ఏ.అనిల్ కుమార్, కంజిరపై పి.పవన్ కుమార్, సహకరించారు. కార్యక్రమంలో దీపారాధన అనంతరం సేవాసమితి కార్యదర్శి ఈ కార్యక్రమ విధి విధానాల గురించి వివరిస్తూ శ్రీమునుగంటి శ్రీరామమూర్తి సేవాసమితి స్థాపించారని సరస్వతీ గానసభ వారితో కలసి త్యాగరాజ ఆరాధన జయన్తి నాడు

నిర్వహించడం కాకినాడ సంగీత విద్వాంసులకు ఒక సాంప్రదాయమైనదని, దానిని కాపాడుతున్న సరస్వతీ గానసభ వారికి ధన్యవాదాలు తెలిపారు. సరస్వతీ గానసభ అధ్యక్షులు శ్రీ కె.వి.ఎస్.ఆంజనేయమూర్తి తమ ముందుమాటలో ఈ సారి కార్యక్రమంకు ఎలక్షన్ ఆటంకమవుతుందేమో అన్న సందర్భంలో అధికారులు అనుమతినొసగి ఈ సాంప్రదాయాన్ని కొనసాగించే అవకాశం కల్పించారని, అలాగే సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి, మునుగంటి వెంకటరావు గారలకు కృతజ్ఞతలు తెలిపి కార్యక్రమం ఆసాంతం వుండి, స్వామివారి ప్రసాదం తీసుకుని వెళ్ళవలసినదిగా కోరారు. సభ కార్యదర్శి శ్రీ పేపకాయల రామకృష్ణ (ప్రముఖ అడ్వోకేట్) కార్యక్రమ విజయవంతానికి సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలంద జేశారు. సేవాసమితి అధ్యక్షురాలు విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి కళాకారులందరూ సహకరిస్తున్నందులకు సంతోషంగా వుందన్నారు. పంచరత్న కీర్తనల బృందగానంతో జయన్తి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ప్రసాద వితరణ ఘనంగా జరిగింది. మేనేజర్ శ్రీ శ్రీనివాస్, ప్రసాద్ కార్యక్రమ పర్యవేక్షణ చూసుకొన్నారు. సంగీత ప్రియులెందరో పాల్గొన్నారు.

## మేధస్సు పెంపొందించుకోవడానికి సంగీతం ఒక సాధనం




రోటరీ క్లబ్ విజయగనగరం లో మే 14న, 2024 మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రముఖ మృదంగ విద్వాంసులు ఆకాశవాణి ఉన్నత శ్రేణి కళాకారులు డాక్టర్ మండపాక రవి ముఖ్య అతిథిగా విచ్చేసి మన "మేధస్సు పెంపొందించుకోవడానికి సంగీతం ఒక సాధనం" అనే అంశంపై ప్రసంగించారు. అలాగే సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు కూడా చెప్పారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.కృష్ణశాంతి, కార్యదర్శి నీతా విజ్వాణి, డి. ఎన్. ఆర్.స్కూల్ ప్రెసిడెంట్ ఊసిరికల చంద్రశేఖర్ రావు, సభ్యులు సుధాకర్, రొటేరియన్లు, సంగీతాభిమానులు డాక్టర్ రవిని ఘనంగా సత్కరించారు. రోటరీ క్లబ్ విజయగనగరం లో మే 14న, 2024 మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రముఖ మృదంగ విద్వాంసులు ఆకాశవాణి ఉన్నత శ్రేణి కళాకారులు డాక్టర్ మండపాక రవి ముఖ్య అతిథిగా విచ్చేసి మన "మేధస్సు పెంపొందించుకోవడానికి సంగీతం ఒక సాధనం" అనే అంశంపై ప్రసంగించారు. అలాగే సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు కూడా చెప్పారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.కృష్ణశాంతి, కార్యదర్శి నీతా విజ్వాణి, డి. ఎన్. ఆర్.స్కూల్ ప్రెసిడెంట్ ఊసిరికల చంద్రశేఖర్ రావు, సభ్యులు సుధాకర్, రొటేరియన్లు, సంగీతాభిమానులు డాక్టర్ రవిని ఘనంగా సత్కరించారు.

# సరస్వతీగానసభ-త్యాగరాజసేవాసమితి ఆధ్వర్యంలో కాకినాడ లో జరిగిన త్యాగరాజ ఆరాధన, దృశ్యమాలిక (13.5.2024)



























సరస్వతీ గాన సభ
స్థాపితం:1904
కాకినాడ


సరస్వతీ గాన సభ
స్థాపితం:1904
కాకినాడ


సరస్వతి గాన సభ
కాకినాడ


సరస్వతీ గాన సభ


సరస్వతీ గాన సభ
స్థాపితం:1904
కాకినాడ



సరస్వతీ గాన సభ
స్థాపితం:1904
కాకినాడ


సరస్వతి గాన సభ
స్థాపితం:1904
కాకినాడ


సరస్వతీ గాన
స్థాపితం:1904



# కంచిలో 262వ శ్యామశాస్త్రిజయంతి ఉత్సవం








కంచిలో 262వ శ్యామశాస్త్రిజయంతి ఉత్సవంలో
సత్కరంపబడిన వీణాచార్య శ్రీ అయ్యగారి శ్యామసుందరం

ఆనంతరం వీణకచేరీ
శ్రీమతి అయ్యగారి జయలక్ష్మి

# అన్నమాచార్య జయంతిలో శ్రీ శిష్టుమధుసూదన్ గాత్రసభ, యలమంచిలి




23.5.24 న యలమంచిలి లో
అన్నమాచార్య జయంతిలో శ్రీ శిష్టుమధుసూదన్ గాత్రసభ




ది.24.5.24న అన్నవరం సత్యదేవుని ఆస్థానంలో
రాజమహేంద్రవరం విద్వాంసులు శ్రీ శిష్టు మధుసూదన్
మరియు శిష్య బృందం - శ్రీమతులు ముళ్ళపూడి భవాని,
విజయలక్ష్మి, చి. మోహిత్ లు గాత్రార్చన కార్యక్రమం జరిగింది.
శ్రీమతి జగన్మోహిని మృదంగ సహకారం. చి||వీరేశ్
వయొలిన్ సహకారం. శ్రీమధుసూదన్,రాజమహేంద్రవరంలో
సభానిర్వహకులు కూడా.



రామప్రియ ఆర్ట్ ఫౌండేషన్ -చెన్నై లో
18.5.2024న శ్రీ జొన్నలగడ్డ శ్రీరామ్
గాత్ర సంగీతసభ.
శ్రీ కొమాండూరి శ్రీకృష్ణ,శ్రీ బి.ఎస్.ప్రశాంత్ ,
శ్రీహరిబాబు సహకారాలు.

# శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ, వరంగల్

అన్నమాచార్య జయంతి సందర్భంగా శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ, వరంగల్ లో తేది.19-5-2024 నాడు ఆక్స్ ఫర్డ్ హైస్కూల్, హనుమకొండ వేదికపై అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమములో ప్రధమంగా శ్రీ ఉమ్మడి లక్ష్మణాచారి మరియు శిష్యబృందంచే సప్తగిరి సంకీర్తనా గోష్ఠి గానం రసవత్తరంగా జరిగింది తదుపరి శ్రీ సూత్రపు అభిషేక్, శ్రీ వెలిదె భార్గవశర్మ, శ్రీమతి కౌటూరి గాయత్రి, ఆకురాతి కోదండరామయ్య, కోటి శశిశ్రీ, శ్రీ లాయక్ అహమ్మద్ మరియు శిష్యబృందం, శ్రీ ఏడిద భీమశంకర్, ఏడిద శ్రీ వేంకటేశ్వర్ యుగళ గానం, కుమారి హర్షిత అన్నమయ్య కీర్తనలు కడు రమ్యంగా ఆలపించారు. వీరికి వయోలిన్ పై శ్రీ పాలపర్తి ఆంజనేయ శాస్త్రి, శ్రీ చిన్నికృష్ణ మృదంగంపై శ్రీ ఏడిద భీమశంకర్, శ్రీ ఏడిద రవితేజ వీనుల విందుగా సహకరించారు. అనంతరం నాట్యాచార్య శ్రీ రుద్రవేణు శిష్యబృందంచే అన్నమయ్య పద నర్తనం కన్నులపండుగగా జరిగింది. మొదటగా ఆక్స్ ఫర్డ్ స్కూల్ ప్రిన్స్ పాల్ శ్రీ పర్లపల్లి వెంకటరమణ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు.

























## శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి 616 వ జయంతి మహోత్సవం, విజయవాడ




**శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి 616 వ జయంతి మహోత్సవములు శ్రీ కంచి కామకోటి పీఠస్థ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, లబ్బీపేట, విజయవాడ**




25-5-2024, అన్నమాచార్యుల వారి 616వ జయంతి మహోత్సవం లో శ్రీ కె.వి. బ్రహ్మానందం గాత్రం, వయోలిన్ శ్రీ పాలపర్తి నాగేశ్వరరావు, మృదంగంపై ఎ. అనిల్ కుమార్

# గాయత్రి మహిళా సంగీత సన్మండలి – గుంటూరు




చి.ధూళిపాళ సాయిదీక్షిత్ గాత్రసభ.




గుంటూరు గాయత్రీ సంగీత సన్మండలి ఆధ్వర్యంలో 18.5.24న త్యాగరాజ పంచరత్న కీర్తనల బృందగానం.

స్థానిక శ్రీ త్యాగరాజ స్వామి కళావేదిక లో 18-05-2024 శనివారం సాయంత్రం సంగీత జగద్గురు శ్రీ త్యాగబ్రహ్మ 257వ జయంతి మహోత్సవము శ్రీమతి డా. ఆదిత్యవాణి జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా డా. అద్దంకి శ్రీధర్ బాబు, ఐ.ఏ.యస్. ఎగ్జిక్యూటివ్ డైరక్టర్, టోబాకో బోర్డు పాల్గొన్నారు. శ్రీ త్యాగరాజ విరచిత పంచరత్న కృతుల గోష్ఠి గానం స్థానిక విద్వాంసులచే జరిగింది. వయొలిన్ కుమారి పి.యల్. జయంతి, మృదంగం పై శ్రీ ఎమ్. నగధరరావు సహకార వాయిద్యం వాయించారు. అనంతరం శాస్త్రీయ ధూళిపాళ సాయి దీక్షిత్ సంగీత కచేరీ (శ్రీ మల్లాది సూరిబాబుగారి మనుమడు, శిష్యుడు) జరిగింది. మొదటగా త్యాగరాజు విరచిత తోడి రాగంలో కోటి నదులు ధనుష్కోటి తో ప్రారంభించి, తరువాత అఠాణలో అనుపమ గుణాంబుధీ, చక్రవాకంలో ఎటుల బ్రోతువో, శ్రీరంజనిలో సొగసుగ, బేగడలో భక్తుని చరితము వినరే, మనసా సీతారామ పాడాడు. ప్రధాన అంశంగా కళ్యాణిలో ఏతావున చక్కగా రాగాలాపన, నెఱవల్, స్వరంతో పాడి సంగీత రసజ్ఞుల మన్ననలు అందుకున్నారు. హుస్సేనిలో భజరామం సతతం, యదుకుల కాంభోజి లో శ్రీరామ జయిరామ, చివరగా పతికి హారతీరే తో కచేరీ ముగిసింది.

కచేరీకి వమొలిన్ పై గాయిత్రీ విభావరి, మృదంగంపై శ్రీ కుందుర్తి అరవింద్ వారి వారి విద్వత్‌ను చాటుకున్నారు. ఎంతో రసవత్తరంగా, కచేరి జరిగింది.

కార్యక్రమాన్ని కీ.శే. తూబాటి వెంకట చలం, వేంకట సుబ్బమ్మగార్ల కుటుంబ సభ్యులు, కీ.శే. కాకుమాను సుబ్బారావు వేంకటశేషమ్మగార్ల కుటుంబ సభ్యులు కీ.శే. గోకరాజు హనుమంతరావు గారి కుటుంబ సభ్యులు సమర్పించారు.

ప్రధాన కార్యదర్శి యం.వై. శేషురాణి, కార్యదర్శి మంగాదేవి, ఉపాధ్యక్షులు పాటిబండ లలిత, మాధవపెద్ది మీనాక్షి నిర్వహించారు.

**గానకళా ప్రత్యేక ప్రతినిధి**

# ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ - విజయనగరం



భక్తిశ్రద్ధలతో అన్నమాచార్య 616వ జయంతి, ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం 677వ కార్యక్రమం మరియు రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కొత్తగ్రహారం రోటరీ కమ్యూనిటీ హాల్ నందు గురువారం సాయంత్రం నిర్వహించిన అన్నమయ్య 616వ జయంతి అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది.

రోటరీ ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ప్రెసిడెంట్ ఉసిరికల చంద్రశేఖర్ రావు, ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం జరిగింది. స్థానిక విద్వాంసులు, విద్యార్థులు, వివిధ సంగీత సంస్థల ప్రతినిధులు ఈ గోష్టిగానంలో పాల్గొన్నారు. ఇటీవల అంతర్జాలంలో నిర్వహించిన అన్నమయ్య కీర్తనల పోటీ విజేతలను ప్రకటించి, అందులో స్థానికంగా గెలుపొందిన వారికి బహుమతులు మ్యూజిక్ అకాడమీ గౌరవాధ్యక్షులు డాక్టర్ డి.వి. శ్రీకాంత్, మహారాజ కళాశాల విశ్రాంత అధ్యక్షులు డాక్టర్ అయ్యగారి రాఘవరావు, అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి అందజేశారు. అలాగే న్యాయనిర్ణేతలను సత్కరించారు. కార్యక్రమ ప్రాయోజకులు డాక్టర్ రాఘవరావు అన్నమయ్య గురించి విశ్లేషించి ప్రసంగించారు. ఇందులో ప్రముఖ వీణ విద్వాంసురాలు స్వరాజ్యలక్ష్మి వీణపై కీర్తనలను వాయించారు. అలాగే ఇటీవల మృదంగంలో టాప్ గ్రేడ్ సాధించిన సంస్థ కార్యదర్శి మరియు అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవిని అన్నమయ్య భక్తులు కళాకారులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అకాడమీ లో అన్నమయ్య అలాగే భక్తి సంగీతానికి ఒక ప్రత్యేక విభాగం ఉందని, అందరూ నేర్చుకోవడం వల్ల మానసికంగా చాలా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. తర్వాత అందరూ విడివిడి గా లఘు సంకీర్తనా కచేరీలు చేశారు.

ప్రఖ్యాత విద్వాంసులు, డాక్టర్ కె.ఎ.పద్మప్రియ, రాధాకుమారి, ఖండవల్లి సరస్వతి, హారిక శివరాం, పద్మావతీ శారద, డాక్టర్ కృష్ణ శాంతి, టి.మహేశ్వర రావు, మెహెర్లత, సుభద్ర, శిరీష తదితరులు గానం చేయగా వయొలిన్ పై ఈశ్వరమ్మ,వేణువు పై శ్రీ మోడెకుర్తి కామేశ్వర రావు, మృదంగంపై డాక్టర్ మండపాక రవి, మహేశ్వర రావు సహకరించారు. కోశాధికారి, ధన్వాడ సుధాకర్, గ్రంథి విష్ణుమూర్తి, సుబ్బారావు, మంగతాయారు, కాండూరి గోపీకృష్ణ, బాపూజీ, అకాడమీ సభ్యులు, అధ్యాపకులు, రొటేరియన్లు, సంగీతాభిమానులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

**– గానకళా ప్రత్యేక ప్రతినిధి**

# ప్రఖ్యాత వాగ్గేయకారులు శ్రీ కొచ్చర్లకోట రామరాజు రచనల సి.డి.ఆవిష్కరణ సభ
















కాకినాడ సూర్య కళామందిరం వేదికగా ది. 21.5.2024 న ప్రవచన సరస్వతి శ్రీ చాగంటి కోటీశ్వర రావు గారి చేతులమీదుగా వాగ్గేయకారులు స్వర్గీయ కొచ్చర్లకోట రామరాజు (తాటిపాక)రచనల సి.డి.ఆవిష్కరణ జరిగింది.సంగీతం ప్రధానం గా మానసిక ప్రశాంతతను కలిగించే ముఖ్య సాధనమని దానిని ప్రతియింటా నేర్పే సంప్రదాయం రావాలని కోరారు.

పూర్వీకులైన తాతగారి రచనలను ఇప్పటి తరానికి అందివ్వాలన్న సుందరరావుగారిని మెచ్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్.ఎస్.ఎస్ ముఖ్యులు శ్రీ వారణాసి రామమాధవ్, శ్రీ పి.వి.యస్.ఎల్ ఎన్.మూర్తి, చైర్మన్ నార్త్ ఈస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్, గౌహతి విచ్చేసి సహృదయ సంభాషణ చేస్తూ సంగీతంపై, మన కళలను కాపాడుకోవడం పై వివరించారు. విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి, ఎన్.సి.హెచ్.కౌశిక్ కల్యాణ్, ఎమ్.ప్రవీణ్ కుమార్, కుమారి ఇందు గానం చేయగా చెన్నై వీణ విద్వాంసులు వర్ధిష్ణు

కళాకారులు శ్రీ శశాంక మాల్య చక్కని సంగీతం సమకూర్చారు. వీణలపై శ్రీ శశాంక్, శ్రీమతి ఎన్. వి.ఎస్.రాధ (చెన్నై-కాకినాడ) వయోలిన్- శ్రీ మెలక్కావేరి త్యాగరాజన్; మృదంగం, కంజిర- శ్రీ గోవిందరాజన్.

సభానిర్వహణ వారి మనుమలు సుప్రీమ్ కోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీ కొచ్చర్లకోట ప్రభాకర సుందరరావు, ఢిల్లీ నిర్వహిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం పూర్వజన్మ సుకృతమన్నారు.

సి.డి.ఆవిష్కరణ అనంతరం పెద్దాడ సూర్యకుమారి గారు వారి శిష్యులు కొన్ని రచనలు వినిపించారు.

## సంగీత సాహిత్య భూషణ, సీనియర్ న్యాయవాది "రేకపల్లి" నిధనం.



అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, సంగీత సాహిత్యాది కళారాధకులు, సమాజ సేవకులు రేకపల్లి శ్రీనివాస మూర్తి(81)26.6.2024 బుధవారం గుండెపోటు తో మరణించారు. ఆయనకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కవిగా శ్రీనివాసమూర్తి సుమారు 60 శతకాలను రచించారు. సాహితీ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడిగా, అమలాపురం పరిసర ప్రాంతాలలో వందలకొలది సాహిత్య సభలను నిర్వహించి, కవులను, రచయితలను ప్రోత్సహించారు. శ్రీ భారతీ గాన సభ వ్యవస్థాపక కార్యదర్శి గా బాలమురళీకృష్ణ వంటి ప్రఖ్యాత విద్వాంసులను కోనసీమ కు రప్పించి కచేరీలు నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ కంచి కామకోటి పీఠం ఆస్థాన సంగీత విద్వాంసులుగా సేవలందించారు. శ్రీ అన్నమయ్య ఉత్సవ కమిటీ, రోటరీ క్లబ్ ,అమలాపురం బార్ అసోసియేషన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా, పురపాలక సంఘ మాజీ ప్రతిపక్ష నాయకుడిగా స్థానికంగా అనేక పదవులు నిర్వర్తించి సామాజిక, రాజకీయ, సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్రను పోషించి, వివిధ సంగీత, సాహిత్య సభల చే వీణా గానప్రవీణ, మధుర గాయక రత్న, సంగీత సాహిత్య భూషణ, సాహితీ సుధాకర, అభ్యుదయ కవి తిలక, ఆంధ్ర రత్న, తదితర బిరుదులను పొంది, రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ సంస్థలచే జీవన సాఫల్య పురస్కారాలను అందుకున్నారు. శ్రీనివాసమూర్తి మృతి సంగీత, సాహిత్య, కళా రంగాలకు తీరని లోటని, పలువురు కళాకారులు, స్థానిక సాహితీ రాజకీయ ప్రముఖులు తమ తీవ్ర సంతాపాన్ని ప్రకటించి, నివాళులు అర్పించారు గానకళ వారి కుటుంబానికి సంతాపాని తెలియజేస్తుంది.

# రాఘవన్ మాడభూషి మాండలిన్ అరంగేట్రం




23.6.24న ఈ వర్ధిష్ణు కళాకారుని మాండలిన్ అరంగేట్రం ప్రతిభావంతంగా సాగింది. అమెరికా నివాసి అయిన ఈ చిరంజీవి తల్లిదండ్రులు డా.జయకృష్ణ, డా.శ్రీమతి రోహిణి మాడభూషి సంగీతాభిమానులు, ప్రేమికులు, పోషకులు కూడా! తమ చిరంజీవులిద్దరిని మాండలిన్ విద్యాభ్యాసం నిమిత్తం ప్రఖ్యాత విద్వాంసులైన శ్రీమతి నాగమణి యు.పి.రాజుగారు శిష్యరికంలో ఉంచారు. అమెరికా వాసులైనా వీలున్నప్పుడల్లా ప్రత్యక్ష విధానంలో వీరి అభ్యాసం కొనసాగింది. ఈ క్రమంలో రాఘవన్ అరంగేట్రం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్ర ఆడిటోరియంలో గురువుల, విద్వాంసుల సమక్షంలో బంధుకోటి ఆశీర్వచనాల మధ్య జరిగింది. సీనియర్ విద్వాంసులైన శ్రీ వి.వి.శ్రీనివాసరావు వయొలిన్, ఎన్.రామకృష్ణన్ నీలమణి– మృదంగం, డా. ఎస్.కార్తిక్ ఘటంలపై అనుభవపూర్వక సహకారమందించగా, యు.జయవిఘ్నేశ్వర్ తంబుర పై సహకరించారు. కచేరీ పట్నంవారి నవరాగమాలికావర్ణంతో శుభారంభం చేసి, వాతాపి, సొగసుగా మృదంగతాళము, శుద్ధసావేరిలో తాయే త్రిపుర సుందరి, కల్యాణి రాగంలో త్రిశ్ర జాతి త్రిపుట తాళంలో గురువుల రచన రాగం తానం పల్లవి అంశానికి ఎన్నుకొని కల్యాణ వసంతం, మలయమారుతం, అమృతవర్షిణి రాగాలమాలికగా స్వర కల్పన చేశారు. అనంతరం రఘువంశసుధాంబుధి వంటి పలుఅంశాలను సాధికారికంగా వినిపించి శ్రోతలమెప్పు పొందారు. విద్వాన్ డి.శ్రీనివాస్ ముఖ్య అతిథి, విద్వాన్ డా.ఎస్. కె. వెంకటాచారి, వీణ విద్వాంసులు ఫణినారాయణ, శ్రీమతి ఈమని లలితాకృష్ణ గౌరవ అతిథులుగా విచ్చేసి ఆశీర్వదించారు.

రాఘవన్ సోదరుడు చి.మాధవన్ రెండు అంశాల్లో సహకరించి భావి అరంగేట్ర సూచన సంగీత ప్రియులకు అందించాడు. కళాకారులను శ్రీమతి పి. రాధామాధవి పరిచయం చేయగా, శ్రీమతి పి.బి.సుధాఅనంత్ కార్యక్రమ నిర్వహణ చేశారు.

తండ్రి డా.జయకృష్ణ, మాడభూషి శేషశయనం, మాడభూషి వరదరాజస్వామి ఆహ్వానితులందరికీ కృతజ్ఞతా పూర్వక వందనాలు తెలియజేశారు.

గానకళ యాజమాన్యం చిరంజీవులకు ఆశీస్సులందిస్తున్నది. జయకృష్ణ, రోహిణి దంపతులకు అభినందనలు అందజేస్తున్నది. గురువులుగా విశేష కృషి చేస్తూ ఆదరంతో శిష్యకోటిని తయారుచేస్తున్న విద్వాన్ యు.పి. రాజు, శ్రీమతి నాగమణి దంపతులకు అభివాదాలు, అభినందనలు.

# హంస వార్షికోత్సవం 2024

**హంస సంస్థ స్థాపించి 9 సంవత్సరాలు అయ్యాయి. మే నెల 4వ తారీకున ఉదయం వార్షికోత్సవ వేడుకలు, సాయంత్రం త్యాగరాజ జయంతి జరుపుకున్నారు.**

వార్షికోత్సవ వేడుకలలో భాగంగా, దీప ప్రజ్వలన, అనంతరం హంస సంస్థలో వివిధ ప్రాంతాలలో నేర్చుకునే విద్యార్థులను అందరినీ దశల వారీగా విభజించి, కొన్ని పాటలు ఎంచుకుని పాడించారు. ముందుగా తొలిదశ విద్యార్థులు, సుమారు 38 మంది, విలక్షణ రీతిలో స – ప – స లు పాడించి మొదటి సరళీస్వరాన్ని కొందరిని స్వరాలలో కొందరిని అకారంలో పాడించారు. తరువాత ప్రార్థనా శ్లోకాలు – గురు ప్రార్థనా, విఘ్నేశ్వర ప్రార్థనా పాడించారు.

సంగీత త్రిమూర్తులలో ఒకరైన ముత్తుస్వామి దీక్షితార్ గారు రచించిన నొట్టు స్వరాలలో ఒక మూడింటిని పాడించారు. అవి సుబ్రహ్మణ్య, శివ, శక్తి స్తుతులు. ఒక చిన్న కృష్ణ భజన పాడి ముగించారు. వీరికి వయొలిన్ వేణువు మృదంగాలపై సహకారం అందించారు. వీరికి రెండవ దశ విద్యార్థులు కూడా జత కలసి 'చిన్నారి చిలుకలము' అనే హంసా థీమ్ సాంగ్, హంస సంస్థ ప్రెసిడెంట్ డా॥ రామ ప్రసాద్ గారు రచించి, సుధారాణి గారు స్వర పరచిన చక్కటి తెలుగు భాషలోని పాటను అంతాకలసి అద్భుతంగా పాడారు, శ్రోతల మనస్సులు ఆనందంతో ఉప్పొంగే విధంగా.

తరువాత దశ లోని చిన్నారులచే ఊతుక్కాడ్ వెంకటకవిగారి 'స్వాగతం కృష్ణ' అనే కీర్తన, రవీంద్రనాథ్ ఠాగూర్ గారి రచనలలో ఒకటయిన 'ఎక్ల చోలోరే' బెంగాలీలో, అదే పాటని తెలుగులోకి తర్జుమా చేసిన బాలాంత్రపు రజనీకాంతరావు గారి 'ఎవరు కేకవిని' అనే తెలుగు పాటని కలిపి పాడించిన విధానం ఎంతో ఆకట్టుకుంది.

మూడవ దశ విద్యార్థులచే ఒక విలక్షణమైన ప్రక్రియ చేయించారు. ఇది సంగీతంలో కాస్త ప్రవేశం ఉన్నవారికి బాగా అర్థం అవుతుంది. సంగీతం, ముఖ్యంగా ద్వాదశ స్వరస్థానాలను కలిగి ఉంటుంది. సుమారు ఒక పాతిక రాగాలలో గల వర్ణాలు ఎంపిక చేశారు. ఏ విధంగా అంటే, ఆ వర్ణాలు ద్వాదశ స్వరస్థానాలతో మొదలయ్యే విధంగా. దీనిని వర్ణం మెడ్లీ అంటారు. విద్యార్థులు ఎంతో చక్కగా పాడారు. తరువాత పురందర దాసుల వారి 'బందనేనే' అనే కీర్తన పాడారు. అది అయ్యాక త్యాగరాజ స్వామి వారి 'సుజన జీవనా' కృతి చక్కగా భక్తి యుతంగా గానం చేసారు.

నాల్గవ దశ వారు భక్తి సంగీతాన్ని ఎంచుకున్నారు. రేడియో లోని అలనాటి భక్తి రంజనిలో ఎక్కువగా విన్న 'పదములె చాలు రామా' అనే పాట పాడారు. అలాగే 'ఏమే ఓ చిట్టి' అనే ప్రయాగ రంగదాసు గారి రచన. వీరు బాల మురళీ కృష్ణ గారి మాతామహులు. Bmk గారు స్వరపరచిన ఈ పాటను గానం చేసారు.

హంస సంస్థ కేవలం సంగీతం మాత్రమే కాదు సాహిత్యం పట్ల కూడా అంతే శ్రద్ధ చూపుతుంది. ఎన్నో సాహిత్య కార్యక్రమాలను కూడా చేపట్టింది. అందులో భాగంగా 'పద్య సౌందర్యం' అనే ఒక సమూహం నడుపుతున్నది. ఆ సభ్యులు రామాయణంలోని బాలకాండను వారి పద్యాలలో అందించారు. అందులో కొన్ని ఎంపిక చేసి 'రామం భజే శ్యామలం' అనే పుస్తకంగా ప్రచురించి భద్రాచాల శ్రీ రామ చంద్ర మూర్తి పాదాలకు సమర్పించారు. ఈ వివరాలన్నీ చెబుతూ డా॥ రామప్రసాద్ గారు ఆ పుస్తకం లోని వారు వ్రాసిన కొన్ని పద్యాలను చదివి వినిపించారు. అలాగే వడుగూరు మూర్తిగారి తరపున

వారి సోదరి కొన్ని పద్యాలు, రాధేశ్యాం గారు కొన్ని పద్యాలు చదివి శ్రోతలను ఆహా! అనిపించారు.

హంస సంస్థ సెక్రటరీ అయిన శ్రీ శాస్త్రి గారు గత సంవత్సరంలో ఈ సంస్థలో జరిగిన కొన్ని విశేషాలను నివేదిక రూపంలో అందించారు. అందులో ముఖ్యం గా చెప్పుకోవల్సినవి సుధారాణి గారికి వచ్చిన 'సంగీత నాటక అకాడమీ అవార్డు', తిరుపతి లోని డా॥ వందన గారికి ప్రధాన మంత్రి ప్రశంసలు. గురువు ( సుధారాణి గారు ) రాష్ట్రపతితో, శిష్యురాలు ( కె. వందన గారు ) ప్రధాన మంత్రితో, ఉన్న ఫొటోస్ రెండూ ఒకే screen మీద ప్రదర్శించడం చూస్తే చాలా గొప్పగా అనిపించింది.

ఇక ఐదవ దశ విద్యార్థులు 'సంగీత విరించి-బాలమురళీ' అనే కార్యక్రమం అత్యద్భుతం గా చేసారు. మన కాలం లో, మన మధ్యలో ఉన్న ప్రముఖ వాగ్గేయ కారులు బాల మురళీ గారు. వీరు తెలుగు వారు కావడం మనకు ఎంతో గర్వకారణం. వీరు ఎన్నో సంగీత రచనలు చేసారు. వర్ణం తో మొదలుపెట్టి తిల్లానా వరకు ఉన్న వారి రచనలు కొంచెం కొంచెం రుచి చూపించారు. ఆయా రచనలలో ని సంగీత సాహిత్య విశేషాలను మధ్య మధ్యలో గురువు గారు (సుధారాణి గారు) విశ్లేషించి చెప్పడం ఎంతో బాగుంది.

బాల మురళీ గారి మీద మండపాక శారద గారు చేసిన తిల్లానా ఆఖరున బాల మురళీ గారికి నివాళి గా పాడడం ఇంకా ఎంతో అద్భుతం గా అనిపించింది. ఈ కార్యక్రమానికి శారద గారు కూడా వచ్చి, విని, పిల్లలను ఆశీర్వదించారు. ఆవిడకు హంస సంస్థ చిరు సత్కారం చేసింది.

హంస సంస్థ వివిధ రంగాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు ఎంతో మంది కి ప్రతి సంవత్సరం స్కాలర్షిప్ లు ఇస్తుంది. వారందరికీ సర్టిఫికెట్లు ఇచ్చారు. అలాగే వివిధ ప్రాంతాలలో ఎంతో ప్రతిష్టాత్మక సంగీత సభలు నిర్వహించిన పోటీలలో ప్రతిభను చూపి బహుమతులు గెలుచుకున్న హంస విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు సర్టిఫికేట్ మరియు నగదు రూపంలో ఇచ్చారు. ఇంకా వార్షికోత్సవం లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి వారి గురువులతో ఫోటో కూడా తీయించారు. తరువాత అందరూ సంస్థ ఏర్పాటు చేసిన విందు భోజనానికి వెళ్ళారు. ఇక్కడితో వార్షికోత్సవ కార్యక్రమం ముగిసింది.....

సాయంత్రం త్యాగరాజ జయంతిని ఎంతో ఘనం గా జరిపారు. ముందుగా విజయనగరం సంగీత కళాశాల నుండి వచ్చిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ త్యాగరాజ స్వామి వారికి రెండేసి కీర్తనలను సమర్పించారు. మొదటిగా జూనియర్ ఆడపిల్లలు, తరువాత జూనియర్ మగపిల్లలు ఎంతో చక్కగా పాడారు. వీరి గురువు గారైన శ్రీమతి దేవి సుజాత గారిని శాలువా, మొమెంటో తో సత్కరించారు.

తరువాత సీనియర్ విద్యార్థులు కూడా ఎంతో శ్రావ్యంగా ఒక రెండు కీర్తనలను వినిపించారు. వారి గురువు గారైన శ్రీమతి రాజలక్ష్మి గారిని కూడా సత్కరించారు.

Govt. Home for Observation and Orphan అనే girls home లోని ఆడపిల్లలకు గత 5 సంవత్సరాలుగా సంగీతం నేర్పుతున్నారు హంస సంస్థ వారు. ఈ హోం నుండి సుమారు 10 మంది ఆడపిల్లలు వచ్చి ఒక రెండు కీర్తనలను పాడారు. వారు ఉన్న పరిస్థితులను పక్కన పెట్టి, ఎంతో శ్రద్ధగా నేర్చుకుని చక్కగా పాడారు. వీరికి సంగీతం చెప్పిన అరుణమణి గారిని సత్కరించారు. ఈ హోం గురించి తెలియజెప్పి వీరికి సంగీతం నేర్పించే అవకాశం కలిగించిన శ్రీ చంద్ర శేఖర్ గారికి (ప్రిన్సిపల్ పోలిటెక్నిక్ కాలేజీ) సుధారాణి

గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.

అందరికీ సాయంత్రం స్నాక్స్ కూడా ఏర్పాటు చేశారు. ఒక పదినిమిషాల విరామం అనంతరం వాద్య సంగీత కచేరీలను ప్రారంభం చేసారు.

ముందుగా శ్రీ చిట్టా కార్తీక్ (విజయవాడ) వీణావాద్య కచేరీ. వీరికి మృదంగం పై శ్రీ మహాదాసు ఏడుకొండలు గారు సహకరించారు.

శ్రీ చిట్టా కార్తీక్ AIR (విజయవాడ) B high కళాకారులు. వీరి తొలిగురువు తల్లిగారైన చిట్టా రామలక్ష్మి గారు. మలి గురువు ఈమని లలితా కృష్ణ గారు. ప్రస్తుతం వీరు ప్రముఖ వీణా విద్వాంసులు, ధూళిపాళ శ్రీనివాస్ గారి వద్ద విద్యనభ్యసిస్తూ మంచి వైణికులుగా ప్రసిద్ధికెక్కుతున్నారు. 2015, AIR (విజయవాడ) సంగీత పోటీలలో ప్రథములుగా నిలిచారు. 67 సంవత్సరాల AIR సంగీత పోటీల చరిత్రలో ఒక వైణికుడు ప్రథమ బహుమతి తెచ్చుకున్న ఖ్యాతి కార్తీక్ గారికి దక్కింది. వీరికి ఇంకా ఎన్నో అవార్డులు, బహుమతులు కూడా వచ్చాయి. వీరు విజయవాడలో 'సుబ్రహ్మణ్య మహతి' అనే సంగీత సంస్థని తమ తల్లిదండ్రులతో కలసి నిర్వహిస్తున్నారు. అలాగే చిట్టిబాబు గారి జన్మదినం సందర్భంగా వీణ మహోత్సవం ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాలనుండి వీణకళాకారులను పిలిపించి వీణా నాదార్చన చేస్తూ చక్కని సంగీత వాతావరణాన్ని కల్పిస్తున్నారు.

శ్రీ మహాదాసు ఏడుకొండలు గారు విజయనగరం వాస్తవ్యులు. వీరి మొదటి గురువు గారు జి. వి. సుబ్బరాయ శర్మ గారు. తరువాత వారు మృదంగం విద్వన్మణి ముళ్ళపూడి శ్రీ రామ మూర్తి గారి వద్ద నేర్చుకున్నారు. వీరు AIR A గ్రేడ్ కళాకారులు. వీరికి కూడా ఎన్నో బిరుదులు సత్కారాలు లభించాయి. ఎంతోమంది పెద్దకళాకారులకు వీరు మృదంగ సహకారాన్ని అందించారు. Germany, Switzerland వంటి దేశాలలో కూడా తమ ప్రతిభను చూపించి వచ్చారు.

చిట్టా కార్తీక్ గారు సామాన్యంగా ఉండే వీణ కాకుండా ఒక విలక్షణమైన వీణ మీద ఎంతో శ్రావ్యంగా త్యాగరాజ స్వామి వారి కీర్తనలను వినిపించారు.

1. ఏటిజన్మమిది – వరాళి రాగం (ప్రహ్లాద భక్తి విజయం)
2. మాకేలరా విచారము – రవి చంద్రిక రాగం
3. నిన్నువినా నామదెందు – నవరస కన్నడ
4. బంటురీతి కొలువు – హంసనాదం
5. మేరుసమాన – మాయామాళవగౌళ రాగం (main)

ఎంతో రసవత్తరంగా సాగింది వీరి కచేరీ. వీరికి ఏడుకొండలు గారు అంతేచక్కగా సహకారాన్ని అందించారు. వీరిరువురినీ శ్రీ సత్యనారాయణ గారు (ముఖ్య అతిథి) సత్కరించారు.

తదుపరి శ్రీ హనుమతు రామ చరణ్ గారి వయొలిన్ కచేరి. వీరికి వీరి శిష్యుడు చి॥ కళ్యాణ్ శశాంక్ వయొలిన్ పై సహకరించారు. మృదంగ సహకారం శ్రీ మహాదాసు ఏడుకొండలు గారు. శృతి సహకారం కుమారి గాయత్రి విభావరి.

శ్రీ రామ చరణ్ గారు చిన్నతనం లో శ్రీమతి మండ సుధారాణి గారి వద్ద గాత్ర సంగీతాన్ని నేర్చుకున్నారు. తరువాత శ్రీమాన్ ఇవటూరి విజయేశ్వర రావు గారి వద్ద ఇంచుమించు 10 సంవత్సరాలు గురుకుల వాస పద్ధతిలో వయొలిన్ నేర్చుకున్న అదృష్టవంతులు. వారి శిక్షణలో రామ చరణ్ గారికి ద్వారం సంప్రదాయంలో సున్నితం గా వాయించే పట్టు లభించింది. తరువాత శ్రీ ఎం. ఎస్. ఎన్. మూర్తి గారి వద్ద శిక్షణ పొందారు.

రామ చరణ్ గారు AU లో MA music చేసారు. AIR graded artist. 10 సంవత్సరాల బోధనానుభవం ఉంది. తి.తి.దే. అన్నమాచార్య ప్రాజెక్టు లో A గ్రేడ్ ఆర్టిస్ట్ గా 2008 నుండి కొనసాగుతున్నారు. ఎన్నో గొప్ప సభలలో వైయక్తికంగా, సహకారంగా కూడా వీరు ఎన్నో కచేరీలు చేసి మెప్పించి బిరుదులు సత్కారాలు పొందారు.

1. రామా నీపై తనకు – కేదారం
2. ఎన్నాళ్ళూరకే – శుభపంతువరాళి
3. తత్వ మెరుగ తరమా – గరుడధ్వని
4. మారుబల్క– శ్రీ రంజని ( main)

ఎంతో అద్భుతం గా సాగిన వీరి కచేరికి ఏడుకొండలు గారు అంతే అద్భుతం గా సహకారాన్ని అందించారు.

ఒక కళాకారునికి భగవంతుడిచ్చిన ప్రతిభతో పాటు సాధన చేసే నిబద్ధత, సద్గురువుల సాంగత్యంలో, శిక్షణలో నేర్చుకున్న మెళకువలు ఒక కచేరీలో ఉపయోగిస్తే ఎలావుంటుందో చరణ్ గారి కచేరి ఒక చక్కటి ఉదాహరణ అన్నారు సుధారాణి గారు. ఈ కచేరీలలో వాద్య కళాకారులు త్యాగరాజ స్వామి హృదయాన్ని ఎలా ఆవిష్కరిస్తారో తెలిసింది. కళాకారులని శ్రీమతి సుధారాణి గారు సత్కరించారు.

తరువాత శ్రీ ఇనపకుర్తి మన్మథ రావు గారి (పర్లాకిమిడి) శాక్సోఫోన్ కచేరి. వీరికి వయొలిన్ పై శ్రీ మావుడూరి సత్యనారాయణ శర్మ గారు, మృదంగం పై శ్రీ మావుడూరి సూర్యప్రసాద్ రావు గారు సహకరించారు.

శ్రీ మన్మథ రావు గారు ఆంధ్ర, ఒడిషా ప్రాంతాల నుండి ఉన్న ఏకైక A grade శాక్సోఫోన్ కళాకారులు. వీరు పర్లాకిమిడిలో ఒక సంగీత కుటుంబంలో జన్మించారు. వీరి తండ్రి గారు శ్రీ ఐ. కృష్ణారావు గారు రిథం ప్లేయర్. మన్మథ రావు గారి తొలి గురువు తండ్రి గారైన కృష్ణా రావు గారు. తరువాత ఎంతోమంది ప్రముఖ విద్వాంసుల దగ్గర శిష్యరికం చేసారు, వారిలో పండిట్ గురు రఘునాథ్ పాత్రో, ఒడిషా లోని ప్రఖ్యాత సంగీత దర్శకులు కూడా ఒకరు. వీరు AIR A గ్రేడ్ ఆర్టిస్ట్. దేశమంతటా వివిధ ప్రాంతాలలో, వివిధ ప్రఖ్యాత సభలలో వీరు ప్రదర్శనలు ఇచ్చారు. ఎన్నో బిరుదులు సత్కారాలు పొందారు.

వీరికి వయొలిన్ పై శ్రీ మావుడూరి సత్యనారాయణ శర్మ గారు సహకరించారు. వీరు గొప్ప విద్వాంసులైన శ్రీ మావుడూరి జగన్నాథ శర్మగారి కుమారులు. శ్రీకాకుళం జిల్లా లోని ఆముదాలవలస వీరి స్వస్థలం. వీరి తొలి గురువు శ్రీ కామేశ్వర రావు గారు. తరువాత సీహెచ్ సన్యాసిరావు గారి వద్ద, శ్రీమాన్ ఎం. యస్. ఎన్. మూర్తి గారివద్ద శిష్యరికం చేశారు. ప్రస్తుతం పద్మశ్రీ, సంగీత కళానిధి అవసరాల కన్యాకుమారి గారి వద్ద విద్యని అభ్యసిస్తున్నారు.

వీరు వయోలిన్, వయొలాలలో AIR A గ్రేడ్ ఆర్టిస్ట్. దేశ విదేశాలలో ఎంతో మంది గొప్ప విద్వాంసులకు సహకారాన్ని అందించారు. వైయక్తిక కచేరీలు అనేకం చేసారు. ఎన్నో బిరుదులు సత్కారాలు పొందారు.

శ్రీ మన్మథ రావు గారికి శ్రీ మావుడూరి సూర్య ప్రసాద రావు గారు మృదంగ సహకారం అందించారు. సూర్య ప్రసాదరావు గారు సత్యనారాయణ శర్మ గారి సోదరులు. వీరి తొలి గురువు శ్రీ ఎం. కె. శర్మ గారు. మృదంగ విద్వన్మణి శ్రీ ముళ్లపూడి శ్రీ రామ మూర్తి గారి వద్ద శిష్యరికం చేసారు. ప్రస్తుతం శ్రీ వంకాయల వెంకట రమణ గారి దగ్గర విద్యని అభ్యసిస్తున్నారు.

వీరు మృదంగంలో AIR A గ్రేడ్ ఆర్టిస్ట్, ఘటం లో B గ్రేడ్ ఆర్టిస్ట్. వీరు ఎన్నో బిరుదులు సత్కారాలు పొందారు.

1. శోభిల్లు సప్తస్వర – జగన్మోహిని

2. గానమూర్తే – గానమూర్తి

3. దుర్మార్గ చర – రంజని

4. మనవియాలకించరాదటే – నళినకాంతి (main)

అద్భుతమైన కచేరి వినిపించారు మన్మథ రావు గారు. వారికి దీటుగా అంత చక్కగా సహకారాన్ని అందించారు అన్నదమ్ములు. కళాకారులందరిని శ్రీ సత్యనారాయణ గారు సత్కరించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సత్యనారాయణ ( సెక్రెటరీ, BVK సంస్థలు ) గారిని సత్కరించారు. సత్యనారాయణ గారు ఈ కార్యక్రమం చూసి ఎంతో హర్షం వ్యక్తం చేశారు. వారి స్పందనను ఆనందంగా తెలియజేశారు.

తితిదే, ధర్మప్రచార సమితి ప్రతినిధి గా ఉన్న రాంబాబు గారు, తితిదే, అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ గా ఉన్న ఆకెళ్ళ విభీషణ శర్మ గారు వచ్చి హంస సంస్థ స్థాపించిన పుణ్య దంపతులకు (మండ రామ ప్రసాద్ గారు, సుధారాణి గారు) వేద ఆశీర్వచనం ఇప్పించారు.

చివరిగా హంస అధ్యాపకులు సీనియర్ విద్యార్థులు కలిసి ఒక 10 నిమిషాలు పాడారు.

1. ఇంత సౌఖ్యమని – కాపి రాగం

2. సొంపైన మనసుతో – ఆహిరి (దివ్య నామం)

3. జయ మంగళం – మోహన

వీరికి శ్రీ మావుదూరి సత్యనారాయణ శర్మ గారు, శ్రీ హనుమంతు రామ చరణ్ గారు వయొలిన్ పై, శ్రీ మహాదాసు ఏడుకొండలు గారు, శ్రీ మావుదూరి సూర్య ప్రసాద రావు గారు, చి॥ బాలాజీ యువరాజ్ మృదంగం పై సహకారం అందించారు.

రాత్రి భోజనం తో కార్యక్రమం ముగిసింది.....



విజయవాడ లబ్బీపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన అన్నమయ్య జయంతి సందర్భంగా మల్లాది సూరిబాబు, మల్లాది రవికుమార్ ల గాత్ర యుగలం. శ్రీమతి వి. కృష్ణవేణి వయొలిన్, శ్రీ BVS ప్రసాద్ మృదంగం



హేమాద్రి మ్యూజిక్ అకాడమి,తెనాలి ఆధ్వర్యంలో 29.6.24న శ్రీమతి ఎ.కనకదుర్గ-వీణ కచేరి.



హేమాద్రి మ్యూజిక్ అకాడమి,తెనాలి. ఆధ్వర్యంలో 29.6.24న శ్రీమతి బి.వి.దుర్గా భవాని(ప్రముఖ వయొలిన్ విద్వాంసురాలు)గాత్రం. సర్వశ్రీ హేమాద్రి చంద్రకాంత్-వయొలిన్,కె.వి.రామకృష్ణ-మృదంగం.

# అన్నమాచార్య జయంతి - విశాఖపట్నం




పదకవితా పితామహుడు శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి 611వ జయంతి, విశాఖపట్నంలో విశాఖ మ్యూజిక్ అకాడమి మరియు సంగీతకళానిధి డా.నేదునూరివారి నాదసుధాతరంగిణి సంయుక్త నిర్వహణలో 23.05.24 గురువారం సాయంత్రం స్థానిక కళాభారతి (ఏ.సి) ఆడిటోరియంలో ఘనంగా జరిగింది.

ముందుగా జరిగిన 'జ్యోతిప్రజ్వలన' కార్యక్రమంలో డా. నేదునూరి కృష్ణమూర్తిగారి కుమార్తె శ్రీమతి వి. పద్మశ్రీవల్లి మరియు వారిభర్త శ్రీ వి. సూర్యనారాయణమూర్తి గారు, డా. పేరాల, శ్రీ యెమ్మెస్ శ్రీనివాస్, ఆనాడు కచేరి నిర్వహించనున్న చైతన్య బ్రదర్స్ పాల్గొన్నారు.

అకాడమి కార్యవర్గసభ్యులు శ్రీ సి.హెచ్. దుర్గాప్రసాద్ గారి స్వాగతవచనాలతో ఆరంభమైన ఆనాటి గాత్రసంగీతసభలో ముందుగా, "చైతన్య మ్యూజిక్ అసోసియేషన్" విద్యార్థులచే 'అన్నమయ్య సప్తగిరి సంకీర్తనల' గోష్ఠిగానం శ్రోతలను అలరించింది. యిందులో వెనుకటితరం మహనీయులు శ్రీయుతులు నేదునూరి, మంగళంపల్లి, వేటూరి ఆనందమూర్తి, డి.పశుపతి, మరియు యమ్మెస్ బాలసుబ్రహ్మణ్యశర్మ గారలు స్వరపరచిన సంకీర్తనలు "భావములోన బాహ్యమునందున", "బ్రహ్మకడిగిన పాదము", "ఎంతమాత్రమున ఎవ్వరుతలచిన", "పొడగంటిమయ్యామిమ్ము", "కొండలలో నెలకొన్న", "నారాయణతే నమోనమో", మరియు "ముద్దుగారే యశోద" అంశాలు చోటు చేసుకున్నాయి.

తదుపరి "చైతన్య బ్రదర్స్"గా సంగీతప్రపంచ విఖ్యాతులైన శ్రీ వారణాసి వేంకటేశ్వరశర్మ మరియు శ్రీ బుక్కపట్నం కృష్ణమాచార్యులు గారల నాదనైవేద్యం కొనసాగింది. వీరికి వాయులీనంపై శ్రీ మావుడూరి సత్యనారాయణ శర్మ, మృదంగంపై శ్రీ మావుడూరి సూర్యప్రసాదరావు, తబలాపై శ్రీ సూర్యనారాయణ, వేణువుపై శ్రీ మల్లేశ్ సహకరించారు. డా. పేరాల వ్యాఖ్యానంతో ఆరంభమైన "అన్నమయ్య సంకీర్తనారవళి" కార్యక్రమంలో, "మర్ద మర్ద మమబంధాని (నాట), మందులు మాకులు (నాటకురంజి), విశ్వరూపమిదివో (ముఖారి), వలదన నొరులకు (కల్యాణి), మంగాంబుధి హనుమంత (ధర్మవతి), వారి గొలిచియు (ఆభేరి), ఎక్కడి మానుషజన్మంబెత్తిన (బౌళి), దాచుకో నీపాదాలకు (ఆరభి), ఫాలనేత్రానల (శ్రీ), చందమామరావో (చక్రవాకం), జో అచ్యుతానంద (నవరోజు), క్షీరాబ్ధికన్యకకు (మధ్యమావతి), సంకీర్తనలను చైతన్య సోదరులు రసభావయుక్తంగా గానంచేశారు. కార్యక్రమ నిర్వహణలో కార్యదర్శి శ్రీ యమ్మెస్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శ్రీ యమ్. జ్వాలాప్రసాద్, శ్రీమతి సునీత తదితరులు పాల్గొన్నారు. డా. పేరాల వందన సమర్పణతో నాటిసభ సుసంపన్నమయింది.

**డా. పేరాల బాలమురళికృష్ణ**

విశాఖ మ్యూజిక్ అకాడమి



### ప్రముఖ వ్యంగ్య, హాస్య రచయిత..

# నండూరి పార్థసారథి కన్నుమూత

**సంగీత, నృత్య, నాటక, చిత్ర, శిల్ప కళలపై వందలాది విమర్శనాత్మక వ్యాసాలు**

తెలుగు పాఠకలోకానికి, సాహితీప్రియులకు 'నం.పా.సా.'గా చిరపరి చితుడైన ప్రముఖ వ్యంగ్య, హాస్య రచయిత, సీనియర్ పాత్రికేయుడు.. నండూరి పార్థసారథి (85) ఇకలేరు. కొద్ది రోజులుగా మెదడుకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న ఆయన నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జూన్ 14 శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు తుదిశ్వాస విడిచారు. పార్థసారథి పుట్టింది, పెరిగింది ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఆరుగొలను గ్రామం. 'ఆంధ్రజ్యోతి' పూర్వ సంపాదకుడు నండూరి రామ్మోహనరావు ఆయన సోదరుడు. ముళ్లపూడి వెంకట రమణ సతీమణి శ్రీదేవి.. పార్థసారథికి సోదరి. 1957లో కథా రచన ప్రారంభించిన ఆయన.. 'రాంబాబు డైరీ (మూడు భాగాలు)', 'పిబరే హ్యూమరసం', 'అయోమయ రాజ్యం', 'సాహిత్య హింసావలోకనం', 'కార్టూనాఖ్యానము', 'జెజి మావయ్య పాటలు' తదితర హాస్య, వ్యంగ్య రచనలతో పాటు 'స్వరార్ణవం' 'సంగీత కళా చరిత్ర', 'శ్రీకృష్ణ కథామృతం', 'శిఖరాలు – సరిహద్దులు' తదితర రచనలు చేశారు. సంగీత, నృత్య, నాటక, చిత్ర, శిల్ప, వాస్తు కళలపై సాధికారిక విశ్లేషణలతో 'రస మయి' సాంస్కృతిక మాస పత్రికను 2000 నుంచి 2009 వరకు నిర్వహించారు. లలిత కళలపై కొన్ని వందల విమర్శనాత్మక వ్యాసాలు రాశారు. 1959 నుంచి 1996 వరకూ 'ఆంధ్రప్రభ'లో పాత్రికేయుడిగా సేవలందించా రు. వెయ్యికి పైగా అరుదైన గ్రామఫోన్ రికార్డులు, కొన్ని వందల పాటల క్యాసెట్లు, సీడీలను నండూరి సేకరిం చారు. భారతీయ సంప్రదాయ సంగీతంతోపాటు పాశ్చాత్య సంగీత, నృత్యాలకు సంబంధించిన అరుదైన పుస్తకాలనూ ఆయన వ్యక్తిగత గ్రంథాలయంలో చూడచ్చు. నండూరి పార్థసారథికి.. భార్య సువర్చలా దేవి, కుమారుడు మధు సారథి ఉన్నారు. నండూరి మృతి పట్ల పలువురు సాహితీ, పాత్రికేయ ప్రముఖులు సంతాపం తెలిపారు. 'ప్రత్యేకమైన శైలితో వ్యంగ్య, హాస్య రచనల ద్వారా తెలుగు పాఠకుల ఆదరాభిమానాలు పొందిన రచయిత నండూరి పార్థసారథి మరణం బాధాకరం' అంటూ వయోధిక పాత్రికేయ సంఘం ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టు కె. రామచంద్ర మూర్తి, చిత్రకారుడు బ్నింతో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు, రచయితలు విచారం వ్యక్తం చేశారు. ముళ్లపూడి వెంకట రమణ సతీ మణి శ్రీదేవి, వారి కుమారుడు, సినీ దర్శకుడు వర ముళ్లపూడి.. పార్థసారథి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

గానకళా లోకం వారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తున్నది. గానకళ సంగీత మాసపత్రికలో కూడా వారి సంగీత పరమైన వ్యాసాలు గతంలో ముద్రితమైయాయి. **– సంపాదకుడు**

# శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం - గుంటూరు.




శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం– గుంటూరు వారి నెలవారీ కార్యక్రమం యీ నెల 16 వ తారీకు ఆదివారం జరిగింది. యీ కార్యక్రమం “సంగీత సాహిత్య సుధానిధి “ బ్రహ్మశ్రీ, స్వర్గీయ,శ్రీ తాడేపల్లి శ్రీకంఠశాస్త్రి సంస్మరణగా ఏర్పాటైంది . కుమారి స్నిగ్ధ గాత్రం, శ్రీ. P. నందకుమార్, వాయులీనం పై చిరంజీవి శివానంద యశస్వి మల్లాది మృదంగం పై సహకరించారు.

కచేరి తొలుత బేగడ వర్ణం తో ప్రారంభించి, పంచమాతంగ ముఖ మలహరి రాగ దీక్షితులవారి కీర్తన విస్తారంగా స్వర ప్రస్తారం చేసి పాడారు. ఇది కొంత అరుదయిన రచన. అనంతరం నీనువినా నామదెందు, నవరసకన్నడ లో శ్రీ త్యాగయ్య కృతి, ఆనందభైరవి రాగంలో, శ్రీ పూచి శ్రీనివాసయ్యంగారి రచన సద్భక్తియు రాగస్వర సహితంగా గానంచేసిన, అనంతరం కళ్యాణి లొ బిరాన వరాలిచ్చి, శ్యామశాస్త్రి వారి రచన ఉపప్రధాన అంశం గా గానం చేసి, ఆరభిలో “నరసింహ మామవ” తరువాత ప్రధాన అంశంగా రామానీయడ ఖరహరప్రియ లో గానం చేసారు. వర్ధమాన గాయని కనుక అనుభవంలొ నేర్చుకోవలసిన విషయాలు వయసు తోనే రావాలి. నందకుమార్ గారు సీనియర్ విద్వాంసులు కనుక అందుకు తగినట్లు సమర్ధించి వాయించారు. యిక చిరంజీవి శివానంద యశస్వి వయసు కొంచెం కీర్తి ఘనం అన్నట్లుగా ఉంది వాయిద్యం. మంచి భవిష్యత్ ఉన్న వాయిద్యం. తన్యా వర్తనం అనుభవం గల విద్వాంసునిలా వినిపించారు. పిదప రెండు మూడు లలిత శాస్త్రీయ అంశాలు శ్రావ్యంగా పాడికుమారి స్నిగ్ధ కచేరీ ముగించారు. కార్యదర్శి శ్రీ కృష్ణ కిషోర్ నేతృత్వంలో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

**– గిరిజాశంకర్.**



**మల్లాది సోదరులలో ఒకరైన**

**శ్రీమల్లాది శ్రీరామప్రసాద్ కుమారులు**

**చి॥అరవింద్ కార్తీక శర్మ మృదంగ విభాగంలో**

**ఆకాశవాణి బి. హై గ్రేడ్ ఎకాఎకిని పొందారు.**

**చిరంజీవికి గానకళ ఆశీస్సులు అందిస్తున్నది.**

## శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ - వరంగల్




శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ వరంగల్ లో 38 వ నెలవారీ సంగీత కార్యక్రమము 23-6-2024 ఆదివారం ఉదయం శ్రీ టి పి మోహన్ కుమార్ గారి గాత్ర కచేరి వీనులవిందు గా జరిగింది వీరు మొదటగా అభోగి వర్ణంతో ప్రారంభించి గజవదనాబేడువే, సంగీత జ్ఞానము, బంటురీతి, చక్రవాక రాగములో ఎటుల బ్రోతువో, నిధిచాల సుఖమా కీర్తన లో కళ్యాణి రాగాలాపన,స్వరకల్పన తో కచేరిని రక్తి కట్టించారు వీరికి వయోలిన్ పై శ్రీ బొడ్డుపల్లి సాయి భార్గవ్ , మృదంగంపై శ్రీ ఏడిద భీమశంకర్ సహకరించారు దీనికి ముందు జరిగిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమములో శ్రీ పర్లపల్లి వెంకటరమణ గారు, శ్రీమతి సంగీత గారు, శ్రీ ఉమ్మడి లక్ష్మణాచారి గారు, శ్రీమతి మండ సుజన గారు, శ్రీమతి కనక మహాలక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి మహిళా సంగీత సన్మండలి - గుంటూరు

16-06-2024శనివారంసా.6.30ని.లకు బృందావన గార్డెన్స్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 616వ పదకవితాపితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమయ్య జయంతి మహోత్సవం జరిగింది స్థానిక కళాకారులతో సప్తగిరి సంకీర్తనల గోష్ఠి గానం జరిగింది. డా. ఈ. శ్రీధర్, డా. యం. సుమిత్ర గార్లు జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం శ్రీమతి పసుమర్తి పావని చేశాస్త్రీయ సంగీత కచేరీ జరిగింది. మొదట ఖమాస్ రాగంలో వర్ణము, ముత్తయ భాగవతార్ నర్తన గణపతిం భావయే, నారాయణ తీర్థుల పూరయ మమకారం, ధర్మవతిలో భజనసేయి, కనకదాసు బారోకృష్ణయ్య, అప్పని వర ప్రసాది అన్నమయ్య, చివరగా సింధు భైరవిలో తిల్లాన ఎంతో చక్కగా పాడి సంగీతజ్ఞుల మన్ననలు అందుకున్నారు. వీరికి వైలన్పై చావలి గణపతి, మృదంగం ఏ.వి. యస్. కౌండిన్య చక్కగా సహకారం అందించారు.

ఈ కార్యక్రమాన్ని డా. దయాకర్, డా. సుమతి గార్ల జ్ఞాపకార్థం డా. యం. శ్రీధర్, డా. యం. సుమిత్ర సమర్పించారు. శ్రీకూర్మనాథం గారు సహ సమర్పణ అందించారు. కార్యక్రమాన్ని సంస్థ ప్రధాన కార్యదర్శి యం.వై. శేషురాణి, కార్యదర్శి మంగ, సంస్థ ఉపాధ్యక్షులు మాధవపెద్ది మీనాక్షి, డా. రాజరాజేశ్వరి, పాటిబండ లలిత కార్యక్రమాన్ని నిర్వహించారు.

**గానకళ ప్రత్యేక ప్రతినిధి**

ఫోటోలు 8 పేజీలో



హ్యూస్టన్ టెక్సాస్ నందు జూన్ 1న వాగ్గేయకారోత్సవ దృశ్యం.




సరస్వతీ గానసభ, త్యాగరాజ సేవా సమితి ఆధ్వర్యవములో మే 13న కాకినాడలో జరిగిన త్యాగరాజ జయంతి సందర్భంగా పంచరత్న బృందగాన దృశ్యం




త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ విశాఖపట్నం ఆధ్వర్యవములో శ్రీ త్యాగరాజ జయంతి.

Editor & Publisher : Ganakala, M.Venkatarao
30-1-29, Rangayyanaidu St, Kakinada - 1, Cell, 9441488721